WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, మార్చి 03, 2025 | సంపుటి - 21 | సంచిక 166 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన దుద్దిళ్ల శ్రీపాద రావు

- ఆయన ప్రజల గుండెల్లో చిరంజీవిగానే ఉన్నారు
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (నినాదం):** పార్టీలకు అతీతంగా పనిచేసి స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాద రావు అని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఆదివారం నిర్వహించిన శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ



3



భద్రతా బలగాలకోసం మావోయిస్టులు అమర్చిన మందు పాతర

2లో..

ఎక్కడ నెగ్గాలో కాదు. ఎలా తగ్గాలో కూడా తెలిసి ఉండాలి. లేదంటే మొదటికే నష్టం. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో మావోయిస్టులు కూడా ఇదే ఆలోచనతో ఉన్నట్లుగా తెలుస్తోంది. దండకారణ్యంలో అడుగడుగునా స్పెషల్ క్యాంపులు. భద్రతా బలగాల మోహరింపులు. అనునిత్యం కూంబింగులు.. వరుస ఎన్‌కౌంటర్లు. పదుల సంఖ్యలో మరణాలు.. ఇలాంటి ప్రతికూల వాతావరణంలో అడవుల్లో మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా తయారైంది. దీంతో పోలీసులతో యుద్ధానికి కొంతకాలంపాటు విరామం ఇచ్చి సేఫ్టీగా తలదాచుకోవడానికి మావోయిస్టులు వలస ఆలోచన చేస్తున్నారా అనిపిస్తోంది "

# అర్బన్ వైపు.... మావోయిస్టుల చూపు

- దండకారణ్యంలో ఉండలేని పరిస్థితులు
- వ్యూహం మార్చే ఆలోచనలో మావోయిస్టులు
- పోలీసులతో కొన్నాళ్ళు యుద్ధ విరామం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):**

మావోయిస్టుల కంచుకోట ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర దండకారణ్యం. మావోయిస్టులకు, భద్రాతా బలగాలకు నడుమ నిత్యం ఇక్కడ యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో చావోరేవో అన్నట్లుగా ఇరుపక్షాలు తలపడుతున్నాయి. మావోయిస్టులను అంతం చేయడం లక్ష్యంగా ప్రారంభించిన కగార్ ఆపరేషన్ ఆశించిన ఫలితాలతో దూసుకపోతోంది. కాల్పుల్లో భద్రతా బలగాలు మావోయిస్టులను చంపుతుంటే, ప్రతీకారంగా మావోయిస్టులు మాటువేసి మందు పాతరలు పేల్చి, అంబుష్ అమర్చి జవాన్లను మట్టుబెడుతున్నారు. నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్న అంతిమ పోరాటంలోఅడపాదడపా జవాన్లు చనిపోతున్నప్పటికీ ఎక్కువగా పోలీసులదే పైచేయి అవుతోంది. భద్రతా బలగాల చేతిలో మావోయిస్టులు కోలుకోని దెబ్బతింటున్నారు. వరుస ఎన్‌కౌంటర్లలో అగ్ర నేతలు సైతం పిట్టల్లా రాలిపోతున్నారు. ప్రతి ఎన్‌కౌంటర్‌లో రెండు అంకెల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లు, అరెస్టులతో దండకారణ్యంలో మావోయిస్టుల సంఖ్య రోజు రోజుకి తగ్గుతోంది. మరోవైపు మావోయిస్టుల ఆయుధ సంపత్తి సైతం భద్రతా బలగాల పరమౌతోంది. వరుస ఎన్‌కౌంటర్లను బట్టి పరిశీలిస్తే ప్రభుత్వాలు అందించే సాంకేతిక పరిజ్ఞానానికితోడు అధునాతన ఆయుధాలతో వేల సంఖ్యలో అడవుల్లోకి దూసుకపోతున్న భద్రతా బలగాలతో మావోయిస్టులు తలపడలేక పోతున్నారని చెప్పకతప్పదు.

**మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకమే....**

2026 మార్చినాటికి దండకారణ్యంలో ప్రభుత్వ నిషేధిత మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే చెబుతునట్లుగానే మావోయిస్టుల కంచుకోట అయిన సీజీ అబూజ్‌మడ్ ప్రాంతంలోకి భద్రతా బలగాలు అడుగుపెట్టడంతో అరణ్యంలో అన్నలతో జవాన్ల యుద్ధం తుది దశకు చేరుకుందని తేటతెల్లమౌతోంది. అభివృద్ధి, ఆదివాసీల చైతన్యం లక్ష్యాలుగా పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం ఒకవైపు ఎల్‌డబ్ల్యుఈ నిధులతో తీవ్ర మావోయిస్టు ప్రభావిత అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ మరోవైపు మావోయిస్టుల నిర్మూళన కోసం రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసుకుంటూ అమలు చేస్తున్న త్రిముఖ వ్యూహమైన లొంగుబాట్లు, అరెస్టులు, ఎన్‌కౌంటర్లతో

# వామ్మో ఎండలు దంచి కొడుతున్నయ్

- భగ్గుమంటున్న భానుడు
- మూడు రోజులు అలెర్ట్
- పెరుగుతున్న టెంపరేచర్
- బయటకెళ్లాలంటే జంకుతున్న జనం



వివరాలు 2లో..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ఎండాకాలం మొదలైంది. ప్రారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. సాధారణ ఉష్ణోగ్రతలకంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. పది దాటిందంటే చాలా హీట్ పెరిగిపోతుంది. గత వారం రోజులుగా పెరుగుతూ వస్తున్న ఎండలు.. రాబోయే రోజుల్లో మరింత పెరగనున్నట్లు వాతావారణ శాఖ హెచ్చరించింది. వారం నుంచే రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అప్పడే భానుడి తాకిడికి జనం విలవిల్లాడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి వాతావరణంలో సాధారణానికి మించిన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. సాయంత్రం 5 గంటలు దాటిన ఎండ తగ్గనంటోంది. ఏప్రిల్, మేలో ఉండాల్సిన ఎండ తీవ్రత మార్చి మొదటి వారంలోనే తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఇప్పడే గరిష్ట డిగ్రీలకు చేరుకుంటున్న ఎండలు రాబోయే రోజుల్లో ఎలా ఉంటాయోనని జనం ఆందోళన చెందుతున్నారు. ఈ వేసవిలోనూ ఎండలు మండుతాయని అత్యధిక డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ స్పష్టంచేసింది.

## రైతుల కష్టాలు మీకు పట్టవా

### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో నూనె పంటలకు ప్రోత్సాహం కల్పిస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతుందన్నారు.

2





10

## పవిత్రం.. రంజాన్ మాసం

- నెల వంక రాకతో పండుగ మొదలు
- నెల రోజులు కఠోర ఉపవాస దీక్షలు
- ఈద్ ఉల్ ఫితర్ ప్రధానమైంది
- దాన ధర్మాలకు ప్రత్యేకత



2

## సీఐడీ మాజీ డీజీ పీవీ సస్పెండ్

సునీల్ కుమార్‌పై గతంలో కూడా పలు ఆరోపణలు ఉన్నాయి. ఆయన డీజీగా ఉన్న సమయంలోనే అప్పటి నరసాపురం ఎంపీ, ప్రసుత్త ఏపీ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రి కూడా ధృవీకరించింది. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అరెస్టు చేసి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## పంటలు ఎండిపోతున్నాయి చూస్తూ ఊరుకోం

48 గంటల్లో నీళ్లు ఇవ్వకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం

కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం

- ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు
- మీకేం కాదు ఎవరికి అన్యాయం జరిగినా కాపాడుకుంటాం
- అధైర్య పడొద్దు అండగా ఉంటా : టీ స్టాల్ నిర్వాహకుడికి కేటీఆర్ భరోసా

**రాజన్న సిరిసిల్ల, (నినాదం):** కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి.

3



## వనపర్తి నేర్పిన సంస్కారం సీఎంని చేసింది

### పాలమూరు బిడ్డల రుణం తీర్చుకుంటా

### దుర్మార్గుడు కేసీఆర్ జిల్లాకు ద్రోహం చేసిండు

- ప్రజలకు పరీక్ష పెట్టొద్దు.. కర్రు కాల్చి వాత పెడ్తారు
- ప్రజల్లో గౌరవం పెరగాలంటే పనిచేసి చూపించాలి
- వనపర్తి ప్రజా పాలన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్) :** విద్యార్థి దశనుండి రాజకీయ నేత వరకు వనపర్తి లో నేర్చుకున్న చదువు,సంస్కారమే తనను సీఎం ని చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు జిల్లాలో ప్రజలకు ఎన్ని కష్టాలు వచ్చినా వారి బిడ్డగా రుణం తీర్చుకుంటానని, 10 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కేసీఆర్ పాలమూరుకు ద్రోహం చేసిన దుర్మార్గుడని ఆయన ప్రస్తావించారు.





వివరాలు 2లో..

## తెలంగాణ సీఎం కన్ఫ్యూజన్‌లో ఉన్నారు

- ఎయిర్ పోర్టులు నిర్మించేది ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా
- రేవంత్ రెడ్డికి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు చురకలు



వివరాలు 2లో..

## హరీష్ కొండగట్టు ప్రమాదంపై ఎందుకు మాట్లాడలేదు

### కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం తీవ్ర బాధకరమైనది అన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి . ప్రమాదం జరిగినప్పటి నుంచి మంత్రులు



2

## నేడు ఢిల్లీకి సీఎం, డిప్యూటీ సీఎం



## ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం తగదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి

## సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..!

**హైదరాబాద్, (నినాదం):**

సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..? అని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల కోడ్‌తో ముడిపెట్టకుండా.. తక్షణమే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను తెరిచేలా ఆదేశాలు ఇవ్వండని సీఎంను హరీశ్‌రావు కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను చైతన్యవంతులను తీర్చిదిద్దడం జరిగింది. సమయానికి రైతుబంధుతో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించాం. సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం. నాటి ప్రజాహిత బద్ధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు(సన్ ఫ్లవర్) పంట కోతకు వచ్చింది. సన్ ఫ్లవర్ గింజలను విక్రయించడానికి ఇప్పటివరకు రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విచారకరం ఉంది. దీనివల్ల రైతులు రూ. 5,500 నుండి రూ. 6000 వరకు దళారులకు క్వింటాల్ చొప్పున విక్రయిస్తున్న పరిస్థితి దాపురించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాఫెడ్ ద్వారా సన్ ఫ్లవర్ నూనె గింజలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేశాం. ఈసారి కూడా రూ. 7280 మద్దతు ధరను నాఫెడ్ ప్రకటించింది. కానీ ఇప్పటిదాకా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారులకు విక్రయించడం వల్ల క్వింటాల్‌కు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి రైతులకు కలిగింది. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాను. మీ అలసత్వం కారణంగా తెలంగాణ వ్యవసాయం తిరోగమన దిశలో పయనిస్తున్నది. నూనె పంటలు వేయాలంటేనే రైతులు ఆందోళన చెందే పరిస్థితులను మీరు కల్పిస్తున్నారు. ఎన్నికల కోడ్‌తో రైతు కష్టాలకు ముడి పెట్టకుండా ఒక ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

## సీఐడీ మాజీ డీజీ పీవీ సస్పెండ్

**అమరావతి (నినాదం):**

సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్ పై సస్పెన్షన్ వేటు పడింది. దీనికి సంబంధించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సీఐడీ మాజీ డీజీగా ఉన్న సమయంలో 2019 నుంచి 2024 వరకు ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడం.. అదే విధంగా విదేశాలకు వెళ్లే సమయంలో కొన్ని పర్యటనలకు అనుమతి తీసుకున్నప్పటికీ ట్రావెల్ ప్లానింగ్‌కు విరుద్ధంగా విదేశాల్లో ఉండటంతో ఆయనపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించింది. ప్రాథమిక సాక్ష్యాధారాలు నిర్ధారణ వడంతో సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సునీల్ కుమార్‌పై గతంలో కూడా పలు ఆరోపణలు ఉన్నాయి. ఆయన డీజీగా ఉన్న సమయంలోనే అప్పటి నరసాపురం ఎంపీ, ప్రస్తుత ఏపీ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రి కూడా ధృవీకరించింది. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అరెస్టు చేసి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈయనపై సస్పెన్షన్ వేటు వేయడానికి ప్రధాన కారణం ఏంటంటే.. సునీల్ కుమార్ విదేశాలకు వెళ్లిన సమయంలో ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని, మరికొన్ని పర్యటనలకు అనుమతి తీసుకున్నప్పటికీ.. ట్రావెల్ ప్లాన్‌కు విరుద్ధంగా సునీల్ విదేశాల్లో ఉండడం.. అక్కడ ప్రయాణించడం జరిగిందనే ఆరోపణలు వచ్చిప నేపథ్యంలో ప్రభుత్వం విచారణ అధికారిని నియమించింది. విచారణ జరిపిన ఆ అధికారి ఇచ్చిన నివేధిక ఆధారంగా ప్రభుత్వం సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేసింది.

## తెలంగాణ సీఎం కన్ఫ్యూజన్‌లో ఉన్నారు

**హైదరాబాద్,(నినాదం):**

వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్రం ఓకే చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం హైదరాబాద్ కవాడీగూడ లో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రధాని అయిన తర్వాత విమానయానరంగం లో విప్లవాత్మమైన మార్పులు తెచ్చారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్టు ప్రజల చిరకాల వాంఛ అని చెప్పారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు తన హయాంలో క్లియరెన్స్ రావడం ఎంతో సంతోషనిచ్చిందన్నారు. గతంలోనే వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఉండేదని, అది అసియాలోనే అతి పెద్దదని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. 1981 వరకూ వరంగల్ ఎయిర్ పోర్టులో కార్యకలాపాలు సాగా యని తెలిపారు. మోడీ ప్రధాని కాక ముందు దేశంలో 79 ఎయిర్ పోర్టులు ఉండేవని.. ఇప్పుడు అవి 150కి పెరిగాయని తెలిపారు. చిన్న చిన్న నగరాల్లోనూ ఎయిర్‌పోర్టులను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.అయితే వరంగల్ ఎయిర్ పోర్టు విషయంలో ఆలస్యం జరిగిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ విషయంలో చాలా సమస్య తలెత్తాయన్నారు. ఎయిర్ పోర్టుకు 2800 మీటర్ల రన్ వే కావాల్సి ఉంటుందని, ఇందుకోసం 280 ఎక రాలు అదనంగా భూసేరకరణ చేయాల్సి ఉంటుందని, ఇందుకోసం కేంద్రం నుంచి ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం సహకరించలేదని.. అందువల్ల ఎయిర్ పోర్టు నిర్మాణం ఆలస్యమైందన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఏన్ వోసీ కావాల్సి వచ్చిందని, ఇప్పుడు తీసుకుని మామూనూరు విమానాశ్రయానికి క్లియరెన్స్ ఇచ్చామని స్పష్టం చేశారు.

## హరీష్ కొండగట్టు ప్రమాదంపై ఎందుకు మాట్లాడలేదు

ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు నిరంతరం సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రారంభం అయిన పనులను ఎలాగైనా పూర్తి చేసి, నల్గొండ ప్రజల నీటి అవసరాలు తీర్చాలని చూశారు. ఈ ప్రాజెక్టు పనుల్లో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకర సంఘటన అన్నారు. ఈ ప్రమాదస్థలానికి సీఎం ఎందుకు వెళ్ళడం లేదని బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉద్దేశంతో రాద్దాంతం చేస్తున్నారని జగ్గారెడ్డి మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు జరిగిన కొండగట్టు బస్సు ప్రమాదం పై హరీష్ రావు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు.ఆరోజు 65 మంది చనిపోతే మీరేందుకు వెళ్లలేదని అన్నారు. పదేళ్ళ పాలనలో జరిగిన ఘోర ప్రమాదస్థలానికి కేసీఆర్ఎం దుకు వెళ్లలేదని నిలదీశారు. ప్రస్తుతం జరిగిన ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలియలేదని, సహాయక చర్యలపై సీఎం స్వయంగా సీఎం క్యాంప్ ఆఫీసు నుంచి పర్యవేక్షించారని స్పష్టం చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందని బీజేపీ తమపై ఆరోపణలు చేస్తోందని.. బీజేపీ పార్టీలో బడా నాయకులకే క్రమశిక్షణ లేదని స్వయంగా ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్అ న్నారని, అలాంటివారు తమను ప్రశ్నించడం వింతగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా పాలన, రాజకీయ స్వేచ్ఛ కలిగిన పార్టీ అని జగమెరిగిన సత్యం అన్నారు. రాజకీయాల్లో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సహజమే అని, అయితే అవి హద్దుల్లో ఉండాలని జగ్గారెడ్డి హితవు పలికారు.

## రేపు ఢిల్లీకి సీఎం, డిప్యూటీ సీఎం

సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సర్వే ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేయడంతోపాటు.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కీలకంగా మారాయి. బీసీ రిజర్వేషన్ల బిల్లు ను త్వరలో మొదలయ్యే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టి.. ఆమోదముద్ర వేసేందుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. అనంతరం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు రేవంత్ ప్రభుత్వం పావులు కదుపుతోంది.ఈ క్రమంలో మార్చ్ 10న ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లుకు ఆమోదం తెలిపేలా ప్రధాని మోడీని పలువురు కేంద్రమంత్రులను, ఇతర పార్టీల నేతలను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ప్రత్యేక వినతి చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లు లెక్క తెలితేనే దీని ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్ళేలా ప్లాన్ చేస్తోంది రేవంత్ ప్రభుత్వం

# అర్బన్ వైపు... మావోయిస్టుల చూపు



మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుత ప్రతికూల పరిస్థితులను బట్టి చూస్తే ఒకప్పుడు సురక్షిత స్థావరంగా ఎంచుకున్న దండకారణ్యంలో నేడు మావోయిస్టులు ఉండలేని పరిస్థితి కనిపిస్తోంది. పూర్వం ఛత్తీస్‌గఢ్‌లో సమాంతర పాలన సాగించిన సాయుధ నక్సల్స్ దండకారణ్యాన్ని స్థావరంగా చేసుకొని ఉద్యమాన్ని నడిపారు. ఆ రోజుల్లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టడానికి ఇప్పటిలా అనువైన పరిస్థితులు, సౌకర్యాలు లేకపోవడంతో ఆనాడు మావోయిస్టులదే రాజ్యం అయింది. మావోయిస్టుల పేరు వినిపిస్తేనే అప్పట్లో రాజకీయ నాయకులు, వ్యాపారులు, అధికారులు చివరకు సామాన్య ప్రజానీకం సైతం గజగజ వణికిపోయే వారు. ఏదైనా సంఘటన జరిగితే వివరాల కోసం మీడియా తప్ప ఇతరులెవరు దండకారణ్యంలోకి వెళ్ళలేని పరిస్థితి ఉండేది. అసలు దండకారణ్యంలో ఏమి జరుగుతోందనేది సమగ్రంగా తెలుసుకోవడానికి అధికారులు, ప్రజలు సైతం పాత్రికేయులపైనే ఆధారపడేవారు. తెలంగాణ ( ముఖ్యంగా చర్ల పాత్రికేయులు) జర్నలిస్టులు అడవి బాటపట్టిసాయుధ నక్సల్స్ వద్ద బందీగా ఉన్న వారిని విడిపించి తీసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయి. పువర్తి దగ్గర ఆర్ఎస్ఐని మావోయిస్టులు హత్య చేసినపుడు పార్థివ దేహం జాడ కోసం కూడా వెళ్లింది చర్ల పాత్రికేయులే. ఈ విధంగా అప్పట్లో పాత్రికేయుల పాత్ర ప్రధానమైనదని చెప్పడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. అదే క్రమంలో ఆ రోజుల్లో అధికార యంత్రాంగం, రాజకీయ నాయకుల దగ్గర న్యాయం పొందలేని బాధిత ప్రజానీకం న్యాయం కోసం అడవి బాట పట్టి అన్నలను ఆశ్రయించే వారు. ఆ మేరకు అడవిలో ప్రజాకోర్టులు పెట్టి మావోయిస్టులు ఉద్యమ ద్రోహులను శిక్షించిన లేదా మందలించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆ రోజుల్లో మావోయిస్టుల పేరు వినిపిస్తే మన్యం వణికిపోయేది. మన్యం అంటే మావోయిస్టుల సామ్రాజ్యం అన్నట్లు నడిచింది. ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి నక్సల్స్ అప్పట్లో నేరుగా గ్రామాలలోకి వచ్చి టార్గెట్ పర్సన్స్‌ని హతమార్చడం లేదా బాగా కొట్టి హెచ్చరించి పోలీసులకు సవాల్ విసరడం సర్వ సాధారణ అంశం. పాలక ప్రభుత్వాల వైఖరికి నిరసనగా కరపత్రాలు, బ్యానర్లు వేసి ఉనికిని చాటడం, చెట్లు నరికి, రోడ్లపై కందకాలు త్రవ్వి అలజడి సృష్టించే వారు. ఇపుడు ఎక్కడికక్కడ స్పెషల్ క్యాంపులు ఏర్పాటై రేయింబవళ్ళు అడవిలో కూబింగ్ నిర్వహిస్తుండటం, ముఖ్య కూడళ్ళలో నిత్యం తనిఖీలు, అనుమానిత ప్రాంతాల్లో పహారా, సీసీ కెమెరాలు పెట్టి ఊరిలోకి వచ్చే వారిని 24 గంటలు కనిపెట్టి పట్టుకోవడంతో మావోయిస్టులు అప్పటిలాగా గ్రామాలలోకి రాలేని పరిస్థితి. ఈ ప్రతికూల పరిస్థితుల్లో కంచుకోటగా చెప్పుకునే దండకారణ్యంలోనే మావోయిస్టుల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా తయారైందని చెప్పవచ్చు.

**లొంగుబాట్లతోనే పార్టీకి తీరని నష్టం...**

లొంగుబాట్ల వల్లనే పార్టీకి తీరని నష్టం జరుగుతున్నట్లు మావోయిస్టు పార్టీ అగ్రనేతలుభావిస్తున్నట్లుగా సమాచారం. ఎన్‌కౌంటర్లలో శాశ్వతంగా క్యాడర్‌ని నష్టపోయినప్పటికీ పార్టీ లోగుట్టు భద్రతా బలగాలకు తెలిసే చాన్స్ చాలా తక్కువ. ఇపుడు అనుకూలమైన పరిస్థితులు లేనప్పటికీ గతంలో ఎన్‌కౌంటర్ల వలన జరిగిన నష్టాన్ని కొత్త రిక్రూట్‌మెంట్స్ ద్వారా భర్తీ చేసే వారు. కానీ లొంగుబాట్లు, అరెస్టుల వలన మావోయిస్టు పార్టీ క్యా(లీ)డర్ సమగ్ర వివరాలు, ఆయుధాలు, వాటిని సమకూర్చుకునే మార్గాలు, ఉద్యమ వ్యూహాలు పోలీసులకు తెలిసి పోవడం వల్లనే పార్టీకి ఎక్కువ నష్టం జరుగుతున్నట్లుగా మావోయిస్టు పార్టీ కేంద్ర నాయకత్వం అంచనాకి వచ్చినట్లుగా తెలుస్తోంది. లొంగిపోయిన లేదా అరెస్టు అయిన వారు ఇచ్చే సమాచారంతోనే ఎక్కువగా ఎన్‌కౌంటర్లు చోటుచేసుకొని భారీగా నక్సల్స్ డంప్ భద్రతా బలగాల చేతికి చిక్కుతున్నట్లు మావోయిస్టు పార్టీ నాయకులు భావిస్తూ ప్రధానంగా లొంగుబాట్ల నివారణకి చర్యలు చేపట్టినట్లుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే దాడుల సూత్రదారి, మావోయిస్టు కీలక నేత హిడ్మా లొంగిపోయే ప్రసక్తిలేదని, పోలీసు బలగాలతో యుద్ధం చేసి తాడోపేడో తేల్చుకుంటామని ప్రకటించినట్లుగా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. నిరాశ నిస్పృహల్లో ఉన్న మావోయిస్టు క్యాడర్‌లో మనోధైర్యం కలిగించడం కోసమే మావోయిస్టు పార్టీ హిడ్మా చేత ఈ వ్యూహాత్మక ప్రకటన చేయించినట్లు పోలీసులు మరో కోణంలో అనుమానిస్తున్నారు.

**సేఫ్టీ ప్రదేశాలకు వలస ఆలోచన...**

అధునాతన ఆయుధాలతో వేల సంఖ్యలో మోహరించే బలగాలతో తలబడి క్యాడర్ నష్టపోవడం కంటె అరణ్యంలో పరిస్థితులు అనుకూలంగా లేనికారణంగా కొన్నాళ్ళు తెగింపు యుద్ధానికి విరామం ఇచ్చి వీలైతే వలస బాట పట్టి నాయకత్వాన్ని కాపాడుకొని నక్జల్బరీ ఉద్యమాన్ని పదిలపర్చుకోవాలనే ఆలోచనలో మావోయిస్టులు ఉన్నట్లుగా తెలుస్తోంది. ప్రతికూల పరిస్థితుల్లో తెగబడి జవాన్లతో యుద్ధం చేయడం వలన ఇంతకింతకు నష్టం తప్ప లాభంలేదనే అభిప్రాయంతోనే ఇటు తెలంగాణకి, అటు ఒరిస్సాకి వలస వెళ్ళే ప్రయత్నంలోనే జరిగిన రెండు ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీకి భారీ నష్టాన్ని కలిగించినట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. సాయుధ పోరాటానికి విరామం ఇచ్చి వీలైతే పక్క రాష్ట్రాలకు లేదంటే అవకాశాలను బట్టి అనుకూల పట్టణాలకు వలస వెళ్ళి విద్యార్థి లేదా యువజన సంఘాల పునర్నిర్మాణం చేసి మరో రూపంలో ఉద్యమాలను నిర్మించి నిరాయుధ మావోయిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి పాలకుల దోపిడి, అవినీతి అక్రమాలు, ప్రజాసమస్యలపై గళమెత్తి ప్రశ్నించేవారుగా ప్రజలను చైతన్యపర్చాలనే తలంపుతో మావోయిస్టులు నూతన ఆలోచనతో ఉన్నట్లుగా తెలుస్తోంది. అయితే మావోయిస్టుల సరికొత్త వ్యూహాన్ని ముందే కనిపెట్టిన నిఘా వర్గాలు అర్బన్ మావోయిజంపై అప్రమత్తమైనట్లుగా తెలుస్తోంది. అయితే టెక్నాలజీ పెరిగి నిఘా వ్యవస్థ విస్తృతమైన ఈ రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు కొనసాగడం కష్టమనే అభిప్రాయం పోలీసుల్లో వినిపిస్తోంది.

# వనపర్తి నేర్పిన సంస్కారం సీఎంని చేసింది

ఆదివారం జిల్లా కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు చేసారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పాలమూరు ప్రజలు ఎంతో మంచి వారని వారికి పరీక్ష పెట్టొద్దని కోపం వస్తే కర్రు కాల్చి వాత పెడతారని కేసీఆర్ కు చురకలంటించారు. ప్రజల్లో గౌరవం పెరగాలంటే పనిచేయాలే తప్ప అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయొద్దని కోరారు. చిన్నతనంలో వనపర్తిలోని పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకున్నానని, వనపర్తి నాకు మంచి సంస్కారాన్ని నేర్పిందని ఆయన గుర్తుచేసుకున్నారు. జిల్లాతో తనకు చాలా అనుబంధం ఉన్నదని, ఈ అనుబంధాన్ని శాశ్వతంగా గుర్తుపెట్టుకుని వనపర్తికి కీర్తి తెస్తానని హామీఇచ్చారు. రాజకీయాల్లో తాను రాణించడంలో వనపర్తి పాత్ర ఉందని చెప్పారు. జిల్లాతో ఎన్నటికీ తెగిపోని బంధం తనదని, వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రేవంత్ భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. వనపర్తిలో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయని, తాను సైతం రాజకీయ విలువలు నేర్చుకున్నానని,ఆ చైతన్యంతోనే తెలంగాణ సీఎం గా తమ ముందు నిలబడ్డానని చెప్పారు. బీఆర్ఎస్ బిజెపీలు ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని, దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్లకు పైగా పెరిగిన ఎక్కడ విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తీస్తున్నామని చెప్పారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశామని, ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా అన్నారు. ఆదాని అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, వెయ్యి బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చేశామన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతో ఇస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కారం చేశామని, పదేళ్లపాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకొని ప్రజల గురించి ఆలోచించలేదని ఎద్దేవా చేశారు. వనపర్తికి మాజీ ఎమ్మెల్యేలు జయరాములు, బాలకృష్ణయ్య, చిన్నారెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డిలు నాలుగు దశాబ్దాలుగా అభివృద్ధిలో పోటీపడ్డారని, కానీ గత ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న వ్యక్తి రాజకీయాలను కలుషితం చేసి కుళ్ళు, కుతంత్రాలు, డబ్బులతో రాజకీయం చేసి కక్షలు పెంచారని పరోక్షంగా నిరంజన్ రెడ్డి పై ఆయన మండిపడ్డారు. కాశీంనగర్ ఎత్తిపోతల పథకం కావాలని చిన్నారెడ్డి కోరారని, ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేస్తూ లిఫ్ట్ కు అతని అన్న డాక్టర్ మాధవరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. దీంతోపాటు ఇతర భవనాలకు డాక్టర్ బాలకృష్ణయ్య, జయరాములు పేర్లను కూడా పెడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలు రైతులను ఆగం చేశాయని,రూ.7625 కోట్లు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, ఇది నిజమని రైతులు అనుకుంటే బీఆర్ఎస్, బిజెపి నాయకులను తరిమికొట్టాలని కోరారు. 50 లక్షల కుటుంబాలకు సిలిండర్లు రూ.500 కే సబ్సిడీ కింద అందజేయడం జరుగుతున్నదని, అన్ని రంగాల్లో మహిళలు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో తిరిగేందుకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించామని, ప్రభుత్వం ఆర్టీసీకి రూ. 4500 కోట్లు చెల్లించిందన్నారు. బీఆర్ఎస్ హయంలో మహిళా సంఘాలకు గ్రహణం పట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి సీతక్క నాయకత్వంలో రూ.1000 కోట్ల లోన్లు ఇచ్చామని, 67 లక్షల మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్పించడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల బట్టలు కుట్టే పని కూడా మహిళలకు అప్పగించడం జరిగిందని గుర్తు చేశారు. 10 ఏళ్లు తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ఉండి ఒక ఉద్యోగమైన కేసీఆర్ ఇచ్చాడా అని ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదని బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు ఎందుకు పూర్తి చేయలేదని, ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయిందని ఆయన ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ పదేళ్లపాటు పడావు పెట్టడంతో కుప్పకూలిపోయింది.. ఈ పాపం కేసిఆర్ ది కాదా అని ప్రశ్నించారు. ఆంధ్ర వాళ్ళు రాయలసీమకు నీళ్లు తరలించుకొని పోతుంటే గుడ్లప్పగించి కేసీఆర్ చూడలేదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు.. పదేళ్లపాటు అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వలేక పోతున్నారని అన్నారు. పాలమూరు బిడ్డకు పరిపాలించే శక్తి లేదా.. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు.. మంచితనం తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతాం జాగ్రత్త అని కేసీఆర్ నువ్వు చెప్పే హరికథలు పిట్టకథలు నడవవని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలోదింది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి అని గుర్తు చేశారు.పదేళ్లు పరిపాలించి పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని, దీనివల్ల పాలమూరు జిల్లా ప్రజలు వలసలు వెళ్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా జగన్ ఉన్నప్పుడు మంత్రి రోజా ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లి రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని కేసీఆర్ మాటిచ్చారని, పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు ఎండబెట్టారని ఆయన ప్రశ్నించారు. మెట్రో విస్తరణ అనుమతులు, మూసీ నది ప్రక్షాళనకు నిధులు, రీజనల్ రింగ్ రోడ్డు అనుమతులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి



నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నాడని, తెలంగాణ కు ఏదైనా వస్తే తన ఖాతాలో కిషన్ రెడ్డి వేసుకుంటున్నాడని విమర్శించారు. 12 ఏళ్ల పరిపాలనలో మోడీ 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని, మోడీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్క పెట్టి చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు అని ఆయన అన్నారు. సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని, కిషన్ రెడ్డి కడుపునిండా అసూయ, కుళ్ళు పెట్టుకొని కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాడని, హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి కావలసిన ప్రాజెక్టులు, నిధుల పైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావలసిన నిధులు అడుగుదామని చెప్పారు. కేంద్రం నుండి నిధులు తేవడంలో కిషన్ రెడ్డి విఫలం చెందారని, ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నేను కలిసి వరంగల్ కు విమానాశ్రయం తెస్తే నేనే తెచ్చానని కిషన్ రెడ్డి అంటున్నాడని, మేము తెచ్చింది తానే తెచ్చానని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నాడని, ఆయన తెచ్చింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ప్రధాని మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించారని, ఆ ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బిల్డర్ తిరుమల మహేష్ పాల్గొన్నారు

# వామ్మో ఎండలు.. దంచి కొడుతున్నయ్

**పగటి పూట వేడి..రాత్రి చలి**

పగలు వేడి, రాత్రి చలితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా ప్రకృతిలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో పగటి పూట ఎండవేడిమి ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుండగా రాత్రి వేళల్లో మాత్రం వాతావరణం చల్లబడి చలి ఉంటోంది. దీంతో ప్రజలు రాత్రి చలితో పగటి పూట ఎండకు ఇబ్బందులు పడుతున్నారు. మార్చి మాసంలోనే ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారు.

**రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

ఇప్పటికే ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వచ్చే రోజుల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 డిగ్రీల సెల్సియస్తో ఎండ తీవ్రత పెరుగుతోంది. ఎండలు తీవ్రరూపం దాల్చడంతో కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారు. పొద్దున్నుంచే ఎండకు తోడు ఉక్కపోత ఎక్కువవుతుండడంతో ఆగమవుతున్నారు. పశువులు, గొర్రెల కాపరులు ఎండవేడిమికి నీడను వెతుక్కుంటున్నారు. ప్రజలు రోడ్ల వెంట నడవాలంటే జంకుతున్నారు. ఉదయం నుంచే సూరీడు భగ్గుమనడంతో వృద్ధులు నీడను వీడడం లేదు.

**బీ అలెర్ట్...** మార్చి3, 4 తేదీల్లో ఎండలు దంచి కొడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు 2నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా మధ్నాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరగనున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 37 నుంచి 40 డిగ్రీల వరకు టెంపరేచర్ నమోదయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ లో ఈ మూడు రోజులు 34 నుంచి 37 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డ్ అవుతాయని వాతావరణ శాఖ వివరించింది. ఈ ఎండా కాలంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. బయటి కెళ్లేటప్పుడు నీళ్లు, చల్లని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపింది.

**ఉదయం 11 తర్వాత బయటికి వద్దు...**

ఉదయం 11 గంటల తర్వాత చిన్న పిల్లలు, వృద్ధులు, గుండెజబ్బులు, ఆస్తమా, మానసిక సమస్యలు ఉన్న వారు బయటికి వెళ్లొద్దని డాక్టర్లు సలహా ఇస్తున్నారు. ఏవైనా పనులుంటే ఉదయం 11గంటలలోపు.. సాయంత్రం 4 గంటల తర్వాత చేసుకోవాలంటున్నారు. హై టెంపరేచర్, వీక్నెస్, హెడెక్, తీవ్రమైన దాహం, చెమటలు రాకపోవడం, చర్మం ఎర్రగా మారడం, శ్వాస సమస్యలు, హార్ట్ బీట్ పెరగడం, వికారం, వాంతులు, మూర్ఛ వంటి అనారోగ్య సమస్యలుంటే వడ దెబ్బ అని గ్రహించి ఆస్పత్రికి వెళ్లాలని కోరుతున్నారు.

**ఎండ ప్రభావంతో జాగ్రత్తలు తీసుకోవాలి**

**డాక్టర్ మధుసూదన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయశంకర్ భూపాలపల్లి**



ఈసారి నెల రోజుల ముందు నుంచే ఎండల ప్రభావం అధికంగా ఉండే అవాకాశాలున్నాయి. సాధ్యమైనంత వరకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. భోజన పదార్థాల్లో ఉప్పు, కారం, నూనె పదార్థాలు, మాం సాహారాలు తగ్గించడంతో పాటు మజ్జిగ వాడాలి. సాధ్యమైనంత వరకు ఎండలో తిరగవద్దు. శరీరానికి చలువ చేసే కాటన్ దుస్తులు, తెల్లరంగు బట్టలు ధరించాలి. టోపీ, చలువ కళ్లద్దాలు గానీ, తలపై గుడ్డ గాని ధరించాలి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా కొబ్బరినీళ్లు, పళ్లరసాలు తరుచుగా తాగాలి. రోజుకు కనీసం 6 నుంచి 8 లీటర్ల నీరు తాగేం దుకు ప్రయత్నించాలి. ఎండలో తిరిగి ఇంట్లోకి రాగానే వెంటనే నీరు తాగొద్దు. కాసేపు సేద తీరాక నీటిని తీసుకోవాలి. కళ్లు తిరిగినట్టు అనిపించినా, స్పృహ కోల్పోతున్నట్లు అనిపించినా వెంటనే నీడ ఉన్న ప్రదేశంలోకి వెళ్లాలి. తప్పని సరిగా ఎండలో ప్రయాణించాల్సి వస్తే వేడిగాలి లోపలికి వెళ్లకుండా ముక్కు మూతికి శుభ్రమైన గుడ్డ కట్టుకోవాలి.

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం తగదు

**హైదరాబాద్, (నినాదం):**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తరహా ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఘటన కేస్ స్టడీగా తీసుకోవాలన్నారు. ఈ ఘటన ఓ విపత్తు.. ఓ ప్రమాదమని ఆయన అభివర్ణించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనను ఆయన పరిశీలించారు. ఆ క్రమంలో టన్నెల్‌లోకి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. సహాయక చర్యలపై ఉన్నతాధికారులను ఆయన ఆరా తీశారు. అలాగే సహాయక చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఆపరేషన్ కొనసాగాలన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం తగదని ప్రతిపక్షాలను ఆయన హితవు పలికారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టిందని గుర్తు చేశారు. అంతేకాదు.. ఈ పనులు చేపట్టిన సంస్థకు గత ప్రభుత్వం.. బిల్లులు సైతం చెల్లించలేదని తెలిపారు. పనులు చేస్తున్న సంస్థ బిల్లులు చెల్లించలేదని.. దీంతో విద్యుత్ సరఫరా కూడా ఆపేశారన్నారు. అలాగే బోరింగ్ మిషన్‌కు విడిభాగాలు కూడా సమకూర్చలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పనులు జరుగుతోండగా.. అనుకోకుండా జరిగిన ప్రమాదం ఇదని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. టన్నెల్‌లో బాధితులను రక్షించే పని కొలిక్కిరావడానికి మరో 2, 3 రోజులు పడుతుందన్నారు. కన్వేయర్ బెల్ట్ పని చేయక పోవడంతో.. మట్టి తరలించడం ఇబ్బందిగా మారిందన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శ్రీశైలం పవర్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించిందని.. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆ సమయంలో తాను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నానని.. అయితే ఈ ప్రమాద ఘటన స్థలికి వెళ్తామంటే నాటి ప్రభుత్వం అనుమతించ లేదన్నారు. పనులు చేస్తున్నప్పుడు దురదృష్టవశాత్తూ జరిగిన ఘటన ఇదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి తదితరులు ఉన్నారు. ఈ ఘటన స్థలానికి వెళ్లాడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఇన్ని రోజుల సమయం పట్టిందంటూ ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆరోపణలు గుప్పించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మోక్షం..

- నాలుగేండ్లుగా పేరుకుపోయిన దరఖాస్తులు
- ఎస్ఆర్ఎస్ దరఖాస్తులకు 25శాతం రాయితీ



**కోదాడ, మార్చి 2(నినాదం న్యూస్):** ఎల్ఆర్ఎస్ (అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం) దరఖాస్తులపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఈ ప్రక్రియలో కదలిక మొదలైంది. దీనికి తోడు తాజాగా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ఉత్తర్వులు జారీ చేయడంతో ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న భూములు మినహా మిగితా లేఅవుట్లను క్రమబద్ధీకరించాలని నిర్ణయించడంతో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు మోక్షం కలగడంతో పాటు దాదాపు రూ. కోట్లలో బల్దియాలకు ఆదాయం సమకూరే అవకాశం ఏర్పడింది.

### ఏళ్ల తరబడి పెండింగ్‌లో...

అనధికార ప్లాట్లు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రూ. వెయ్యి రుసుము చెల్లించి చాలా మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీటిని పరిశీలించి ప్రొసీడింగ్‌లు ఇచ్చేందుకు అప్పట్లో ప్రభుత్వం కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలోనే న్యాయపరమైన చిక్కుల కారణంగా ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు.దరఖాస్తుల వివరా లను సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) సేకరించి నిక్షిప్తం చేసింది. ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో లేఅవుట్ల నిర్వాహకులు, ప్లాట్ల యజమానుల్లో ఆశలు చిగురించాయి.... వన్టైం సెటిల్మెంట్ ఓటీస్ విధానం అమలు చేసి 25శాతం రాయితీ ప్రకటించింది. గడువు కూడా మార్చి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం విధించింది ఇండ్లు నిర్మించుకొని ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఓటీఎస్ విధానం అమలుకు మంత్రులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు సరైన ఆధారాలు చూపి తమ దరఖాస్తులను పరిష్కరించుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమీపంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఫీజు చెల్లించి స్థలాలను క్రమబద్ధీకరించుకోవచ్చు. మార్చి 31 తర్వాత ఓటీఎస్ విధానం వర్తించదు. దీంతో 25 శాతంరిజిస్ట్రేషన్ ఫీజు రాయితీ కోల్పోయే అవకాశం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 19 మునిసిపాలిటీలలో 1,93,213 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు 48,345 పరిష్కారం అయ్యాయి. ఇంకా 1,46,868 దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోలేదు. 2020 సంవత్సరం నుండి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. జిల్లాల వారిగా సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలో 65,209, ఉండగా 12,815, పరిష్కారమయ్యాయి నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలలో 72,642 ఉండగా 23110 పరిష్కారమయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 55,362 ఉండగా 10,420 పరిష్కారమయ్యాయి.

### వెంటనే క్రమబద్ధీకరించుకోవాలి..
### – కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ప్రభుత్వం 25శాతం ఫీజు రాయితీ కల్పించినందున దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే తమ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలి. గడువులోపు క్రమబద్ధీకరించుకున్నట్లయితే దరఖాస్తుదారులకు మేలు జరుగుతుంది. అన్ని ప్రభుత్వ గృహ నిర్మాణ సంక్షేమ పథకాలకు అవకాశం లభిస్తుంది.

గడువు తేది మార్చి 10, 2025న
బాంబేలోని హైకోర్టు న్యాయస్థానంలో
ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిడిక్షన్
దావా నెం. 2606 ఆఫ్ 2010
లోని
ఇంటర్మీడియమ్ అప్లికేషన్ (ఎల్) నెం. 39489 ఆఫ్ 2024

ఎస్‌బిఐ గ్లోబల్ ఫ్యాక్టర్స్ లిమిటెడ్ ... దరఖాస్తుదారు
ఈ మధ్య ఉన్న విషయములో
ఎస్‌బిఐ గ్లోబల్ ఫ్యాక్టర్స్ లిమిటెడ్ ... వాది
వర్సెస్
మెస్సర్స్ మినాక్షీ వీవింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు ప్రతివాదులు
దిగువ వారికి,
శ్రీ విజయ్ నంబియార్ (ప్రతివాది నం. 3)
అతని నివాస చిరునామా:
'శ్రీనివాస్', 5, కృష్ణపురి కాలనీ, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ 500 026
శ్రీమతి బిందు నంబియార్ (ప్రతివాది నం. 6)
ఆమె నివాస చిరునామా:
'శ్రీనివాస్', 5, కృష్ణపురి కాలనీ, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ 500 026

దరఖాస్తుదారుడు ఎస్‌బిఐ గ్లోబల్ ఫ్యాక్టర్స్ లిమిటెడ్ తన అధీకృత అధికారి శ్రీమతి ప్రియాంక పరాబ్ ద్వారా, వాది యొక్క ఎగ్జిబిట్ "ఎక్స్" మరియు "డిడి"లో పేర్కొన్న విధంగా ప్రతివాదుల స్థిరాస్తుల భౌతిక స్వాధీనాన్ని పొందాలని అభ్యర్థిస్తూ డిసెంబర్ 30, 2024న పైన పేర్కొన్న మధ్యంతర దరఖాస్తును మెస్సర్స్ కె. అషర్ & కో ద్వారా ఈ హైకోర్టుకు సమర్పించారు.
మరియు దరఖాస్తుదారుడి తరపున న్యాయవాది శ్రీ ధవల్ పాటిల్ ఐ/బి మెస్సేర్స్ కె. అషర్ & కో విచారణలో, గౌరవనీయులైన బాంబే హైకోర్టు (కోరం: శ్రీ ఆర్.ఐ. చాగ్లా, జె) ఫిబ్రవరి 3, 2025న ఈ క్రింది ఉత్తర్వును జారీ జారీ చేసినారు.
1. "ప్రతివాది నం. 1, 2 మరియు 4 లకు RPAD ద్వారా సేవలు అందించాల్సి ఉందని దరఖాస్తుదారుడి తరపున హాజరైన న్యాయవాది పేర్కొన్నారు, ఎందుకంటే వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాది వారి తరపున సేవలను అంగీకరించలేదు. ప్రతివాది నం.3 విషయానికొస్తే, RPAD ద్వారా సర్వ్ చేయడానికి ప్రయత్నించారు, కానీ అది విఫలమైంది.
2. ప్రతివాది నం. 5 తరపున నేర్చుకున్న న్యాయవాది హాజరు కావలెను.
3. దరఖాస్తుదారు/అసలు వాది RPAD ద్వారా ప్రతివాది నం. 1, 2 మరియు 4 లకు అందించాలి. మరియు తదుపరి తేదీకి ముందు సర్వీస్ అఫిడవిట్ దాఖలు చేయాలి. RPAD సేవతో పాటు, దరఖాస్తుదారుడు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రతివాది నం. 1 నుండి 4 వరకు సేవలందించడానికి అనుమతించబడ్డాడు. అంటే ఈరోజు నుండి నాలుగు వారాల వ్యవధిలో పేపర్ ప్రచురణ."
మరియు న్యాయవాది శ్రీ ధవల్ పాటిల్ మరియు శ్రీ అర్హాన్ లెంటిన్ ఐ/బి మెస్సేర్స్ కె. అషర్ & కో దరఖాస్తుదారుడి విచారణ తర్వాత, గౌరవనీయులైన బాంబే హైకోర్టు (కోరం: శ్రీ ఆర్.ఐ. చాగ్లా, జె) ఫిబ్రవరి 21, 2025న ఈ క్రింది ఉత్తర్వును జారీ చేసినారు.
1. "ఈ విషయం ఫిబ్రవరి 17, 2025న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా బదిలీ చేయబడింది, దీని ద్వారా దరఖాస్తుదారు/వాది తరపున నేర్చుకున్న న్యాయవాది ప్రతివాది నంబర్ 6కి సంబంధించి ప్రత్యామ్నాయ సేవను కోరాడు. దరఖాస్తుదారుడు RPAD ద్వారా ప్రతివాది నంబర్ 6కి అందించాడానికి ప్రయత్నించాడు. అయితే, చిరునామాదారుడు తెలియకుండా పోస్టల్ రిమార్క్‌తో తిరిగి పంపబడింది.
3. దీని దృష్ట్యా, దరఖాస్తుదారుడు ఫిబ్రవరి 3, 2025న జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొన్న వ్యవధిలోపు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రతివాది నంబర్ 6కి అందించడానికి అనుమతించబడ్డాడు, దీని ద్వారా ప్రత్యామ్నాయ సేవను ప్రతివాది నంబర్ 1 నుండి 4 వరకు అందించాలి.
4. ప్రసీప్ తదనుగుణంగా తొలగించబడింది."
తదుపరి విచారణ తేదీ మార్చి 10, 2025 అని గమనించగలరు, 2010 నాటి సూట్ నంబర్ 2606 లో ఉన్న మధ్యంతర దరఖాస్తు (ఎల్) నంబర్ 39849 ఆఫ్ 2024 ఉదయం 10.30 గంటలకు కోర్టు గది నంబర్ 21 లో కూర్చున్న గౌరవనీయులైన మిస్టర్ జస్టిస్ ఆర్.ఐ. చాగ్లా ముందు, మీరు కోరుకునే సమయంలో, వాది యొక్క ఎగ్జిబిట్ "ఎక్స్" మరియు "డిడి" వద్ద ప్రతివాదుల యొక్క స్థిరాస్తుల భౌతిక స్వాధీనానికి మీరు హాజరు కావచ్చును, లేనట్లయితే పైన పేర్కొన్న కేసును ఏకపక్షంగా విచారించవచ్చును మరియు గౌరవనీయులైన బాంబే హైకోర్టు చట్టం ప్రకారం తగిన ఉత్తర్వును జారీ చేసేదరు.
తేదీ మార్చి 3, 2025

# అప్పు చెల్లించాలని నిరసన





**భీమదేవరపల్లి, మార్చి 2 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో బుర్ర సమ్మయ్య అనే వ్యక్తి ఇంటిముందు నోములు శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో ఆదివారం బైఠాయించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ అత్యవసరం అంటే సుమారు రూ. 2.5లక్షలు సమ్మయ్యకు ఇచ్చాడు. తిరిగి అడిగితే ఏం చేసుకుంటావో చేసుకో అని తిడుతున్నాడని వాపోయాడు. గత్యంతరం లేక శ్రీనివాస్ కుటుంబంతో సమ్మయ్య ఇంటిముందు మందుడబ్బాతో కూర్చున్నారు. డబ్బులు ఇచ్చేవరకు కదిలేదిలేదన్నాడు. మరో బాధితుడు తన వద్ద మాయమాటలు చెప్పి రు. 1.50లక్షలు తీసుకొని ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు బాధిత కుటుంబంతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇదే విషయంలో బుర్ర సమ్మయ్యను వివరణ కోరగా వారి వద్ద 2 లక్షల 50 వేలు తీసుకుని అందులో 1,50 వేలు చెల్లించామని మిగతా డబ్బుల కొరకు కూడా గత వారం రోజుల నుండి పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుతున్నామని పెద్ద మనుషుల వద్ద యాభై వేలు ఉంచామని తెలిపారు.

# స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన దుద్దిళ్ల శ్రీపాదరావు

జయంతి వేడుకల్లో సభా ప్రారంభకులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రసంగించారు26 ఏళ్ల కిందట నాన్న గారిని కోల్పోయాం. కానీ... ఇప్పటికీ ఆయన ప్రజల గుండెల్లో చిరంజీవిగానే ఉన్నారన్నారు తన పనితీరుతో పార్టీలకు అతీతంగా అభిమానులను ఆయన సంపాదిం చుకున్నారన్నారు. అందర్నీ కలుపుకొని వెళ్ళారని, ప్రజల కోసమే చివరి క్షణం వరకు తపించారని, అదే స్ఫూర్తితో ఆయన చూపిన అడుగు జాడల్లోనే మా కుటుంబ సభ్యులం నడుస్తున్నామని శ్రీధర్ బాబు తెలిపారు. నాన్నగారు భౌతికంగా మా నుంచి దూరమైనా.. ఆయన ఆశయాలు, ఆలోచనలు మాతోనే ఉన్నాయని, వాటిని ముందుకు తీసుకె ళ్లాల్సిన బృహత్తర బాధ్యత మాపై ఉందన్నారు. మేం ప్రజలకు చేయాల్సింది చాలా ఉందని, ప్రజలు మాపై చూపించే అభిమానం, ప్రేమకు సదా కృతజ్ఞుల మా చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన లేని లోటును పూడ్చలేనిదని, తనదైన పని తీరుతో రాష్ట్ర రాజకీయాలపై తనదైన ముద్రన వేశారన్నారు. నాన్న గారి జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించడం ఆయనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని, ఇందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితర ప్రభుత్వ పెద్దలకు మా కుటుంబం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన పై అభిమానంతో పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ శాసన సభ్యులు పాల్వాయి హరీష్, పైడి రాకేష్ రెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంఎల్ఏలు మల్ రెడ్డి రంగారెడ్డి, మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించాలి






- ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మంథని మార్చి 2 (నినాదం న్యూస్):** విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించే విధంగా పాఠశాల యజమాన్యం పని చేయాలని రాష్ట్ర ఐ టీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాత్రి మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ఎదగాలంటే పునాది చాలా ముఖ్యమైన అంశం అని విద్యార్థి జీవితంలో పాఠశాల దశ అనేది పునాది వంటిది అన్నారు. పాఠశాలలలో కేవలం పుస్తకాల్లోని విషయాలే కాకుండా ఆట పాటల వంటి అంశాల్లో కూడా తర్ఫీదు ఇవ్వాలన్నారు. విద్యా సంస్థల పరంగా చూస్తే మంథని నియోజక వర్గంలో పాలి టెక్నిక్, ఐటీఐ, ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాల ,మోడల్ పాఠశాలలు అదిక సంఖ్యలో స్థాపించామన్నారు. ఇంత పెద్ద ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులను కలిసే అవకాశం కలిగిందన్నారు. మంథని ప్రాంతం సరస్వతీ నిలయంగా మార్చే బాధ్యత తీసుకుంటామన్నారు. హత్యలు గొడవలతో భయానక వాతావరణం నెలకొల్పేందుకు ప్రయత్నించే వారిని కచ్చితంగా అణగతొక్కుతాం అన్నారు. పాఠశాల చిన్నారులు చేపట్టిన నాటక ప్రదర్శన ఎంతో ఆకట్టుకుందన్నారు. బార్డర్లో సైనికులు పొలాల్లో రైతుల కష్టాలను ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే రైతులకు గిట్టబాటు ధరలతో పాటు బోనస్ కూడా అందించామన్నారు. రైతు భరోసా తో వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉన్నత లక్షల సాధనకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. విద్యార్థి దశలో కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చిన పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. తప్పొప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి భారీగా నిధులు

- శ్రీరమణపురం, టీవీ కాలనీలకు సీసీ రోడ్ల మరమ్మతుల కోసం 99లక్షల నిధులు మంజూరు
- మందుముల పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి02, (నినాదం న్యూస్):** ఉప్పల్ డివిజన్‌కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా ఆయన చెప్పారు. డివిజన్ లోని రామంతాపూర్ టీవీ కాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. శ్రీరమణపురం ,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ. 99లక్షలనిధులు మంజూరు చేయించి రెండు కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు. కార్యక్రమంలో టీవీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, శ్రీరమణపురం అధ్యక్షులు యాదగిరి, లూకాస్, రాఘవేందర్, భవాని, రాఘవీర్, ఇందుమతి ,కవిత ,కె న్ చారి, ఉమా మహేశ్వర్ రావు, సంతోష్, లుద్ రెడ్డి, పాండు, అదంకి యాదగిరి, పూస శ్రీనివాస్, రాజు సాయి బాబా, ఏ శ్రీనివాస్ ,లింగ స్వామి యాదవ్ పాల్గొన్నారు.

పంటలు ఎండిపోతున్నాయి..

# చూస్తూ ఊరుకోం

సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు. మీకే కాదు ఎవరికి అన్యాయం జరిగినా కాపాడుకుంటామని.. నామీద కోపంతో సిరిసిల్ల కలెక్టర్ నిన్ను అరెస్ట్ చేసి జైలుకు పంపిండు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రైతు రాజిరెడ్డితో అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో ఇటీవల అక్రమ కేసుతో జైలుకు వెళ్లి వచ్చిన రైతు రాజిరెడ్డిని కేటీఆర్ పరామర్శించారు.

ఈ సందర్భంగా రైతు రాజిరెడ్డితో మాట్లాడారు. కేసీఆర్ కూడా కక్ష సాధింపు రాజకీయాలు చేయాలి అనుకుంటే వీళ్ళు ఎవరైనా మిగిలే వాళ్ళు కాదు కదా అన్నారు. బాధపడకుర్రి.. భయపడకుర్రి.. ఎవ్వలకేమైనా ఇదే రకంగా కాపాడుకుంటా.. అండగా ఉండి ఆదుకుంటానని భరోసానిచ్చారు కేటీఆర్. గరీబోళ్లకు కులం మతం ఉండదు.. నీకు నిజంగా అసైన్డ్ భూమి ఉంటే ఉండనీ.. ఎందుకు ఉండొద్దు. అసైన్డ్ భూమి అనేదే పేదలకు ఇచ్చేది కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే.. మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్. కేసీఆర్ మన ప్రభుత్వ పాలనలో.. మన పని మనం చేసుకుంటూ.. ప్రజలకు అండగా ఉండమన్నారు. కాంగ్రెసోళ్లు వచ్చినా, బీజేపోళ్లు వచ్చినా వాళ్లకు లాభం చేసినం కానీ నష్టం చేయలేదని కేటీఆర్ తెలిపారు. ఒక పేదోడు బతుకుదెరువు కోసం టీ స్టాల్ పెట్టుకుంటే దాన్ని కూడా తీసేసిన దరిద్ర ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని కేటీఆర్ మండిపడ్డారు. మళ్లా మంచి రోజులు వస్తాయనీ ఇప్పుడు, అప్పుడు మీకు అండగా నేనే ఉంటానని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం ఉన్న చెప్పండి.. అండగా ఉంటానని భరోసానిచ్చారు. అంతకుముందు రాజిరెడ్డి కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు సైతం ధైర్యం చెప్పారు.

# పవిత్ర జీవన దీప్తి.. రంజాన్ స్ఫూర్తి

- ఆదివారం నుండి ప్రారంభమైన పవిత్ర రంజాన్‌మాసం ఉపవాస దీక్షలు



**కోదాడ, మార్చి 2 (నినాదం న్యూస్):** రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం.ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తారు, ప్రార్థనలు చేస్తారు మరియు దానధర్మాలు చేస్తారు. ఇస్లాం మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే అవతరించింది. రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం మరియు ధార్మికచింతనలను పెంపొందిస్తుంది. కోదాడ పట్టణంలోని పెద్ద మసీదు తో పాటు, నడిగూడెం, అనంతగిరి, మునగాల, మండల కేంద్రంలో, గ్రామీణ ప్రాంతాలలోని మసీద్ లలో,రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, హైదరాబాద్ నుండి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ మసీదును దర్శించు కుంటారు. పద్నాలుగు వందల ఏళ్ళ కిందట భయంకర రుగ్మతలతో జనం విలవిలాడారు. ముదిరిన రోగాలకు తోడు హింస దౌర్జన్యం అన్యాయం, ఆక్రమాలు, మత్తుపానీయాలు అశ్లీలం అసభ్యత పెచ్చరిల్లాయి. అలాంటి పరిస్థితుల్లో రంజాన్ మాసంలోని శుభరాత్రి వేళ ఆకస్మాత్తుగా ఆశాకిరణం మెరిసింది. పాపాంధకారాన్ని పారదోలే పవిత్ర ఖురాన్ భూజనులకు అందింది. మానవాళి జీవితాన్ని సంస్కరించి మానవత్వాన్ని పరమళింపచేసింది. ఆధ్యాత్మిక నైతిక ఆర్థిక, సామాజిక రుగ్మతల్ని నిర్మూలించి, నీతి న్యాయస్థాపనకు, సమత, సౌభ్రాత్రంతో సమసమాజ స్థాపనకు ఖురాన్ తోడ్పడిందని ముస్లిం మత పెద్దలు చెప్పారు. ఇస్లాం ధర్మంలో ఈమాన్ (విశ్వాసం) నమాజ్, రోజా, జకాత్, హజ్ యాత్ర ముఖ్యమైనవి. వీటిపై శిక్షణ ఇవ్వడానికి రంజాన్ మాసం సరైన సమయం. ఓ విధంగా చెప్పాలంటే ఈనెలంతా ముస్లీంలకు శిక్షణ కాలం వంటిది. ఖురాన్ గ్రంథం ప్రభోదించే సమానత్వం, సౌభ్రాత్రాలను ముస్లింలు పాటిస్తారు. నమాజ్ లో పఠించే ఖురాన్ సూక్తులు దైవ అదేశాలకు అనుగుణమైన జీవితం గడిపేందుకు ఏలగైతే ఉపకరిస్తాయో రంజాన్ ఉపవాసాలు సైతం మనిషిలో మనోనిగ్రహం, సహనం, స్థైర్యం, దైవబితి, దాతృత్వం పెంపొందిస్తాయి. అందుకే నెలంతా ఉపవాసాలు పాటించాలని విస్తృతంగా దాన ధర్మాలు చేయాలని, తరావి నమాజ్ పాటించాలని సృష్టికర్త ముస్లింలను ఆదేశించినట్లుపవిత్ర గ్రంథం ఖురాన్ పేర్కొంది.

**ఉపవాసం (రోజా):**

ఉపవాసంమంటే సంయవనం దురుఉద్దేశాల నుంచి దుష్టవాంఛల నుంచి కాపాడుతుంది. మహ్మద్ ప్రవక్త నిర్దేశానుసారం ముస్లీంలు రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటిస్తారు. ఉత్తమ మానవత్వాన్ని పెంచే ఈ ఉపవాసం ప్రేమ దయారుపాల్లో బహిర్గతమవుతుంది. సాటి మనిషి వృధా భరిత జీవితాన్ని ఎలా అర్థం చేసుకోవాలో భోదిస్తుంది. ఈ ఉపవాసాన్ని అరబిక్ భాషలో సౌమ్ అంటారు. సౌమ్ అంటే ఏదైనా ఒక వస్తువుకు దూరంగా ఉండటమని అర్థం. ఉషోదయం నుంచి సూర్యస్తమయం దాక తినడం తాగడంవంటి వాటికే కాక మనోవాంఛలకు దురలవాట్లకు దూరంగా ఉంటారు. కనుక సౌమ్ (పవిత్ర మాసం) స్థారకమై వెలిసింది.రోజా ఉండే వారు ఉష కాలనికి ముందే మేల్కోవాల్సి ఉంటుంది. తెల్లవారుజామునా నాలుగైదు గంటల మధ్య అన్నపానీయాలు సేవనం పూర్తి చేస్తారు. దీన్ని అంటారు. సూర్యాస్తమయం కాగానే ఉపవాస దీక్ష విరమణ చేస్తారు. దీన్ని ఇఫ్తార్ అంటారు. ఉపవాస వ్రతం పాటించే వారు ఈ మాసమంతా రోజు అయిదు వేళల సమాజ్ కాక రాత్రి అదనంగా తరాని నమాజ్ ఉంటుంది. ఇస్లామ్ శాంతి సహనం సామరస్యం త్యాగం ఆధ్యాత్మక ప్రధాన లక్ష్యంగా రూపుదిద్దుకుంటుంది. రంజాన్ మాసం స్వార్థానికి పరమ విరోధిగా ఉండమని బోధిస్తుంది. రంజాన్ తర్వాత ఆ స్ఫూర్తిని కొనసాగిస్తే ప్రాపంచిక మాయలో పడిపోయో ప్రమాదం ఉండదు. తన పక్క వ్యక్తి ఆకలితో అలమటిస్తుండగా తాను మాత్రం సుఖసంతోషాలతో గడపడం సరికాదని మహ్మద్ ప్రవక్త భోదించారు. సహేరి

**ఫిత్రా:**

రంజాన్ నెలలో రెండు విధాలుగా దానం చేస్తారు. మొదటిది ఫిత్రా దీన్ని రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు నిరుపేదలకు చెల్లిస్తారు. ఈ దానం వల్ల పేదల పండుగ అవసరాలు తీరుతాయి. అందువల్ల వాన ఫిత్రాను పండుగ కన్నా వారం రోజుల ముందే ఇవ్వాలి. ఆపైకంతో పేదలు నూతన వస్త్రాలు కొంటారు. ఫిత్ర దానం చెల్లించినంతవరకు రంజాన్ ఉపవాసాలు ఫలప్రదం కాదని ఇస్లామ్ చెప్తుంది. ఫీత్రాకు ముస్లీయేతరులు అర్హులే కులమతాల విచక్షణ చూపడం ధర్మం కాదంటోంది ఇస్లామ్. జకాత్ పేదలకు ఆర్థిక హక్కు రెండవ దానం జకాత్, జకాత్ అంటే అరబిక్ భాషలో పరిశుద్ధ పరచడం అభివృద్ధి పరచడం అని అర్థాలు సంపన్నుల వద్ద నిలువ ఉన్న ధనంతో రెండున్నర శాతం ప్రతి సంవత్సరం అల్లాహ్ కానుకగా నిరుపేదలకు అందజేయాలి. సత్కార్యలకు వినియోగించాలి. ముస్లింలు జకాత్ చెల్లింపులకు రంజాను ఎంచుకుంటారు. దానం వల్ల మానవుల్లో త్యాగం సానుభూతి సహనం. పెంపొందుతాయి. ఆత్మ పరిశుద్ధమవుతుంది..

**ఎత్తెకాఫ్:**

ముస్లీం యువకులు రంజాన్ నెలలో పూర్తిగా దైవ ప్రార్ధనలో తలమునకలై మసీదుల్లోనే ఉంటారు. అన్నం నీరు అంతా అక్కడే దీనినే ఎత్తెకాఫ్ అంటారు. ఈ మాసం చివరి 10రోజుల్లో ప్రాపంచిక వ్యవహారాలతో సంబంధం లేకుండా. కేవలం దైవారాధన దైవనామస్మరణాలతో మసీదుల్లో అయినఎత్తెకాఫ్ వేళ మసీదు నుంచి బయటికి రారు.

**ఫర్జ్:**

ముస్లీంలు తప్పకుండా పాటించాల్సిన నిబంధనలే ఫర్జ్ ఇవీ చట్టంలోని రూల్స్ వంటివన్నమాట. వీటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లంఘించకూడదు. నమాజ్ చేయడం రోజా జకాత్ పాటించడం హజ్ యాత్ర వారి తల్లిదండ్రుల్ని భార్య పిల్లలను పోషించడం రోజుకు 5 వేళల నమాజ్ చేయడం వంటివి ఫ వీటిని ఉల్లఘించే విల్లేదు.

**సున్నత్:**

మహ్మద్ ప్రవక్త పాటించిన సంప్రదాయాన్ని నియమాలను సున్నత్ అంటారు. ఆయన పాటించిన అన్ని విషయాల్ని ఆచరించాలి. నమాజ్ కు ముందు వజు చేయడం నియమం.

**హదీస్:**

మహమ్మద్ ప్రవక్త ఉపన్యాసాల సముహరమే హదిస్. ఇస్లాం ప్రకారం జీవితంలో ఎలా నడుచుకోవాలో పలుసందర్భాల్లో ఆయన తన శిష్యులకు సూచించారు వీటినే హదీస్ అంటారు.

**లైలతుల్ ఖద్ర్ (షబ్ ఎ ఖద్ర్):**

రంజాన్ నెల చివరి 10 రోజుల్లో అత్యంత శుభ్రప్రదమైన రాత్రి ఒకటుంటుంది. అది 1000 మాసాల కన్న శ్రేష్టతరమైందని ఖురాన్ వివరిస్తుంది. ఈ రేయిని లైలతుల్ ఖద్ర అంటే మహత్వపూర్ణమైన రాత్రి అని అర్థం. ఈ రాత్రే దివ్యఖురాన్ అవతరించిందని విశ్వాసం 1000మాసాలంటే ఒక జీవితం కాలమని భావించి 83 సంవత్సరాలు క్రమం తప్పకుండా చేసే ఆరాధన కన్నా ఈ రాత్రిచేసే ఆరాదన మహత్తరమైంది. ఈ రాత్రంతా మేలుకొని ప్రార్థనల్లోను ధ్యానంలోను గడిపితే హృదయాల్ని ఆవరించిన అజ్ఞానపు అంధకారం తొలిగిపోయి అధ్యాత్మిక తేజం మనశ్శాంతి లభిస్తాయని విశ్వసిస్తారు.

### గ్రామాలలో విచ్చలవిడిగా
# మద్యం విక్రయాలు
### మామూళ్ల మత్తులో అధికారులు



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో, పట్టణాలలో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు మద్యంను విక్రయిస్తున్నాయి . మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతూవున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా ఏరులై పారుతున్న అన్నీ తెలిసినా అటువైపు కన్నెత్తి చూడ కుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తోంది. అన్ని జిల్లాలలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా కిరాణాదుకాణం నుంచి మొదలుకొని నివాసగృహాలు, పాన్ షాపులు, కల్లు కాంపౌండ్‌ల సమీ పంలో మద్యం ఏరులై పారుతోంది. భవననిర్మాణ కార్మికులు, కూలీలు, హెూటల్‌లు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్‌లుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మ ద్యం ప్రియులు ఉదయం టీ, కాఫీలకు బదులుగా మద్యంను తాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయంపూట వాహనాలలో తీసుకువచ్చి, ఆ ప్రాంతంలోనే ఓ కల్లు కాంపౌండ్ పరిసరాలలో పలువురు పాన్‌షాపులు ఏర్పాటుచేసి అందులో బెల్టుదుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ప్రభుత్వం ఓవై పు స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మరో వైపు బెల్టు దుకాణాలు పల్లెలు, పట్టణ ప్రజలను మత్తులో ముంచుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగు తున్నా.. చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.లిక్కర్ డాన్లు వివిధ జిల్లాల్లో కమీష న్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంత అమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు.ఒకప్పుడు నగరాలు ,పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ దందా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగు తోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామని అధికారులు ప్రకటిస్తుంటే.. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టుదుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే గ్రామాల్లో బెల్టుదుకాణాలు జోరందు కున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుం ది. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలోనే మద్యం షాపులు కొనసాగుతున్నాయి. వివిధ మండలంలలోని కొన్ని గ్రామంలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్‌పీ కంటే రూ.50 నుంచి రూ.100 వరకు ఎక్కువకు విక్రయిస్తున్నారు.. కొందరైతే వాహనాల ను ఉదయం సమయంలో తీసుకువచ్చి అడ్డకూలీలకు, ఇసు క ట్రాక్టర్ల మీద వెళ్లే కూలీలకు అమ్మకాలు జరుపుతున్నారు.వివిధ ప్రాంతాల్లోని కల్లు కాంపౌండ్ల వద్ద గల కిరాణా దుకాణాల లో కల్తీమద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆ డుతున్నారని తెలుస్తోంది.అన్నిజిల్లాలలో ఈ దందా సంగతి తెలిసిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం, నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైనా ఫిర్యాదురాగానే బెల్టు షాపుల నిర్వాహకులకు సమాచారం అందించి తనిఖీల విషయాలను చేరవేస్తున్నారు. దీంతో అప్రమత్తం అవుతున్న బెల్టు షాపుల వారు తనిఖీలలో ఏమీ దొరకకుండా జాగ్రత్త పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈ బెల్టుదందాకు అడ్డుకట్టప డడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వార వుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.యువత మాత్రం నిత్యం వీనికి బానిస ఆయి ఒళ్లుగుల్ల చేసుకుని భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు.ప్రజల ఆరో గ్యం పూర్తిగా దెబ్బతింటూ%శీ%ది.ఇకనయినా ప్రభుత్వం ,సంబంధిత అధికారులు దృష్టి సారించాలి.బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి.

**-కామిడి సతీష్ రెడ్డి**


తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు
జడలపేట,జయశంకర్ భూపాలపల్లి జిల్లా.
9848445134.

# దూరవాణి ఆవిష్కర్త గ్రాహంబెల్

## ప్రపంచ వినికిడి దినోత్సవం


వినికిడి గురించి మానవాళికి ప్రచారం కలిగించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ టెలిఫోన్ ను కనుగొన్న గ్రాహంబెల్ జన్మదినాన్ని ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007,3న ఈదినోత్సవాన్ని ప్రారంభించింది. 2016కు ముందు దీనిని అంతర్జాతీయ చెవి సంరక్షణ దినోత్సవం అని పిలిచే వారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంధత్వం, చెవుడు నివారణ కార్యాలయం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలెగ్జాండర్ గ్రాహెంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర, ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అంత కంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహెంబెల్ స్కాట్లాండులోని ఎడిన్ బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847లో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్. గ్రాహెంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా గ్రాహెంబెల్‌కు ఆరోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహెంబెల్ 12ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు.



తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు.

బెల్‌లోని విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద



పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్టగలిగాడు.

ఇలా కనిపెట్టినదే టెలీఫోను. దీనిని 1876 రూపొందించిన గ్రాహెంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలో ఉన్న వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.

గ్రహంబెల్‌ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూనికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు.

1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం ప్రధానం చేసే వోల్టా పురస్కారాన్ని గెలుచుకున్నాడు. దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు).

తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహెంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి కారణంగానే 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు.


**– రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# హైదరాబాదీ క్రికెట్ ఆల్ రౌండర్ జయసింహ

## ఎం.ఎల్.జయసింహ జయంతి

**భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్ గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కలివేటెడ్ స్టైలిస్ట్'గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు.**

అయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరఫునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు. అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సాకర్యాలు అంతంత మాత్రమే. ఇప్ప



టిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు. అదే సీజన్లో రంజీ మ్యాచ్ లలో పౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్ కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించు కున్నాడు. లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్‌లో విఫలమైనా, ఆతర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు.

ఒక టెస్ట్ మ్యాచ్ లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్ గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవ కాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి 59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్తాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్ గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు.

వెస్ట్ ఇండీస్ పై 1970 – 71 లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయ సింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్ గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్‌గానూ ఆటతో బాంధవ్యాన్ని కొనసాగించిన జయసింహ, 1998 మార్చి 8న లంగ్ కేన్సర్ తో సైనిక్ పురిలోని తన నివాసంలో కన్ను మూశాడు.

**జయసింహ ట్రాక్ రికార్డును చూస్తే...**

జయసింహ 39 టెస్టు మ్యాచులలో 2056 పరుగులు చేసి, 30.68 బ్యాటింగ్ సరాసరి సాధించాడు.3 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు సాధించి, 129 అత్యధిక స్కోరు సాధించాడు. అలాగే 2097 బంతులుబౌలింగ్ చేసి, 92.11 బౌలింగ్ సరాసరితో 9 వికెట్లు సాధించాడు. 54 పరుగులు ఇచ్చి 2వికెట్లు తీసుకున్నట్లు, 27 క్యాచ్ లు పట్టినట్లు నమోదై ఉంది. అలాగే 245 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడి, 37.44 బ్యాటింగ్ సరాసరితో 13,526 పరుగులు చేసి, 359 అత్యధిక స్కోరుతో 33 సెంచరీలు, 65 అర్ధ శతకాలు సాధించాడు. 37771 బంతులు వేసి, 431 వికెట్లు పడగొట్టి, 29.86 సరసరితో 3 మ్యాచుల్లో... ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు, 18 మ్యాచుల్లో... ఇన్నింగ్స్ లో 5వికెట్లు తీసి, 45పరుగులు ఇచ్చి 7వికెట్లు ఇన్నింగ్స్ లో తీసిన, 157 క్యాచ్‌లు పట్టిన రికార్డు సొంతం చేసుకున్నాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

### రామలక్ష్మి ఆరుద్ర రచనలు
# భవిష్యత్ తరాలకు ప్రేరణలు

## నేడు రామలక్ష్మి వర్ధంతి

తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రవేసిన రచయిత్రి, విమర్శకురాలు కె. రామలక్ష్మి. ఆమె కథలు, వ్యాసాలు, విమర్శనాత్మక రచనలు సామాజిక స్పృహ, స్త్రీల సమస్యలు, సాహిత్య విశ్లేషణతో నిండినవిగా ఉంటాయి. ఆమె రచనలు సమాజాన్ని ప్రతిబింబించే దర్పణంగా నిలుస్తాయి.

కె. రామలక్ష్మి 1930 డిసెంబరు 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని (ప్రస్తుత) కాకినాడ జిల్లా, కోటనందూరులో జన్మించారు. ఆమె అసలు పేరు కామరాజుగడ్డ రామలక్ష్మి. చిన్నతనం నుంచే ఆమెకు పఠనం, సాహిత్యం పట్ల గాఢమైన ఆసక్తి.

మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బి.ఏ. పట్టభద్రులుగా పట్టా పొందారు. ఆంగ్ల భాష, ఆంధ్ర సాహిత్యం, ప్రాచీనాంధ్ర సాహిత్యం లో ప్రత్యేకమైన అవగాహన పెంపొందించు కున్నారు. 1954లో ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు ఆరుద్ర (భగవతుల శంకరశాస్త్రి) గారిని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు.

కె. రామలక్ష్మి 1951 నుంచి రచనలు ప్రారంభించారు. ఆమె రచనలు విభిన్న కోణాలను, ముఖ్యంగా మహిళా సమస్యలు, సామాజిక సమస్యలను స్పృశించేలా ఉంటాయి."తెలుగు స్వతంత్ర" పత్రికలో ఇంగ్లీష్ విభాగానికి ఉప సంపాదకులుగా పనిచేశారు. పలు రచనలు అనువదించారు. సాహిత్యాన్ని లోతుగా అధ్యయనం చేసి, ప్రామాణికమైన సాహిత్య విమర్శ అందించారు. తెలుగు



సాహిత్యంలో మహిళా రచయిత్రుల స్థానం, వారి రచనల విశ్లేషణపై ప్రత్యేకంగా పరిశోధనలు చేశారు.

సామాజిక అసమానతలు, స్త్రీల హక్కులు, జీవితానుభవాలను ఆధారంగా చేసుకుని వ్యక్తిగత అనుభూతిని సామూహిక చైతన్యంగా మార్చగల శక్తి ఆమె రచనలకు ఉంది. ఆమె రచనల్లో నారీవాదం, జీవిత సత్యాలు, గాఢమైన భావోద్వేగాలు స్పష్టంగా కనిపిస్తాయి.

కె. రామలక్ష్మి చిన్న కథలు, వ్యాసాలు, విమర్శలు, అనువాద రచనలు చేశారు. ఆమె రచనల్లో కొన్ని:అంతర్వాహిని, అందం చెడిన కాంతం, అందమైన పొరుగు, అందుకో ఈ ప్రేమలేఖ, అదెక్కడ?అద్దం, అధిక చక్కని పీడకల, ఏ సర్టిఫికెట్?.ఆరుద్ర రచనల మీద ఆమె విశ్లేషణాత్మక వ్యాసాలు వ్రాశారు. చారిత్రక పరిశోధనల లోనూ ఆమె ఆరుద్రకు సహాయ సహకారాలు అందించారు. తెలుగు సాహిత్యంలో స్త్రీ పాత్రపై వివిధ వ్యాసాలు రచించారు. మహిళల హక్కుల కోసం స్త్రీ సంక్షేమ సంస్థలలో పనిచేశారు. స్త్రీల సమస్యలపై వ్యాఖ్యానాలు, పత్రికా వ్యాసాలు రాశారు. ఆమె రచనలు సామాజిక చైతన్యాన్ని కలిగించేవిగా ఉన్నాయి.

కె. రామలక్ష్మి సాహిత్య సేవలకు గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. ముఖ్యంగా: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి "కళారత్న" (హంస) పురస్కారం 2016, ఏప్రిల్ 8, గృహలక్ష్మి స్వర్ణకంకణం సాహిత్య సేవకు గుర్తింపుగా ప్రదానం

కె. రామలక్ష్మి 2023, మార్చి 3న హైదరాబాద్, మలక్‌పేట లో కన్నుమూశారు.

ఆమె రచనలు, విమర్శలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలుస్తాయి. ఆమె రచనలు ఆదునిక మహిళా రచయిత్రులకు మార్గదర్శకంగా నిలుస్తూనే ఉన్నాయి.

కె. రామలక్ష్మి ఒక గొప్ప కథా రచయిత్రి మాత్రమే కాక, సాహిత్య విమర్శకురాలు, సామాజిక పరిశీలకురాలు కూడా. ఆమె రచనలు సమాజాన్ని గమనించడమే కాదు, దానికి మార్గదర్శనం చేసేలా ఉన్నాయి. ఆమె సాహిత్య సేవలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి."సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేసే శక్తిగా ఉండాలి" అనే సిద్ధాంతాన్ని తన రచనల ద్వారా నిరూపించిన కె. రామలక్ష్మి రచనలు భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్**
**జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# వన్యప్రాణులతో పర్యావరణ సమతుల్యత

### (03 మార్చి "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం" సందర్భంగా)

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనిఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి.

**భావితరాల మనుగడకు జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థల సమతుల్యత:**

మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 03 మార్చి "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం లేదా వరల్డ్ వైల్డ్‌లైఫ్ డే" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి.

**2025 ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఇతివృత్తం:**

నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. "ఇంటర్నేషన్ ట్రేడ్ ఇన్ ఎండెంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా" అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ వన్యప్రాణుల దినం–2025 ఇతివృత్తంగా "వన్యప్రాణల పరిరక్షణ నిధులు : ప్రపంచ ప్రజలు, భూగోళం పరిరక్షణ పెట్టుబడులు" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది.

**ప్రపంచ వన్యప్రాణుల దినం వేదికగా చేయదగిన కార్యక్రమాలు:**

ప్రపంచ వన్యప్రాణుల దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను



కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్-లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి.

జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఏపీలో కన్‌స్ట్రక్షన్ ఎక్స్ పో..

**విజయవాడ, మార్చి2 (నినాదం న్యూస్) :** రాజధాని అమరావతి నిర్మాణాన్ని త్వరతగతిన పూర్తి చేసేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అతిపెద్ద కన్‌స్ట్రక్షన్ ఎక్స్ పో నిర్వహించనుంది. మార్చి 4, 5, 6 తేదీల్లో విజయవాడలో ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఏపీ కన్‌స్ట్రక్షన్ ఎక్స్ పోను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలో షైనీ గ్రూప్ అధినేత షేక్ బాజీ మాట్లాడుతూ.. రాజధాని అమరావతి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అమరావతి నిర్మాణ విషయంలో సీఎం చంద్రబాబు చాలా విజన్‌తో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఆ క్రమంలో స్మార్ట్ సిటీగా అమరావతి నిర్మాణాన్ని చేపట్టారని ఆయన వివరించారు. అయితే నిర్మాణ రంగంలో కొత్త విధానాలు వచ్చాయని.. సాంకేతికతను ఉపయోగించుకొని నిర్మాణాలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ ఎక్స్ పోలో వివిధ నిర్మాణ రంగాలకు సంబంధించిన సంస్థల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. అలాగే ఈ ఎక్స్ పోలో పలు కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులతో చర్చ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నిర్మాణ రంగంలో రావాల్సిన మార్పులు, అదే విధంగా అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం తదితర అంశాలపై ఈ ఎక్స్ పోలో చర్చ జరుగుతోందన్నారు. ఇక టీడీపీ అధికార ప్రతిని మహ్మద్ రఫీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అమరావతిని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయన్నారు. కూటమి అధికారంలోకి రాగానే నిర్మాణ రంగానికి మంచి ఊపు వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలోని ప్రముఖ నిర్మాణ సంస్థలన్నీ.. ఏపీ కన్‌స్ట్రక్షన్ ఎక్స్ పోలో పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ ఎక్స్ పోలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. గతేడాది అంటే 2024.. మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటర్లు పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. నాటి నుంచి రాజధాని అమరావతి, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలు ఊపందుకొన్నాయి. అదీకాక.. కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఈ రెండు ప్రాజెక్టల నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. ఆ క్రమంలో రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్రం సైతం కీలక భూమిక పోషిస్తోంది. మరోవైపు రాజధాని అమరావతికి ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్ అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించారు. అలాగే తన పాదయాత్రలో సైతం ఆయన కీలక హామీలు ఇచ్చారు. దీంతో 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి ఘన విజయాన్ని అందించారు. దీంతో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏపీకి మూడు రాజధానులంటూ అసెంబ్లీలో ప్రకటన చేశారు. పోని ఆ దిశగా మూడు రాజధానుల నిర్మాణాలు ఏమైనా చేపట్టారా? అంటే అది లేదు. ఇంకోవైపు సీఎం జగన్ ప్రకటనతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు చేపట్టిన ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు.. 2024 అసెంబ్లీ ఎన్నికల వరకు సాగాయి. ఇక ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు పక్క క్లారిటీగా సమాధానం ఇవ్వడంతో... కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. నాటి నుంచి రాజధాని నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. అందులోభాగంగా కన్ స్ట్రక్షన్ ఎక్స్ పోను ఏర్పాటు చేస్తున్నారు.

## ఉమ్మడి నెల్లూరు జాతీయ రహదారి
# సమీపంలో అఘోరి హల్ చల్

**ఉమ్మడి నెల్లూరు జిల్లా, మార్చి2 (నినాదం న్యూస్) :** ఓజిలి మండలం, చుట్టుగుంట జాతీయ రహదారి సమీపంలో అఘోరి హల్ చల్ చేసింది. మదనపల్లి నుండి పిఠాపురంకు రెండు లారీలలో ఎద్దులను తీసుకు వెళుతున్న రైతులను ఆపి కత్తులు, సూలాలతో భయభ్రాంతులకు గురి చేసింది. తాము రైతులమని ప్రాధేయపడ్డారు. అయినా వారిపై దుర్భాషలాడుతూ బీభత్సం సృష్టించింది. పిఠాపురంకు వెళ్లే లోపు లారీలను తగలబెడతానంటూ అఘోరి వారికి హెచ్చరించి అక్కడి నుంచి వెళ్లిపోయింది. కాగా ఫిబ్రవరి 3న రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలం, జిల్లెల చెక్ పోస్ట్ దగ్గర అఘోరిని పోలీసులు అడ్డుకున్నారు. వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వరి దేవస్థానంలో ఉన్న దర్గాను కూల్చి వేస్తానంటూ ఛాలెంజ్ చేసిన అగోరి ఆ దర్గాను కూల్చి వేయడానికి బయలుదేరింది. దీంతో తంగళ్ళపల్లి మండలం, జిల్లెల గ్రామ శివారులోని జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అడ్డుకొని తిరిగి వెనక్కి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో రోడ్డుపై అఘోరి హల్ చల్ చేయడంతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అఘోరిని చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో.. పరిస్థితులు ఉద్రిక్తతగా మారాయి. పోలీసులు అఘోరితో మాట్లాడడానికి ప్రయత్నించినా.. ఒప్పుకోక పోవడంతో చివరికి చేసేదేమీ లేక టోయింగ్ వ్యాన్‌తో అఘోరి కారును హైదరాబాద్ మార్గంలో తరలించారు. అలాగే నెల రోజుల క్రితం వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు అఘోరీ వచ్చింది. దీంతో ఆమెను చూడడానికి స్థానికులు వచ్చారు. ఈ క్రమంలో వారందరినీ చూసి అఘోరి అసహనం వ్యక్తం చేసింది. అందులో ఓ వృద్ధుడు ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అఘోరీ అంటూ అందరినీ మోసం చేస్తున్నావంటూ స్థానికులు అన్నారు. మహాకుంభ మేళాకు వెళ్లకుండా ఇక్కడ ఏం చేస్తున్నావని ప్రశ్నించారు. దీంతో కోపానికి గురైన అఘోరీ కారు అద్దాలు పగులకొట్టడానికి వెళ్లింది. దాన్ని ఆపేందుకు వెళ్లిన వృద్ధుడిపైకి దూసుకువచ్చింది. స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో ఆగిపోయింది. తానూ మనిషినేనని, తనను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించింది.తర్వాత ఆమె దగ్గరికి వచ్చిన కొందరితో మాట్లాడి.. అక్కడి నుంచి కారులో వెళ్లిపోయింది.

# గంజాయి బ్యాచ్ వీరంగం..

**- కత్తితో వ్యక్తిపై దాడి**



**పల్నాడు,మార్చి2 (నినాదం న్యూస్):** సత్తెనపల్లి లోని శివాజీ నగర్ లో శనివారం రాత్రి గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. గంజాయి మత్తులో ముగ్గురు యువకులు రోడ్డుపై కత్తులతో వీరంగం సృష్టించారు. కేకలు వేస్తూ కత్తులు తిప్పుతూ స్థానికులను భయాందోళనకు గురి చేశారు. సరిగ్గా ఇదే సమయంలో సరుకులు తీసుకునేందుకు షాపు వద్దకు వచ్చిన తమ్మిశెట్టి ఆంజనేయులు అనే వ్యక్తి పై ముగ్గురు యువకులు కత్తులతో దాడి చేసి అతని వద్ద ఉన్న రూ.3 వేల రూపాయల నగదును అపహరించారు. దాడిలో ఆంజనేయులు చెవి చేతికి గాయాలు కావడంతో అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడు రౌడీ షీటర్ యర్రసాని గోపిని పోలీసులు అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.

**అప్పుడు పోలీసులు స్పందించలేదు..**

శివాజీ నగర్ లో గంజాయి బ్యాచ్ ఆగడాలను నాలుగు నెలల క్రితమే స్థానికులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలిసింది. గంజాయి బ్యాచ్ లోని యువకులు రోడ్డుపై కత్తులతో స్వైరవిహారం చేస్తున్న వీడియోలు సైతం పోలీసులకు అందించినా స్పందించలేదని చెబుతున్నారు. నిఘా వర్గాలకు సైతం సమాచారం అందిన కనీసం పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. పోలీసులు అప్పుడే స్పందించి ఉంటే ఇవాళ ఈ దాడి ఘటన జరిగి ఉండేది కాదని అంటున్నారు. ఇకనైనా పోలీసులు గంజాయి బ్యాచ్ పై నిఘా పెంచి వారి అరాచకాలను నియంత్రించాలని కోరుకుంటున్నారు.

# రాష్ట్రంలో కొత్త ట్రాఫిక్ రూల్స్..

**- నిబంధనలు పాటించకపోతే**



**అమరావతి, మార్చి2 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో వాహనాదారులకు బిగ్ అలర్ట్. ఏపీలో ఇక నుంచి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే ఇక దబిడి దిబిడే అంటున్నారు పలువురు అధికారులు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 1వ తేదీ నుంచి ట్రాఫిక్ రూల్స్‌లో కొన్ని కొత్త నిబంధనలు చేర్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త మోటార్ వెహికల్ యాక్ట్ అమలు కానుంది. ఈ చట్టం ప్రకారం వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా అనుభవించాల్సి ఉంటుంది. హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుంటే రూ.1000, మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10వేల జరిమానా తో పాటు లైసెన్స్ రద్దు వంటి నిబంధనలను పెట్టారు. బైక్ వెనక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలి. ఓవర్ స్పీడ్ సిగ్నల్ జంప్ రాంగ్ రూట్‌లో వెళితే రూ.1000, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే రూ.5వేల జరిమానాతో పాటు వాహనం సీజ్ చేసి కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాదు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు ఇంటికే చలాన్ కాపీని పంపించనున్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పోలీసులు సూచించారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

**నందికొట్కూరు, మార్చి2 (నినాదం న్యూస్):** ఆటోలో విలువైన వస్తువులు మర్చిపోయిన ప్రయాణికురాలి బ్యాగ్ ను స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు ఓ ఆటో డ్రైవర్. వివరాల్లోకి వెళితే.. ఆదివారం మిడుతూరు మండలం పరిధిలోని వీపనగండ్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బాషా పోగు కుమార్ కు చెందిన ఆటోలో నందికొట్కూరు పట్టణం సంగయ్య పేటకు చెందిన సరోజమ్మ విలువైన వస్తువులతో కూడిన బ్యాగ్ మర్చిపోయింది. గమనించిన ఆటో డ్రైవర్ నిజాయితీగా ఆటోలో మర్చిపోయిన బ్యాగును పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డికి అప్పజెప్పాడు. విచారణ చేసిన సీఐ వివరాలు సేకరించి బాధితులకు సమాచారం అందజేశారు. సరోజమ్మకు పట్టణ సీఐ, ఆటోడ్రైవర్ చేతుల మీదుగా బ్యాగ్ అందజేశారు.

# కడప కొండల్లో ఆదిమానవుని ఆనవాళ్లు

- లంకమల కొండల్లో ఆవాసాలు
- జంతువులను కాల్చి తిన్న ఆధారాలు
- తెలుపు, ఎరుపు, నలుపు వర్ణ రేఖా చిత్రాలు
- మూడు రోజులుగా అభయారణ్యంలో పురావస్తు శాఖ సర్వే



**రాయచోటి, మార్చి2 (నినాదం న్యూస్) :** కడప కొండల్లో ఆదిమానవుని ఆనవాళ్లు లభించాయి. క్రీస్తు పూర్వం 15వ శతాబ్దంలో జీవించిన మనిషి ఎలా ఉండేవాడు? ఏం తిన్నాడు? ఎలా తిన్నాడు? ఎక్కడ నివసించాడు? తన భావోద్వేగాలను ఎలా పంచుకున్నాడు? వంటి ప్రశ్నలకు అక్కడ దొరికిన రేఖా చిత్రాలు సమాధానాలుగా నిలిస్తున్నాయి. కడప జిల్లా బద్వేలు, సిద్దవటం, మైదుకూరు పరిధిలోని లంకమల అభయారణ్యంలోని కొండల్లో వేల సంవత్సరాల నాటి ఎన్నో చారిత్రక వింతలు, విశేషాలు బయటపడుతున్నాయి. పురావస్తు శాఖ పరిశోధనల్లో నిష్ణాతులైన మునిరత్నం రెడ్డి, యేసుబాబు ఆధ్వర్యంలో గురువారం నుంచి లంమల అడవుల్లో ఓ బృందం పర్యటిస్తోంది. దీనిలో యేసుబాబు బృందం ఆదిమానవుడు ఇక్కడ జీవించినట్లు పలు ఆధారాలను సేకరించింది. మల్లుగాని బండ (గవి) వద్ద రాతియుగం నాటి ఆదిమానవుడు గీసిన జంతువులు, మనుషులను పోలిన కొన్ని రేఖా చిత్రాలను గుర్తించారు. బండిగాని సెల వద్ద ఉన్న ఒక గుహలో ఆదిమానవుని ఆవాసాలు, రే ఖాచిత్రాలు ఉన్నాయి. తెలుపు రంగుతో గీసిన రేఖా చిత్రాల్లో అడవి జంతువులు, ఆహార వ్యవహారాలకు సంబంధించినవి ఉన్నాయి. ఎరుపు రంగుతో వేసిన బొమ్మల్లో గుర్రం, రాజు, సైన్యం, ఖడ్గం వంటి ఆయుధాలు, ఆవులు, ఆవులను కోసే వాళ్లు ఇలాంటి నాగరిక జీవన ప్రమాణ అంశాలు ఉన్నాయి. ఇక్కడ శివలింగం, తప్పెట్లు, డోలుతో ఊరేగింపుగా వెళుతున్నట్లు, కొరడా పట్టుకుని పోతురాజులాగా ఉన్న రేఖాచిత్రాలను గమనిస్తే.. ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక కోణంలో పరిశోధనకు అవకాశాలు కనిపిస్తాయి. కాగా, పురావస్తు శాఖ అధికారి యేసుబాబు తమ మూడవ రోజు పర్యటన వివరాలను ఆంధ్రజ్యోతికి వివరించారు. 'మూడు రాతి స్థావరాల్లో ఒకదానిలో రేఖాచిత్రాలు ఉన్నాయి. ఆ చిత్రాలలో ముఖ్యంగా మనుషుల, జంతువుల రేఖాచిత్రాలున్నాయి. సహజసిద్ధంగా ఏర్పడిన రాతి గుహలలో ఆదిమ మానవులు సంచార జీవులుగా నివసించే వాళ్లు. ఇక్కడ నీటి వసతి ఉండడంతో.. జంతువులను వేటాడి జీవించే వాళ్లు. వేటాడిన జంతువులను కాల్చుకుని తిన్నారు అనడానికి ఇక్కడ ఆదిమానవుని కాలం నాటి బొగ్గులు దొరికాయి' అని వివరించారు.

# టీడీపీకి బిగ్ షాక్.. కీలక వ్యక్తి రాజీనామా



**పలమనేరు మార్చి2 (నినాదం న్యూస్) :** సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో టీడీపీకి బిగ్ షాక్ తగిలింది. పలమనేరు రూరల్ పరిధి కొలమాసన సెగ్మెంట్ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ రాజీనామా చేశారు. ఎంపీడీవో ఖాదర్ బాషాకు రాజీనామాను ఆయన అందజేశారు. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్మీనారాయణ జడ్పీటీసీగా గెలుపొందారు. మంచి వ్యక్తి, బాగా చదువుకోవడంతో ప్రజలు ఆయనను గెలుపించుకున్నారు. ఏమైందో ఏమోగాని తన పదవికి రాజీనామా చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాజీనామా చేశారు. అయితే పలమనేరు రూరల్ కొలమాసన సెగ్మెంట్-2లో టీడీపీ నేతల మధ్య వర్గ విభేదాలున్నట్లు తెలుస్తోంది. స్థానికంగా రెండు గ్రూపులుగా విడిపోయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. జడ్పీటీసీ అయిన లక్ష్మీనారాయణకు కొందరు సహకరించడంలేదని స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన పార్టీని వీడాలని నిర్ణయం తీసుకున్నారని ఓ వర్గం ఆరోపిస్తోంది.

# మోహినీ అలంకారంలో శ్రీ వేంకటేశ్వరస్వామి




**తిరుమల, మార్చి2 (నినాదం న్యూస్) :** శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం స్వామి వారు మోహిని అలంకరణలో నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాలు కోలాటాలు, చెక్కభజన, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఐదో రోజు ఉదయం సకల లోక కల్యాణ కారకుడు అయిన శ్రీ వేంకటేశ్వరుడు దివ్య మోహినీ రూపంలో ఉత్సవమూర్తియై, తిరుచ్చిపై చిన్ని కృష్ణుడు భక్తులను తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. ఆ దివ్య మోహినీ మాయాశక్తికి వశమైన జగత్తు వాహ్య వాహక భేదాన్ని గుర్తుంచుకోలేకపోయింది. కనుక శ్రీవారు జగన్మోహిని యై పల్లకీలో కూర్చొని ఉంటారు. ఈనాటి శ్రీవారి మోహినీ అవతారం భౌతికంగా జగన్మోహకత్వాన్నీ, ఆధ్యాత్మికంగా మాయాతీత శుద్ధ సత్త్వస్వరూప సాక్షాత్కారాన్ని ఏక సమయంలోనే సిద్ధింపజేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు ఉన్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఓట్ల కౌంటింగ్ రేపే



**ఉభయ గోదావరి, మార్చి2 (నినాదం న్యూస్) :** ఏపీలో గత నెల 27న జరిగిన ఎమ్మెల్సీ స్థానాల కౌంటింగ్ రేపు జరగనుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు జిల్లాలోని రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు, ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. గుంటూరులోని ఏసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఇన్‌ఛార్జ్ లు, పర్యవేక్షణ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఓట్ల లెక్కింపునకు 28 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. అదేవిధంగా ఉమ్మడిగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరగనుంది. అధికారులు అక్కడ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపు కోసం 28 టేబుళ్లను ఏర్పాటుచేయగా, 17 రౌండ్లలో లెక్కింపు జరగనుంది. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆంధ్ర యూనివర్సిటీలోని ట్రిపుల్-ఈ బిల్డింగ్‌లో జరగనుంది. ఈ మూడు ఫలితాలు తేలడానికి దాదాపు సుమారు 12 గంటల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు, సాధారణ ఓట్ల లెక్కింపునకు చాలా తేడా ఉంటుంది. ఓటర్లు ప్రాధాన్యత క్రమంలో ఓటు వేశారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థికి మొత్తం చెల్లుబాటు అయిన ఓట్లలో సగానికంటే ఎక్కువ వస్తే అతనిని విజేతగా ప్రకటిస్తారు. అదెలాగంటే మొత్తం చెల్లుబాటు అయిన ఓట్లు లక్ష అనుకుందాం.. వాటిలో గెలిచిన వారికి 50వేల ఒక ఓటు రావాలి. అంటే సగం కంటే ఒక్కటి ఎక్కువ అన్నమాట. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థి ఈ మార్క్?ను చేరుకోకపోతే ఎలిమినేషన్? ప్రక్రియ అవలంబిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల సంఖ్యను బట్టి అభ్యర్థుల ఆరోహణ క్రమంలో జాబితాను సిద్ధం చేస్తారు. ఈ జాబితాలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను గుర్తించి వరుసగా ఎలిమినేట చేస్తారు. జాబితాలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరో ఒకరు గెలుపు మార్కును చేరుకునే వరకు ఈ ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. ఈసారి భారీ సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలిచిన నేపథ్యంలో లెక్కింపునకు ఎంత సమయం పడుతుందో చూడాలి.

# మహిళలకు సీఎం శుభవార్త



**అమరావతి, మార్చి2 (నినాదం న్యూస్):** మహిళలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరో శుభవార్త అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఈనెల 8వ తేదీ నుంచి కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. 90 రోజుల పాటు 1,02,832 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వబోతున్నారు. ఈ శిక్షణ కేంద్రాలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. బడ్జెట్‌లో తల్లికి వందనం పథకం విషయంలో కూడా ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా.. ప్రతీ కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికీ సంవత్సరానికి రూ.15,000 చొప్పున ఇస్తాం అని చెప్పింది. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులందరికీ నగదు ఇస్తాం అని స్పష్టం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది. ఈ మేరకు మే నెలలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఈ నగదును జమ చేయనున్నారు.

# శ్రీశైలంలో నకిలీ టికెట్ల కలకలం



**నంద్యాల, మార్చి2 (నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా ఆలయాలు అభివృద్ధి చెందడం, రవాణా సౌకర్యాలు మెరుగుపడడంతో దేవాలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వందల, వేల కిలోమీటర్లు నుంచి వస్తున్నారు. తిరుమల, శ్రీశైలం వంటి ఆలయాలకు ప్రతి రోజూ లక్షల మంది భక్తులు విచ్చేస్తున్నారు. ఇక, పండగలు, బ్రహ్మోత్సవాలు వంటి ప్రత్యేకమైన రోజుల్లో ఇసుక వేస్తే రాలనంత జనం కనిపిస్తుంటారు. తమ ఇష్ట దైవాలను దర్శించుకుని మ్రొక్కులు చెల్లించుకోవాలని ఆశ పడుతుంటారు. అయితే భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న కేటుగాళ్లు కొన్నేళ్లుగా రెచ్చిపోతున్నారు. ఆలయాల సిబ్బంది రూపంలోనో లేదా స్థానికంగా ఉంటూనో భక్తులను మోసం చేయడమే పనిగా పెట్టుకుంటున్నారు. సిండికేట్‌గా ఏర్పడి అదే పనిగా డబ్బులు దండుకుంటున్నారు. ముఖ్యంగా దర్శన టికెట్లకు సంబంధించిన మోసాలు ఇటీవల కాలంలో ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. ఇష్ట దైవాలను దర్శించుకునేందుకు వచ్చిన వారి నెత్తిపై శఠగోపం పెడుతున్నారు కేటుగాళ్లు. నకిలీ టికెట్లు అంటగడుతూ నిలువునా దోచేస్తున్నారు. నకిలీ టికెట్లతో వెళ్లిన వారికి ఆలయాల సిబ్బంది చెప్పే మాటలు షాక్ ఇస్తున్నాయి. వందల వేలు పోసి టికెట్లు కొంటే అవి నకిలీ అని తేలడంతో లబోదిబోమంటున్నారు.తాజాగా అలాంటి ఘటనే శ్రీశైలం దేవస్థానంలో చోటు చేసుకుంది. ఫిబ్రవరి 14న శ్రీశైలం మల్లన్న దర్శనానికి కొంతమంది భక్తులు వచ్చారు. దర్శనం టికెట్లు ఇస్తామని చెప్పిన ఇద్దరు వ్యక్తులు వేల రూపాయలు కాజేసి వారికి నకిలీ టికెట్లు అంటగట్టారు. వాటిని తీసుకుని సదరు భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. తమ వంతు వచ్చే సరికే స్కానింగ్ సెంటర్ వద్ద టికెట్లు ఇచ్చి లోపలికి వెళ్లె ప్రయత్నం చేశారు. అయితే టికెట్లు స్కానింగ్ కాకపోవడంతో వారిని సిబ్బంది నిలువరించారు. వాటిని ఫేక్ టికెట్స్‌గా తేల్చారు. దీంతో భక్తులు, దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, దర్యాప్తు చేపట్టిన ఒకటో పట్టణ పోలీసులు నిందితులను గుర్తించారు. వెంటనే అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# నడిరోడ్డుపై ఘోరం : నలుగురు దుర్మరణం

**అనంతపురం, మార్చి2 (నినాదం న్యూస్) :** అనంతపురంలో ఘోరం జరిగింది. నడిరోడ్డుపై నలుగురు దుర్మరణం చెందారు. కూడేరు మండలం కమ్మూరు దగ్గర ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో 3 నెలల చిన్నారి సహా ముగ్గురు మహిళలు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి అతి వేగమే కారణమని గుర్తించారు. ప్రమాదానికి గురైన ఆటోను, కారును క్రేన్ సాయంతో రోడ్డు పక్కకు తీశారు. మృతుల మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రికి వద్దకు చేరుకున్న బంధువులు శోక సంద్రంలో మునిపోయారు. ఈ విషయంలో వారి స్వగ్రామంలో తెలియడంతో స్థానికులు సైతం కంటతడిపెట్టుకున్నారు. మృతులకు సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ ఘటనతో వాహనదారులకు పోలీసులు కీలక సూచనలు చేశారు. రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్టు పెట్టుకోవాలని, కచ్చితంగా నిబంధనలు పాటించాలని చెప్పారు. డ్రైవర్లు డ్రంక్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తీప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. అతివేగం అసలు వద్దని.. రోడ్డు ప్రమాదాలకు గురి కావొద్దని పోలీసులు సూచించారు.

# నడిరోడ్డుపై ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం

**- భయంతో పరుగులు తీసిన జనం**



**కోనసీమ మార్చి2 (నినాదం న్యూస్) :** కొత్తగా కొనుగోలు చేసిన ఎలక్ట్రిక్ బైక్ అందరూ చూస్తుండగా దగ్ధం అయింది. పార్క్ చేసిన పది నిమిషాల్లో అగ్నికి ఆహుతైంది. బైక్ నుంచి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో జనం పరుగులు పెట్టారు. ఈ ఘటన అంబేద్కర్ జిల్లా కోనసీమ జిల్లా రావులపాలెంలో జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు పరిధి నిక్కపూడికి చెందిన సత్తి పెద్దిరెడ్డి కొద్దిరోజుల క్రితం ఎలక్ట్రిక్ బైక్ కొనుగోలు చేశారు. నిక్కపూడి నుంచి బైక్‌పై రావులపాలెం వెళ్లారు. అక్కడ రోడ్డు పక్కన పార్క్ చేశారు. అయితే పార్క్ చేసిన పది నిమిషాలకే బైక్ తగలబడింది. అందరూ చూస్తుండగా కాలి బూడిదైంది. దీంతో పెద్దిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై బండిపెడితే దానికదే అంటుకుపోయిందని తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరారు. కాలుష్యం నివారణ కోసం ఎలక్ట్రిక్ బైక్ కొనుగోలు చేస్తే ఇలా తెచ్చేమో లేదో అలా తగలబడిపోయిందని పెద్దిరెడ్డి వాపోయారు.

# ప్రభుత్వ ఉద్యోగులే అన్ని పనులు చేయలేరు

- నాణ్యమైన విద్య అందించకుంటే ద్రోహం చేసినట్టే
- విశ్రాంత ఐఏఎస్ లక్ష్మీనారాయణ

**అనంతపురం సెంట్రల్,మార్చి2 (నినాదం న్యూస్) :** ప్రస్తుత ఇంజనీర్లు తమలాగా మట్టిలో పుట్టి, మట్టినుంచి రాలేదని, సంపన్న కుటుంబాల నుంచి వచ్చారని, అందుకే రిస్క్ చేసేందుకు ముందుకు రారని రాష్ట్ర సాగునీటి విభాగం సలహాదారు కన్నయ్య నాయుడు అన్నారు. అనంతపురం నగరంలోని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీ 17వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఫౌండర్ డైరెక్టర్, విశ్రాంత ఐఏఎస్ లక్ష్మీనారాయణ, అనంతపురం జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వ ఉద్యోగులే అన్ని పనులు చేయలేరని, గ్రామాలలో రైతులు సంఘటితమై, ప్రభుత్వం ఇచ్చే నిధులతో కాలువలను బాగుచేసుకోవాలని కన్నయ్యనాయుడు సూచించారు. ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్యనందించాలని లక్ష్మీనారాయణ సూచించారు. విద్యకు ఎంత ఖర్చు పెడుతున్నామన్నది ముఖ్యం కాదని, ఏ విధంగా ఖర్చుచేస్తున్నామనేది ముఖ్యమని అన్నారు. గురువులను గౌరవించడం, ప్రజాస్వామ్య నిర్మాణంపై తరగతి గదిలో చర్చించాలని కోరారు. విద్యలో రాశి కాదని, వాసి కూడా ముఖ్యమేనని పేర్కొన్నారు. విద్యార్థులకు డిగ్రీ ఇచ్చి పంపడం కాదని, నైపుణ్యం పెంచి పంపాలని.. లేకుంటే ద్రోహం చేసినవారవుతారని స్పష్టంచేశారు.

## ఘనంగా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి



**ఖమ్మం, మార్చి 02(నినాదం న్యూస్):** ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషన్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీలు మాట్లాడుతూ.. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదవికే వన్నె తెచ్చిన, ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు.సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి,ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగ మహిళలకు వివిధ రంగాల్లో..

# శిక్షణ సదుపాయం

- జిల్లా మహిళా ప్రాంగణ అధికారి వేల్పుల విజేత



**ఖమ్మం, మార్చి 02(నినాదం న్యూస్):** జిల్లాలో ఉన్న నిరుద్యోగ మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి కోసం శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళా ప్రాంగణ అధికారి వేల్పుల విజేత తెలిపారు.స్థానిక జిల్లా మహిళా ప్రాంగణం, ఖమ్మం నందు నిరుపేద కుటుంబాలకు చెందిన యువతకు పలు రంగాలలో సమర్థవంతంగా శిక్షణను అందించాలని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలకు ఉచిత భోజన మరియు వసతి సదుపాయలతో ది.15.03.2025 నుండి దిగువ తెలుపబడిన కోర్స్ నందు శిక్షణ తరగతులు ప్రారంబించడం జరుగుతున్నది.కావున, ఈ క్రింద తెలిపిన కోర్సులు ప్రాంరంబించుటకుగాను ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రారంభంకానున్న శిక్షణలు మరియు **అర్హతల వివరములు**

1. టైలరింగ్ - 2 నెలలు - 8వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
2. కంప్యూటర్ (DCA/PGDCA) -2 నెలలు-10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
3. కంప్యూటర్ (TALLY ACCOUNTING) - డిగ్రీ / PGDCA - 2 నెలలు
4. స్పోకెన్ ఇంగ్లీష్ -2 నెలలు -10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
5. మహిళా కార్ డ్రైవింగ్ -2 నెలలు -10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
6. మహిళా ఆటో డ్రైవింగ్-2 నెలలు -10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
7. బ్యూటీషియన్-2 నెలలు-10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
8. మగ్గం వర్క్-2 నెలలు -10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన

కావున పైన తెలిపిన శిక్షణలు పొందుటకు ఆసక్తిగల మహిళలు వెంటనే జిల్లా మహిళా ప్రాంగణం, ఖమ్మం నందు ది. 10.03.2025 లోపు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా జిల్లా మహిళా ప్రాంగణం అధికారిణి శ్రీమతి. వేల్పుల. విజేత గారు తెలియజేసినారు. ఇట్టి ధరఖాస్తులు చేసుకునేవారు వారి యొక్క ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ మరియు విద్యార్హత సర్టిఫికెట్ కాపీలను వారి యొక్క ధరఖాస్తులకు జతపరచవలెను. ఇతర వివిరాలకు నేరుగా జిల్లా మహిళా ప్రాంగణం, ఖమ్మం ఆఫీస్ నందు సంప్రదించగలరు. :డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న మహిళా గ్రూపు సభ్యులకి ప్రత్యేక ప్రాధాన్యత మరియు రాయితీ తో కూడిన లోన్లు కూడా ఇప్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు ఉప రాష్ట్రపతికి స్వాగతం



**ఖమ్మం, మార్చి 02(నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో ఆదివారం మధ్యాహ్నం ఘన స్వాగతం పలికారు.సంగారెడ్డి జిల్లా కందిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు గాను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తన ధర్మపత్ని డాక్టర్ సుధేష్ ధనఖర్ తో కలిసి ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి వారికి హృదయపూర్వక స్వాగతం చెప్పారు.

## ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వేణురాజ్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్) :** ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరదబట్టు వేణు రాజ్ నియామయ్యారు. ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న వేణురాజ్ రాష్ట్ర కమిటీలో నియామకమైన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణు రాజ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ గత 7 సంవత్సరాలుగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా అనేక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన నా కష్టాన్ని గుర్తించి ఈరోజు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ లు మహమ్మద్ ఫహద్ , ప్రతీక్ సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి, అలాగే నా నియామకానికి కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన జిల్లా ప్రధాన కార్యదర్శిలలో నాకు మొదటి ప్రాధాన్యత కల్పించడంతో నా మీద మరింత బాధ్యత పెరిగిందని జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎలాగైతే విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేశానో, అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా శక్తివంచన లేకుండా అహర్నిశలు విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అలాగే నా ఈ ప్రయాణంలో నాకు సంపూర్ణ మద్దతు తెలిపి నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు , నాతోటి జిల్లా కమిటీ ఎన్ ఎస్ యు ఐ సభ్యులకు,నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దమ్మపేట, మార్చి 2(నినాదం న్యూస్):** మండల పరిధిలోని మందలపల్లి, గట్టుగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నూతన 33కేవీ మందలపల్లి, గట్టుగూడెం ఏర్పాటు నిమ్మితం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

## ప్రతిఒక్కరూ దివ్యకారుణ్య తత్వాన్ని

# పెంపొందించుకోవాలి







- కర్నూలు బిషప్ గోరంట్ల జ్యానేష్
- లోక రక్షకుని బోధనలు నవవసంతాన్ని నింపుతాయి
- ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్
- కరుణగిరి పుణ్యక్షేత్ర వేడుకల్లో ఇద్దరు బిషప్‌ల ఆధ్యాత్మిక ప్రసంగాలు
- ముగింపు వేడుకలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా హాజరైన భక్తజన సందోహం

**ఖమ్మం, మార్చి02(నినాదం న్యూస్):** సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్య కారుణ్య తత్వాన్ని పెంపొందించుకోవాలని కర్నూలు బిషప్ జ్యానేష్ పిలుపునిచ్చారు. ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సారధ్యంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవర ప్రసాద్ రాజు పర్యవేక్షణలో ఆదివారం కరుణగిరి ప్రాంగణంలో కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవముల ముగింపు వేడుకలకు కర్నూలు బిషప్ జ్యానేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా కర్నూలు బిషప్ జ్యానేష్ తమ సందేశంలో సమాజంలో మనుషులంతా తమ తోటి వారి పట్ల కరుణ, శాంతితో మెలగాలని కోరారు. ఏసుప్రభు చూపిన మార్గం ప్రతి ఒక్కరిని విశిష్ట మానవులుగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. ఏసుప్రభు ఎన్నెన్నో శ్రమలను అనుభవించి లోకంలో సన్మార్గం వెల్లివిరియడానికి అహర్నిశలు నిర్వహించిన కృషి ఫలితంగా సజ్జన మనస్తత్వం పెరిగిందని తెలిపారు. ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ లోక రక్షకుని బోధనలు నవవసంతాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవనగమనంలో కరుణామయుని అచంచల కారుణ్యతత్వం ఉన్నత స్థితిలో నిలుపుతుందని తెలిపారు. కారుణ్య నాధుని ప్రాంగణంలో పుణ్యక్షేత్ర ఉత్సవాల్లో విశ్వాసం, ఆధ్యాత్మికత వెల్లి విరిసిందని అన్నారు. కరుణగిరి వేడుకల్లో నాలుగు రోజులుగా వేలాది మంది భక్తులు పుణ్యక్షేత్రం పట్ల తమ అచంచల విశ్వాసానికి ప్రతిబింబించారని వివరించారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవరప్రసాద్ రాజు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కరుణగిరి ఉత్సవాలకు మహోన్నతమైన స్థానం ఉందని,ఈ వేడుకల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం కరుణగిరి క్షేత్ర మహత్యాన్ని తెలియజేస్తుందన్నారు. పండుగ సమిష్టి దివ్య బలి పూజ అనంతరం కర్నూలు బిషప్ జ్యానేష్ ను ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవరప్రసాద్ రాజు, విజె శౌరి, ప్రొక్రాటర్ సూరేపల్లి ఐజాక్, చాన్సలర్ జర్నీస్ , మత గురువులు గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కరుణగిరి ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు ఆదివారంతో ముగిశాయి. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. పురుషులకు, మహిళలకు నిర్వహించిన కోలాట పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

# శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

- పదేళ్లుగా మూఢనమ్మకాలు పెరిగాయి
- వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు పనిచేయాలి
- జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెవిల్ కాంతారావు



**ఖమ్మం, మార్చి 02(నినాదం న్యూస్):** సమాజంలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగేందుకు జెవివి కార్యకర్తలు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెవిల్ కాంతారావు పేర్కొన్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాల వల్ల మనిషిలో అభద్రతా భావంపెరిగిందని, దీంతో మూఢనమ్మకాల వైపు పయనిస్తున్నాడని అన్నారు. అందుకే మూఢనమ్మకాల నిర్మూలనకు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్‌లో సదస్సు జరిగింది. జిల్లా అధ్యక్షులు వి.మోహన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కెవిల్ కాంతారావు మాట్లాడుతూ పదేళ్లుగా మతోన్మాద శక్తులు మూఢనమ్మకాలను పెంచుతున్నాయన్నారు. సాక్షాత్తూ పాలకులే వీటిని పెంచే పనిలో ఉండడం విచారకరమన్నారు. చెప్పింది రుజువు చేసేది సైన్స్ మాత్రమేనన్నారు. మనిషి మనుగడకు, అభివృద్ధికి సైన్స్ దోహదం చేస్తుందన్నారు.ప్రశ్నించే తత్వాన్ని సైన్స్ నేర్పు తుందన్నారు. అందుకే అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు జెవివి చేస్తున్నకృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో జెవివి పాత్ర పెరిగిందని, కొత్తకార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో జనవిజ్ఞానవేదిక చేసిన కార్యక్రమం గురించి వివరించారు.జెవివి పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కట్టా సత్యప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంపెరిగేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తొలుత జెవివి మొదటి కన్వీనర్ వాసిరెడ్డి మల్లిఖార్జున్‌రావు జెండావిష్కరణ గావించారు. అనంతరం ప్రారంభమైన సభ వంజాకు లక్ష్మీనారాయణ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభలో జెవివి నాయకులు ప్రతాప్, పొత్తూరి సీతారామారావు, దేవేంద్ర, మధు తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈ సభలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, మచ్చా సూర్యనారాయణ, వంజాకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివన్నారాయణ,సమత కన్వీనర్ కె.రాములమ్మ, జెవివి ప్రారంభ సభ్యులు ఝాన్సీ కుమారి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల క్రీడలను ప్రారంభించిన ఏలూరి





**ఖమ్మం, మార్చి 02(నినాదం న్యూస్):** మహిళా ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని తెలంగాణ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా ఈరోజు స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో మహిళలకు క్రీడలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ ది గేజిటర్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నెలలు గడుస్తున్నా తెరుచుకోని పల్లె దవాఖాన



- గ్రామీణ ప్రజలకు అందని వైద్యం
- ప్రతిరోజు తాళం వేసి దర్శనం
- నిరుపయోగంలో అధ్వానంగా మారిన పల్లె దవాఖాన
- పట్టించుకోని వైద్యాధికారులు

**దమ్మపేట, మార్చి 2,(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా లక్షల రూపాయలు వెచ్చించి మండల వ్యాప్తంగా పలుచోట్ల గ్రామాల్లో దవాఖానాలు నిర్మించింది. కానీ గ్రామీణ ప్రజలకు వైద్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు గాలికి వదిలేశారు. మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన గత 3-4 నెలలు నుండి తాళ్ళం వేసి దర్శనమిస్తోంది. జ్వరాలు, ఇతర నొప్పులకు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం అందక చాలా ఇబ్బందులు పడాల్సివస్తుంది. దింతో వైద్యం కోసం మండల కేంద్రంలోని పి హెచ్ సి కి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. లక్షలు వెచ్చించి పల్లె దవాఖాన నిర్మించిన ఉపయోగం లేకపోవడం గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతం కావడంతో పట్టించుకునే వారే కరువైయారు. పల్లె దవాఖానాలు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు రోగులకు వైద్యం అందించాలి. ప్రతిరోజు దవాఖానలో ఏఎన్ఎం లతో పాటు రోగులకు చికిత్స అందించేందుకు వైద్యాధికారి హోదాలో మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (డాక్టర్) ఉండాలి కానీ నెలలు కొద్ది తాళం వేసి ఉండటం గమనార్హం. అంతే కాకుండా దవాఖాన ఆవరణంలో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తూ అధ్వానంగా మారింది. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో పల్లె దవాఖానాలు నిర్మిస్తే వాటిని తాళం తీసే దిక్కు కూడా లేకుండా పోయిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లె దవాఖానాలలో వైద్యులు సక్రమంగా హాజరవుతున్నారా లేదా, ప్రజలకు వైద్యం అందుతుందా లేదా అని పర్యవేక్షించాల్సిన అధికారులు తనిఖీలు చేపట్టడంలో విఫలమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లె దవాఖానాలు ప్రతిరోజు తెరచి రోగులకు, గర్భిణీలకు, బాలింతలకు వైద్య సేవలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గురుకుల విద్యాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**వైరా, మార్చి 02 (నినాదం న్యూస్):** తెలంగాణ గురుకుల విద్యాలయంలో శనివారం అర్ధరాత్రి వరకు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ వేడుకలకు కె తాతారావు ఏ. జి. ఓ. హైదరాబాదు మరియు వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు వైరా ఎంఈఓ వెంకటేశ్వరావు హాజరైనారు. తాతారావు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలకు ఏవిధంగా సలహాలు కావాలో సూచనలు చేశారు విద్యార్థులను సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ప్రిన్సిపాల్ రమ మరియు స్టాపు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మతల్లి





- నీలం మధు ముదిరాజ్
- ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం మధు

**జిన్నారం/ పటాన్చెరు మార్చి 2 (నినాదం న్యూస్):** సకల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

ఆదివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు, నిర్వాహకులు నీలంకు ఘన స్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... ఆలయాల నిర్మాణంతో పాటు వార్షికోత్సవాలు నిర్వహించడం వల్ల గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల్ ప్రజాపరిషత్ అధ్యక్షులు, దుండిగల్ మున్సిపాలిటీ సంఘం ప్రెసిడెంట్ చిన్నంగి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ రవికుమార్, తలారి వెంకటేశ్, మహేష్, ఉప్పరి కృష్ణ,యాదగిరి, ఎంపీ మాణిక్యరావు, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, బాబ్లు, ప్రవీణ్, ఉత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో.. ఘనంగా ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్స్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్) :** ఆర్మూర్ పట్టణం లోని నారాయణ పాఠశాలలో ఫేరవల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు చేశారని, పదవతరగతి విద్యార్థులకు తమ మనసులోని భావాలను వ్యక్తపరిచారని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పదవ తరగతి విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జీఎం గోపాల్ రెడ్డి,డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం శివాజీలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ నరేష్, అజీమా, కల్పనా, ఏవో నవీన్, డిన్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





**చేవెళ్ల, మార్చి 02 (నినాదం న్యూస్):** ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని మద్దూరు గ్రామ రెవెన్యూ పరిధిలో దాదాపు రెండు గంటల 30 నిమిషాల సమయంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనగా ఈ ఘటనలో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మల్లాపూర్ తాండ కు చెందిన మెగావత్ నైందు తండ్రి మోహన్ వయసు 35 సంవత్సరాలు కులము ఎస్టి అతను వృత్తి డ్రైవింగ్ చేసుకుంటూ జీవనకొనసాగించేవాడు. ఆదివారం దాదాపు రెండు గంటల 2 :30 నిమిషాల సమయం లో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో మెగావత్ నైందు అక్కడికక్కడే మృతి చెందాగా, మరొక వ్యక్తి షాబాద్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ తండ్రి కృష్ణయ్య వయసు 30 సంవత్సరాలు కులము బి సి డి వృత్తి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు.ఈ ఘటనలో రంజిత్ కుమార్, అతనికి 3 సంవత్సరాల కుమారుడు తీవ్ర గాయాల పాలయ్యారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.మెరుగైన చికిత్స కోసం శంషాబాద్ లోని లింక్స్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నవని పోలీసులు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, మార్చి 2 (నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్‌లోని వివిధ మండలాలలో జరిగిన జరిగిన వివాహాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం హాజరై వదూవరులను ఆశీర్వదించదించడం జరిగింది. నల్లబెల్లి మండలం మామిండ్ల వీరయ్య పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యారా రవి అనురాధ దంపతుల కూతురు సుచిత్ర ,ప్రశాంత్ వివాహ వేడుకలకు,రంగాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపర్తి సునీత సంపత్ గార్ల కూతురి వివాహం సుమాంగళి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించడం జరిగింది. అలాగే పంతులు పల్లి గ్రామం లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏడాకుల కవిత -రాజిరెడ్డి దంపతులకు చెందిన నూతన గృహప్రవేశం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది హాజరైనారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచులు,ఉప సర్పంచ్,గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కాకుల విశాలకు గౌరవ డాక్టరేట్

**నర్సంపేట, మార్చి 2(నినాదం న్యూస్):**



వరంగల్ నగరానికి చెందిన బాటనీ అధ్యాంకురాలు లక్కాకుల విశాలకు కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించినట్లు ఆమె ఆదివారం ఒక స్వీయ ప్రకటనలో తెలిపారు. న్యూఢిల్లీ మయూర్ విహార్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు విశాలకు గౌరవ డాక్టరేట్ ప్రతిని అందించారు. విశాల గత 12 సంవత్సరాలుగా పలు గురుకుల జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకురాలుగా బాటనీ బోధించారు. విశాల వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైసేషనల్ ఆర్గనై సింగ్ సెక్రటరీగా పలు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించగా సేవలను గుర్తించిన కేంబ్రిడ్జి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు.సంస్థ చైర్మన్ డాక్టర్ రామానుజ స్వామి,అధ్యాపకులు,సంస్థ ప్రతినిధులు, బంధువులు, శ్రేయోభిలాషులు విశాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మార్చి 2(నినాదం న్యూస్):**
ఖానాపురం మండలం మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి రవీందర్ రావు - సావిత్రి దంపతులకుమార్తె సాయి రసజ్ఞ - అఖిల్ దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాద వరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ,మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణరావు తదితరులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఒడిసిమ్స్ ఛైర్మెన్లగులోతు రామస్వామి నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు,నియోజకవర్గ నాయకులు,సర్పంచులు ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకి నష్టపరిహారం చెల్లించాలి

### -బిఎస్పీ మండల అధ్యక్షుడు గణేష్ చారి

**వెంకటాపురం(నూగూరు), మార్చి 02,నినాదం న్యూస్:**



మండల పరిధి లోని బర్లగూడెం పరిసరాప్రాంతాల్లో హైటెక్ సిన్జెండా బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను ఆదివారం నాడు బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి ఆధ్వ ర్యంలో భధిత రైతులను కలిసి వారి పంటను పరిశీలించారు రైతులు వారి బాధలను బీఎస్పీ మండల కమిటీకి నాయకులకు తెలియజేశారు.15 రోజుల నుండి రైతులు నష్టపోయామని తమ గోడు ను కలెక్టర్ కు వివరించిన ఫలితం లేకపోయిందని కనీసం ఏ అధికారి వచ్చి పంటలను చూసి వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరంకు టన్ను దిగుబడి కూడా రాలేదని రైతు పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతుందని వాపోయారు. ఈ సందర్భంగా గణేష్ చారి మాట్లాడుతూ..రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నారా లేరా అని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగారు రైతుల గోడు తెలవట్లేదని రైతుల పక్షాన ప్రతిపక్షం కూడా మాట్లాడట్లేదని వాపోయారు. అధికార ప్రతిపక్షం పూర్తిగా హైటెక్ సిజెంటా కంపెనీలకు మద్దతిస్తున్నారని రైతులకు మాత్రం బిఎస్పి పార్టీ అండగా ఉంటుందని అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఎకరానికి రెండు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషికి రక్షణ పొందే హక్కు ప్రాథమిక హక్కుల్లో ఒక భాగం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోసం చేసిన సింజంట హైటెక్ మొక్కజొన్న కంపెనీ నుండి రక్షణ కల్పించే బాధ్యత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలదేనని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం నష్టపోయిన మొక్కజొన్న రైతుల దగ్గర ప్రామేసర్ నోటిమీద సంతకం చేయించుకుంటున్నారని, ఈ కంపెనీలను తన్ని తరిమేసే రోజు దగ్గరపడిందని హెచ్చరించారు. వందమందికి పైగా రైతులు ఒక పంచాయతీలో నష్టపోయారని మండలంలో చూస్తే ఇంకా ఎంతమంది నష్టపోయి ఉంటారోనని ఆవేదన వ్యక్తం చేశారు. వందల కోట్లు కొల్లగొడుతున్న కంపెనీలకి మద్దతిస్తున్న అధికార ప్రతిపక్షానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్ బిఎస్పీ మండల నాయకులు వేల్పుల బాబురావు రైతులు పాల్గొన్నారు.

## భరత్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, మార్చి 2 (నినాదం న్యూస్):**



నర్సంపేట డివిజన్‌లోని నెక్కొండ మండల కేంద్రంలోనీ హై స్కూల్ సెంటర్లో భరత్ వెల్ నెస్ సెంటర్ (ఫిజియోథెరపీ) ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరు సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, ఏజీపీ బండి శివకుమార్, పోలిశెట్టి భాను ప్రకాష్ ఆవుల శ్రీనివాస్ నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్ర బోయిన శ్రీకాంత్ ,పట్టణ మైనారిటీ నాయకులు మహ్మద్ ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దత్తత గ్రామానికి డాక్టర్ వివేక్ హామీల వర్షం

- పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్
- లక్ష్మి నరసింహ సీతారామచంద్రస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు



**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 02 (నినాదం న్యూస్ ):** భారతదేశానికి గ్రామాలే పట్టు కొమ్మలని,గ్రామాల అభివృద్ధిని విస్మ రిస్తే అభివృద్ధిలో వెనుకబడుతాయని కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. ఎమ్మెల్యే దత్తత గ్రామానికి కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ హామీల వర్షం కురిపించారు... మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండేపూడి గ్రామంలో కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.లక్ష్మీ నరసింహ సీతారామచంద్ర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముదిరాజుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లిని దర్శించుకుని గుండెపూడి గ్రామాన్ని పుణ్యక్షేత్రంగా మారుస్తా నన్నారు. గతంలో భారీ వర్షాలు కురవడంతో రోడ్లు పాక్షికంగా దెబ్బతి న్నాయ న్నారు.గుండెపూడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి స్థాపించడానికి పూర్తి సహకారం అందిస్తానని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి డాక్టర్ వివేక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రకెక్కిన వీరుడు..తెల్లోడిమీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమర యోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగిన విషయం. కానీ తెల్లోడు మన దేశంపై కన్నేయడం కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని.. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడి స్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు,దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని అన్నారు..ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకటే శ్వర్లు,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు, కురవి మండల కోఆర్డినేటర్ శివవర్మ నాయక్,బయ్య సోమన్న, రవి,శంకర్,గ్రామ ఇన్చార్జి ప్రవీణ్, పాపిరెడ్డి,కోట వెంకటరెడ్డి మల్లారెడ్డి బాబు పులుసు మల్లేశం గ్రామస్తులు మిగతా నాయకులు పాల్గొన్నారు...

## ఘనంగా మాజీ స్పీకర్ జయంతి వేడుకలు



**భూపాలపల్లి మార్చి 2, (నినాదం న్యూస్):**
మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుద్దిళ్ళ శ్రీపాద రావు ప్రజా సేవకు అంకితమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు సేవలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషిని కొనియాడుతూ, సమాజంలో మార్పుకు తీసుకురావడానికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శ్రీపాదరావు జీవిత ఆశయాలను కొనసాగించేందుకు అందరం కృషి చేయాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, డీఎల్పిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూమి ఆక్రమణకు గురైంది పట్టించుకోండి సారూ



**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 02 (నినాదం న్యూస్ ):**
తండాలో కొందరు గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ భూములను ఆక్రమణ చేస్తూ పంచాయతీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భూ బాధితుడు లూనావత్ రెడ్డి అన్నారు... మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని లూనావత్ తండాలోని బాధితుడు రెడ్డి విలేకరులతో మాట్లాడారు.. సర్వేనెంబర్ 251/3/4 గల నా భూమి 30 గుంటలను లూనావత్ సుక్య నాయక్ అతని బంధువులు కబ్జా చేశారన్నారు.. గతంలో పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించిన సమస్యకు ఎలాంటి పరిష్కారం దొరకలేదన్నారు.దీనితో సివిల్ కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. సివిల్ కోర్టు వారు ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో 30 గుంటల భూమిని జెసిబి సహాయంతో చేదును చేస్తుంటే సుక్య నాయక్ బంధువులు అడ్డుపడ్డారన్నారు. వెంటనే మరిపెడ సిఐ రాజ్ కుమార్, ఎస్సై సతీష్ కు ఫిర్యాదు చేశామని అన్నారు.అలాగే తాసిల్దార్ సైదులు ను కలిసి భూమి గురించి వివరంగా చెప్పామని తెలిపారన్నారు. 1992 లో సంవత్సరం నుండి మా పేరుతో పహాణిలు,పాత పట్టా పాస్ బుక్, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కొత్త పట్టా పాస్ బుక్ కూడా ఉందన్నారు.రైతు బంధు,రైతు భరోసా పంట పెట్టుబడి డబ్బులు కూడా వస్తున్నాయన్నారు.సుక్య నాయక్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని కేవలం భయభ్రాంతులకు గురి చేస్తూ భూమిని ఆక్రమించుకునే పనుల్లో ఉన్నారన్నారు..కావున అధికారులు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లూనావత్ బిక్షం, ఉమాపతి, యాకుబ్,మురళీకృష్ణ, సంతోష్,యాకుబ్,సాయి కుమార్,భద్రు,నరేష్,రూప్ల నాయక్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

- రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం
- కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



**కోదాడ,మార్చి 2 (నినాదం న్యూస్):**
కోదాడ పట్టణంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కటకమ్మ గూడెం రోడ్డులో గల గ్రౌండ్లో కోదాడ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు.నేటి యువత చదువుతోపాటు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు క్రీడల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మొదటి బహుమతి దాత రాజేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు పంది తిరపయ్య, షేక్ మస్తాన్ నిర్వాహకులు లాజర్,భరత్, కోటేష్, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రఘు మృతి బాధాకరం





- రఘు కుటుంబానికి అండగా ఉంటాం
- రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ

**కోదాడ,మార్చి 2(నినాదం న్యూస్):**
జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలబడాలని, వారి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేయాలని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడి శాల రఘు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎం.ఎస్.పి, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గనుపుల మోషయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు, కర్ల విజయరావు , ధన మూర్తి, సాయి, కాంపాటి గోపి, మాదాసు రవి, తదితరులు పాల్గొన్నారు.

## హేమాచలానికి భక్తుల తాకిడి



**మంగపేట, మార్చి 02 (నినాదం న్యూస్):** మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో రెండు తెలుగు రాష్టాలలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హేమాచలానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేసిన లక్ష్మీనృసింహ స్వామి నామస్మరణతో హేమాచల క్షేత్రం మారు మ్రోగిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు ఆలయ సమీపంలోని దైత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖరశర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ తదితరులు పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి మహిమలను వివరించారు.

## ఘనంగా శ్రీపాద జయంతి



**మహాదేవపూర్ మార్చి 2, (నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభాపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, పిఏసిఎస్ లో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, పలిమేల మండలం బూరుగు గూడెంలో మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క ఆధ్వర్యంలో శ్రీపాదరావుకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు. శ్రీపాద చౌక్ వద్ద శ్రీపాదరావు విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి మండలంలో వేరువేరు చోట్ల జరిగిన ఈ కార్యక్రమాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, మాజీ ఎంపీపీ రాణి బాయి, యూత్ నాయకులు విలాస్ రావు, కటకం అశోక్, శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్, నయూమ్, కోట సమ్మయ్య, నాగరాజు, వామన్ రావు, గుడాల శ్రీనివాస్, హరీష్, మట్టి మల్లయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**భూపాలపల్లి మార్చి 2, (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒంటిప్ప తండ గ్రామానికి చెందిన అజ్మీరా రాము ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబానికి బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. రాము మృతి చెందిన విషయంతెలుసుకున్న ఒంటిప్ప తండ గ్రామంలోని ఉద్యోగులు, స్నేహితులు కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకొని విరాళంగా సేకరించిన రూ.27,500ల నగదును అందజేశారు. రాము చిన్న వయస్సులో మృతి చెందడం బాధాకరమని, అతనికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్న దృష్ట్యా పెద్ద దిక్కు కోల్పోయిన ఆ కుటుంబానికి బంజార సేవా సంఘం ఒంటిప్ప తండ ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని అందిచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజార సేవా సంఘం గౌరవ అధ్యక్షులు భూక్య కిషన్ నాయక్, అధ్యక్షులు భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మలాల్, హట్కర్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు భూక్య సాయిరాం, కార్యదర్శి బానోత్ ప్రవీణ్, ట్రెసరర్ భూక్య రాజు నాయక్, కార్యవర్గ సభ్యులు భూక్య జయపాల్, భూక్య రవీందర్, భూక్య శ్యామల్ సింగ్, మాలోత్ రమేష్, బానోత్ ప్రసాద్, దారావత్, రాజేష్, హాట్కర్ సాయి, బానోత్, రాజేష్, గుగులోత్ వినోద్, భూక్య బాబీ, భూక్య శ్యామల్ సింగ్, బానోత్ పృథ్వి, భూక్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ జహిరుద్దీన్ నిజాయితీ పట్ల పలువురి అభినందనలు

**చింతపల్లి, మార్చి 2 ( నినాదం న్యూస్):**



దేవరకొండ ఆర్టీసీ డిపో కండక్టర్ జహిరుద్దీన్ బస్సులో ఓ మహిళ ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును డిపోలో అందజేసి తన నిజాయితీ చాటుకోవడం పట్ల పలువురు అభి నందిం చారు. దేవరకొండ నుంచి హైదరాబాద్ వెళుతున్న మహిళా ప్రయాణికురాలు పెళ్లి బట్టల బ్యాగును శనివారం రాత్రి మర్చిపోయి దిగిపోయిందని కండక్టర్ గమనించి తిరిగి దేవరకొండకు తీసుకొచ్చి డిపోలో అందజేశారు. బాధిత మహిళా ప్రయాణికురాలు డిపోకు ఫోన్ ద్వారా బ్యాగు మర్చిపోయిన విషయం తెలియజేయడంతో డిపో అధికారులు విచారణ జరిపి ఆదివారం తిరిగి హైదరాబాద్ బస్సులో పంపించి అక్కడి కంట్రోలర్ ద్వారా మహిళా ప్రయాణికురాలికి అందజేశారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికురాలు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ ను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు అభినందించారు.

## స్వామిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్



**మహేశ్వరం, మార్చి 02 (నినాదం న్యూస్)**
భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ స్థానిక భక్తుల లావుడ్య గోపాల్ నాయక్, సభావాట్ రాములు నాయక్, రంగారెడ్డి జిల్లా జనసేన జనరల్ సెక్రెటరీ రూప్ సింగ్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర తిరుపతి యాదగిరిగుట్ట స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టుగా తెలంగాణ రాష్ట్ర భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. ఆలయ అభివద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యంపూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనంతరం స్థానిక భక్తులు వారి కి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలు వతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**మహేశ్వరం, మార్చి 2(నినాదం న్యూస్)**
కడ్తాల్ మండలంలోని పేదింటి ఆడబిడ్డలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తానున్నాననే భరోసానిస్తుంది. పేదింటి వివాహాలకు సొంతం మేనమామలు తోడుంటారో లేదో తెలియదు కానీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ మాత్రం మేనమామ లోటును భర్తీ చేస్తున్నారు. మండలంలో పెదింటి ఆడబిడ్డల వివాహం అయితే 21000 రూపాయల నగదు తో పాటు ఒక పట్టు చీరను మేనమామ కట్నం కింద కానుకగా ఇస్తున్నారు. ఆదివారం కడ్తాల్ గ్రామానికి చెందిన దేరంగుల ఎల్లమ్మ పాండు దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి హాజరై 21000 నగదు తో పాటు పట్టుచీరను అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయకులు యాదయ్య వెంకటేష్ పాండు రాజు జగన్ జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్‌కు రాచకొండ కమిషనరేట్ ఘన నివాళులు




**మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి02(నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు రాచకొండ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి అడ్మిన్ ఇందిర హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

## పేదల సంక్షేమానికి పెద్దపీట

- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి భీం భరత్



**చేవెళ్ల, మార్చి 02(నినాదం న్యూస్):** పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి హయంలో ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన రూ 4.24000)రూపాయలు నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల విలువ గల 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది సీఎంఆర్ఎఫ్ చెక్కులను చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి,మాజీ ఎంపిపి బంధయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి,కొండల్ యాదవ్,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల,రాష్ట్ర యువజన నాయకులు ప్రసాద్,శబరి నాథ్ రెడ్డి ,ఉపాధ్యక్షులు శివప్రసాద్, ప్రభాకర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మాజీ సర్పంచులు వడ్డె రాములు,పెంటయ్య, ఎంపిటిసిలు యాదయ్య,ఏక్బాల్,బిసి సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్,ఉప సర్పంచ్ సంగారెడ్డి,సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్, సంగమేష్, రాములు,ప్రసాద్, సాయి కుమార్,మహేందర్రెడ్డి,మల్లయ్య,ఆనందం, వెంకట్, బుజంగం,ఆర్జున్, పాండురంగ రెడ్డి,బందయ్య గౌడ్,తలారి రాజు,శ్యామ్, బాలరాజ్,శేఖర్,బందయ్య, వెంకటయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తిచేయండి

- కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



**అల్వాల్. మార్చి 2 (నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని పి వి ఎన్ కాలనీలోని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆఫీస్ కార్యాలయంలో హనుమాన్ నగర్ లో పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని బీ జె ఆర్ నగర్ లో పెండింగ్ రోడ్డు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బాబు కిషోర్,సయ్యద్ అక్తర్, కాలనీవాసులు నర్సింగ్ రావు, మాధవన్, అంజయ్య, ముత్యాలు, ఉమా,కుమార్,సత్యాప్రకష్, రామకృష్ణ,పాల్, అనసూయ, శ్యామల, మునమ్మ,లక్ష్మి,విజయ,భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి





- కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 2, (నినాదం న్యూస్):** భయాందోళనలను దూరం చేసుకుని ఒత్తిడిని అధిగమిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలో గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ శ్రద్ధ, ఏకాగ్రతను కలిగి పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. 22 సంవత్సరాలుగా నిర్విరామంగా విద్యార్థుల కోసం టెస్టును నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో ఇప్పటికే సిలబస్ పూర్తి కావడంతో రివిజన్ పై దృష్టి సారించాలని, గ్రాండ్ టెస్ట్ లపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఇలాంటి పోటీ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులు తమ స్థాయిని గుర్తించి, వార్షిక పరీక్షలకు మరింత సిద్ధం కావడానికి దోహదం చేస్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షల సమయంలో ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, మిత ఆహారాన్ని తీసుకోవాలని, యోగ, వ్యాయామం, ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు ప్రభుత్వ, మరో ముగ్గురు ప్రైవేటు విభాగాల్లోని విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

**రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలి**
**ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణపేట జిల్లా రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలవాలని ఎమ్మెల్యేచిట్టెం పర్ణికరెడ్డి కోరారు. పూసల్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ క్రమంలో జిల్లాలోనూ విద్యారంగంలో బాలికలదే పై చేయిగా ఉందని అన్నారు. టెన్త్ పరీక్షలతోపాటు భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించే విధంగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు సైతం బాలిక విద్యను ప్రోత్సహించాలని, అన్ని విషయాల్లోనూ అమ్మాయిలకు తోడ్పాటున అందించాలని కోరారు. ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం పాఠశాలల వారీగా టాపర్లకు బహుమతులు అందించారు.

**మానవతా విలువలు కలిగి ఉండాలి**
**విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి**

చదువుతో పాటు విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి అన్నారు. పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు నిర్వహించిన ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలకు సాంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తి, గౌరవం కలిగి ఉండాలన్నారు. సెల్ ఫోన్, టీవీలకు బానిసలు కాకుండా పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి ఓ మంచి గురువును కలిగి ఉండడం అన్నిటికంటే గొప్పనైన వరం అన్నారు. పరీక్షల సమయంలో మంచి ఆహారం, చక్కటి నిద్ర ఉండాలని, నిర్లక్ష్యం లేకుండా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. అంతకుముందు టెన్త్ విద్యార్థులకు వార్షిక పరీక్షలలో వ్యవహరించే విధానాలపై సూచనలు చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన బుక్ లెట్ విధానం, ఓఎంఆర్ షీట్ పై అవగాహన కల్పించారు. విషయాల వారీగా సీనియర్ సబ్జెక్ట్ టీచర్లు మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, నిర్వాహకులు షేర్ పారిజాత, కృష్ణారెడ్డి, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జున్ రెడ్డి, ఏపీవో సురేష్, ఎంఈఓ బాలకిష్టప్ప, డీఎస్ఓ భాను ప్రకాష్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, రఘురామేశ్వర్, రాజేష్ కుమార్, కేశవ్, కనకప్ప, సాక రవి, కృష్ణ, గోపాల్, భగవంతు రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు




- సామాన్యుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం
- నీలం మధు ముదిరాజ్
- డాక్టర్లను, నిర్వాహకులను సన్మానించిన నీలం

**జిన్నారం/పటాన్ చెరు మార్చి 2 (నినాదం న్యూస్):** పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో ఓ ప్రైవేట్ టీవీ ఛానల్ – మెడీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... గ్రామాలలో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం కాలుష్యం, రసాయనాలతో పంటల్ని పండించడం, కలుషిత ఆహారం తీసుకోవడం, శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం వలన అనేక వ్యాధుల బెడద పెరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని, దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చన్నారు. అయితే ప్రజలలో వ్యాధుల పట్ల అవగాహన లోపం తో పాటు పేదరికం వలన చాలా మంది వ్యాధి నిర్ధారణ పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. దీంతో వ్యాధులు ముదరడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు తప్పనిసరిన్నారు. వైద్య శిబిరాల్లో ఏర్పాటు చేసే రోగ నిర్ధారణ పరీక్షలతో వ్యాధిని తెలుసుని అందుకు తగిన చికిత్స చేస్తారని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనర్థం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ను ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన ప్రైవేట్ టీవీ ఛానల్– మెడిస్టార్ హాస్పిటల్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడి స్టార్ హాస్పిటల్ ఎండి కిరణ్, మేనేజింగ్ డైరెక్టర్ లత, డాక్టర్లు రాష్మిక, శివ మోహన్ రెడ్డి,సంతోష్, ప్రకాశ్,కాంగ్రెస్ నాయకులు పొట్టి నారాయణరెడ్డి, వి నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్ , వల్లేపు వెంకటేష్, సుంకరి బుజ్జి, గౌరీ శంకర్, అనిల్, శ్రీను,మెడికల్ క్యాంపు నిర్వాహకులు, డాక్టర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపునకు విశేష స్పందన



**చేవెళ్ల, మార్చి 02(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని అంతారం గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మేఘ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపునకు గ్రామంలో విశేష స్పందన లభించింది. అంతారం గ్రామ ప్రజలు ఆరోగ్య పరీక్షలనిర్వహించుకున్నారు. అవసరమైన వారికీ ఉచితంగా మందులు పంపిని చెశారు. ఈ క్యాంపుకు చేవెళ్ల మహిళా ఇన్స్పెక్టర్ శిరీష చీఫ్ గెస్ట్ గా హాజరై ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందాలన్న సదుద్దేశంతో యువ నాయకులు వెంకటేష్ బాబు మరియు గణపురం తరుణ్ ప్రత్యేక చొరవ తీసుకోని శిబిరానికి సహకరించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు

- ఉపకరణాల అందజేతకు ప్రత్యేక శిబిరాల ఏర్పాటు
- ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యు ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాలు

**చేవెళ్ళ, మార్చి 02(నినాదం న్యూస్):** వయోవృద్ధుల్లో, దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని చేవెళ్ల షాబాద్ మొయినాబాద్ శంకర్పల్లి 4 మండలాలలో వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, దివ్యాంగులకు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్స్, కృత్రిమ కాళ్లు పంపిణీ చెయ్యనున్నట్లు సిడిపిఓ హెక్సిప చెప్పారు. సిడిపిఓ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల మంగళవారం 4న ఉదయం 9గంటలకు “అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్ వికారాబాద్ రోడ్డు చేవెళ్ల”లో పంపిణీ పరికరాల ప్రోగ్రాం ఉందన్నారు. ప్రాజెక్టులోగల చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్పల్లి, నాలుగు మండలాలలోని వయోవృద్ధులు దివ్యాంగులు ప్రత్యేక శిబిరానికి హాజరుకావాలని కోరారు. అర్హులైన వారిని గుర్తించి వారికి అవసరమైన ఉపకరణాలను అందించనున్నామన్నారు. ఈ పత్రాలు ప్రతి లబ్దిదారులు తప్పనిసరిగా సమర్పించాలన్నారు.

1)వికలాంగ ధ్రువీకరణ పత్రం (కనీసం 40 శాంతం వికలాంగత తప్పనిసరి, అన్ని సహాయ పరికరాలు అనివార్యం).
2) ఆదాయ ధ్రువీకరణ పత్రం లబ్దిదారు లేదా వారి సంరక్షకుల మొత్తం సంవత్సరానికి ఆదాయం రూపాయలు 2,లక్షల 70 వేలు లేదా అంతకంటే తక్కువ ఉన్న పత్రం. ప్రభుత్వ అధికారి లేదా సర్పంచ్, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ, లేదా బిపిఎల్ రేషన్ కార్డు లేదా వికలాంగ పింఛన్ ధ్రువీకరణ పత్రం ద్వారా జారీ చేయబడినది.
3) లబ్దిదారుని యొక్క ఆధార్ కార్డు.
4) యుడిఐడి (యూనిక్ డిసబిలిటీ ఐడెంటి) కార్డు. తప్పనిసరిగా తేవాలన్నారు.

## గౌతమ్‌నగర్ డివిజన్లో.. విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలి

- కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



**అల్వాల్, మార్చి 2 (నినాదం న్యూస్):** వేసవికాలంలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో కరెంటు కోతలు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాను అందించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ విద్యుత్ అధికారులను కోరారు. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గౌతమ్ నగర్‌లో గల విద్యుత్ కార్యాలయంలో ఏ డి ఈ చంద్రశేఖర్, మరియు ఏఈ కిరణ్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్లో ఎత్తు తక్కువగా ఉండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఎత్తు పెంచి చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఇందిరా నెహ్రూ నగర్‌లో సర్వీస్ వైరులను మరమ్మతులు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, నర్సింగ్ రావు, బైరు అనిల్, నందు తదితరులు ఉన్నారు

## దోమలు బాబోయ్... దోమలు

- సాయంత్రం ఆరు బయట నిలబడడానికి జంకుతున్న ప్రజలు
- దోమలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- దోమలకు ఆవాసంగా డ్రైనేజీ కాలువలు
- ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్య ధోరణిలో అధికారులు



**సుల్తానాబాద్, మార్చి 02 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో దడపుట్టిస్తు న్నాయి.పగలు,రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర విహారం చేస్తూ ప్రజలనుకుడుతున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుండి తప్పించుకోలేకపోతున్నారు. దీంతో జనం సాయంత్రం అయ్యిందంటే చాలు మున్సిపల్ కార్యాలయం ముందు నిలబడడానికి జంకుతున్నారు. ఇంత జరుగుతున్న పాలకవర్గాలు లేక దోమలని వారణపై మాట్లాడే వారు కరువయ్యారు. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రతి వార్డు ఇన్చార్జిలు దినదినం వార్డులో పర్యటిస్తూ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి, కానీ ఇన్చార్జులు వార్డుల్లో పర్యటనకు రావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ప్రతి వీధిలోని చెత్తలు తొలగిం చినంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లించి పరిశుభ్రమైన వాతావరణం కనిపించేలా చూడాలి, కానీ ఇలాంటి పరిస్థితివార్డుల్లో కనిపించడంలేదు. గతంలో ప్రైవేటు స్థలాలలో చెత్త,నీరు నిల్వ ఉన్నచో యజమానులకు నోటీసులు జారీ చేయడం, స్పందించకపోతే జరిమానా వంటివి చేపట్టేవారు, ప్రస్తుతం వాటి గురించి అడిగేనాధుడే కరువ య్యాడని అంటున్నారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వ అధికారుల పనితీరు రోడ్డు మీద సున్నం లాగే ఉందని అంటున్నారు. ఇకనైనా దోమల వ్యాప్తి చెందకుండా శాశ్వత పరిష్కారానికి చొరవ చూపాలని, అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ పట్టణ వాసులు కోరుతున్నారు.

**దోమల నివారణకు చర్యలు చేపట్టాలి**
**– బిజెపి నాయకుడు కందునూరి కుమార్**



గతంలో మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్, నివారణ మందులు పిచికారి చేసేవారని, నెలల గడుస్తున్న ఫాగింగ్ చేయడం లేదని అన్నారు. ఫాగింగ్ చేయడానికి యంత్రాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా, లేవా,ఉంటే ఫాగింగ్ ఎందుకు చేయడం లేదు అని అధికారులను ప్రశ్నించారు. ఇకనైనా ప్రజారోగ్యంపై బల్దియా అధికారులు స్పందించి,దోమల నివారణకు ఫాగింగ్, నివారణ మందులు పిచికారి చేపట్టాలని కోరారు.

## ఘనంగా నీలం శ్రీనివాస్ కూతురి వివాహం



**అల్వాల్, మార్చి 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ కార్యదర్శి నీలం శ్రీనివాస్ ముదిరాజ్ అమ్మాయి వివాహం ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని విరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తోట సురేందర్ ముదిరాజ్ ,రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్,హైకోర్టు అడ్వొకెట్ ,ఫిలిం బోర్డు మెంబర్, శ్రీనివాస్ ముదిరాజ్, మల్కాజిగిరి నియోజక వర్గం కమిటీ సభ్యులు శ్రీశైలం ముదిరాజ్,అనంత్ ముదిరాజ్,వెంకన్న ముదిరాజ్,ఆకుల నరేష్ ముదిరాజ్,చంద్రయ్య ముదిరాజ్,కొండయ్య ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్,సరస్వతి ముదిరాజ్,రాజేష్ ముదిరాజ్,ఉదయ్ ,శంకర్ ముదిరాజ్, పాల్గొని వధూవరులను ఆశీర్వచనాలు అందించారు. ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ అధ్యక్షులు మల్కాజిగిరి నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నియోజకవర్గంలో పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్):** హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. నియోజక వర్గంలోని హుజురాబాద్ జమ్మి కుంట ఇల్లంతకుంట కమలా పూర్ వీణవంక మండలాలలో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన్ గార్డెన్లో జరిగిన సీనియర్ పాత్రికేయుడు లంకెలపల్లి కుమారస్వామి కుమారుడి వివాహ మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గుండేడు గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు కుమారస్వామి కూతురు వివాహం లంకెలపల్లి కుమారస్వామి కుమారుడితో ఆదివారం జరగగా నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కన్నూరు సత్యనారాయణ రావు జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్):** ఇల్లంతకుంట మండల కేంద్రం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది శివకుమార్ మాట్లాడుతూ జక్కిడి శివ చరణ్ రెడ్డి రాజకీయపరంగా మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ అసెంబ్లీ కార్యదర్శి గొడుగు మానస మండల ఉపాధ్యక్షుడు గైకొట్టి రాజు మండల కార్యదర్శి గుండారపు సాయికుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ గారు మండల మైనారిటీ అధ్యక్షులు అస్గర్ పాషా మరియు యూత్ నాయకులు బోయిన విష్ణు బూరుగుల రాజు సీనియర్ నాయకులు పాల్గొన్నారు...

## అవోపా నూతన అధ్యక్షునిగా అకినపల్లి శ్రీనివాస్

### -ఆర్యవైశ్యుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### -అవోపా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున అవొపా సర్వసభ్య సమావేశం అధ్యక్షు లు కే. ఆర్. వి నర్సన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవొపా రాష్ట్ర,జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే రెండు సంవత్సరాల గాను నూతన అధ్యక్షున్ని కి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అకినపల్లి శ్రీనివాస్ ని స్థానిక అవొపా నాయకుల, సభ్యుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఎందుకున్న అవొపా నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో అవొపా సంఘ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు గంజిస్వరాజ్ బాబు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, జోనల్ ట్రెజరర్ బచ్చు రమేష్, కరీంనగర్ జిల్లా అవొపా ఆధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం , జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్ జమ్మికుంట అవొపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

### -పెద్దికుమార్ ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీ పాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా పాదరా వు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.అనంతరం మీడియాతో పెద్ది కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఉమ్మడి రాష్ట్రానికి సేవలందిన సమర్ధమైన నాయకుడు శ్రీ పాదరావు అని కొనియాడారు. సామాన్య కుటుంబలో జన్మించి, ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాన్ని సైతం వొదిలి ప్రజా సేవకు అంకితమైన గొప్ప నాయకుడు అని పెద్ది కుమార్ అన్నారు.సర్పంచ్ నుంచి ఉమ్మడి రాష్ట్రానికి స్పీకర్ గా పనిచేసిన ఆయన అనుభవం, నిబద్ధత, నాయకత్వ పటిమ, మాకు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు.శ్రీ పాదరావు స్పీకర్ గా ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయ విశ్లేసకులతో ప్రశంశలు పొందారని, విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడెపు సారంగపాణి, కనుమల సంపత్, కనుమల రామకృష్ణ, మీస రాజయ్య, పెద్ది శివ కుమార్, అస్గర్ పాషా, రెడ్డి సారంగం, తాడం దిలీప్, గొడిశాల పరమేష్, గోలి కిరణ్, గంగారాం మహేష్, బొమ్మ శ్రీనివాస్, గైకోటి రాజు, గుండారపు సాయి కుమార్, బోగం పృథ్వీరాజ్, గొడుగు మానస, విష్ణు, రాజు, తధితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు పట్టివేత

**కోదాడ, మార్చి 2(నినాదం న్యూస్):** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను కోదాడ రూరల్ పోలీసులు రామాపురం క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నారు.రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందిగామ వద్ద గల మునీరు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఆదివారం తెల్లవారుజామున కోదాడ కు తరలిస్తున్న క్రమంలో రెండు లారీలతోపాటు డ్రైవర్ల, ఓనర్లపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్




**కోదాడ,మార్చి 2 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని జ య పాఠశాలలో ఆదివా రం సైన్స్ ఫెయిర్ ను జయ సృష్టి 2025 పేరు తో ఘనంగా నిర్వహిం చారు. సంస్కృతి సాంప్ర దాయాలను తెలిపే బొమ్మ ల కొలువు, భయకం పితులను చేసే డేవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషిన్స్ పిఎస్ఎల్వీసీ-33,37 నమూనాలు , నానో ట్యూబ్ నమూనా, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్ రిమోట్ ఫుడ్ కోర్ట్ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి మహమ్మద్ సలీం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి ,చిలివేరు వేణు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీపాద రావు ఆలోచనలను ఆచరణలోకి తెస్తున్న శ్రీధర్ బాబు



**కరీంనగర్, మర్చి 2(నినాదం న్యూస్ ):** తండ్రికి తగ్గ తనయునిగా శ్రీపాద రావు గారి ఆలోచనలను ఆచరణలోకి తీసుకు వస్తున్న శ్రీధర్ బాబు కరీంనగర్ జిల్లాకు గుర్తింపు తీసుకువస్తున్నారు. ఎమ్మెల్సీ, టి జీవన్ రెడ్డి మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి జయంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, డిసిసి మైనారిటీ సెల్ అధ్యక్షులు యం. డి.తాజ్ హాజరై శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగరంలోని బస్ స్టాండ్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పురుమల్ల శ్రీనివాస్, ఆరెపల్లి మోహన్ మరియు ఇతర నేతలతో కలిసి శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు ప్రారంభించి మాట్లాడుతూ..1983 మరియు 89 లో శాసనసభ్యునిగా నాకు శ్రీపాద రావు గారితో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది నేదురుమల్లి జనార్దనరెడ్డి గారి అనంతరం తెలంగాణ ప్రాంతం నుండి శ్రీపాద రావు గారు ముఖ్యమంత్రి అవుతారని భావించాము శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతిగా పనిచేసిన సమయంలో అధికార పక్షం వారికి ప్రతిపక్షం వారికి ఒకే రకంగా అవకాశం ఇచ్చేవారు. వారిని చూస్తే ఒక రకమైన భయము, ఆప్యాయత కనిపించేవి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1985లో ఒకే ఒక్క శాసనసభ్యులుగా గెలిచినవారు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసి 89 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యపాత్ర పోషించారు, వెనుకబడిన తరగతుల వారికి అండగా నిలబడిన గొప్ప నాయకులు, గోదావరి నది తీర ప్రాంతం పారిశ్రామిక ప్రాంతానికి అనుబంధంగా ఉన్న అటవీ ప్రాంతమైన మంథని ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించడం మామూలు విషయం కాదు.

వారి దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా నగరంలోని తీగలగుట్టపల్లె రంగినేని గార్డెన్స్ పై కార్యక్రమాలలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్ ,ఎం డి తాజ్ ,మునిగంటి అనిల్ ,అర్ష మల్లేశం ,గంట కళ్యాణి శ్రీనివాస్, కర్ర రాజశేఖర్ ,పడి శెట్టి భూమయ్య ,వంగల విద్యాసాగర్, దన్నసింగ్ ,బషీరుద్దీన్ ,సిరికొండ శివప్రసాద్ ,పెద్ది గారి తిరుపతి, మాదాసు శ్రీనివాస్, మూల జయపాల్, దండి రవీందర్ ,చింతల కిషన్ ,రామిడి తిరుపతి ,అబ్దుల్ భారీ ,బత్తుల రాజకుమార్ ,కొట్టే ప్రభాకర్ ,కుంభాల రాజకుమార్, యనమల మంజుల ,పర్వత మల్లేశం ,జొన్నల రమేష్ ,జ్యోతి రెడ్డి, ముల్కల కవిత యోనా, హస్త పురం తిరుమల ,కరీం, శిల్పా, ఊరడి లత, స్వప్న శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

- **శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**



**జమ్మికుంట, మార్చి 2 నినాదం న్యూస్:** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు 88 వ జయంతి ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పట్టణానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయం లో శ్రీపాదరావు జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం సారంగపాణి మదన్ రావు మాజీ ఐ ఎన్ టి యు సి నాయకులు లింగంపల్లి లింగారావు యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల రమేష్ దొడ్డ నవీన్ పంజాల అజయ్ గౌడ్ రాజు రమేష్ సుధాకర్ అనిల్ కమలాకర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## మార్చి 4న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయండి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**



**జమ్మికుంట మార్చి 3 (నినాదం న్యూస్):** పంచాయతీ కార్మికులు మార్చి 4 న జిల్లా కేంద్రంలోని డిపిఓ ఆఫీస్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆదివారం జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణం లో మండల కమిటీ సమావేశం ఎన్ రవీందర్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 4వ తేదీన జిల్లా డిపిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అలాగే మార్చి 6)ఆరో తేదీన నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు జరిగిన జమ్మికుంట మండల కమిటీ సమావేశంలో ఈ కార్యక్రమాల జయప్రదానికి కార్మికులందరికీ కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దాటినప్పటికీ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, చాలీచాలని వేతనాలతో 9500 /- రూ!!లకి కుటుంబాలు ఎలా పోషించుకుంటారని, ఇచ్చే అరా కోర జీతం కూడా నెలల తరబడి బకాయి పెడితే అప్పులు తెచ్చి కుటుంబాన్ని పోషించుకుంటూ గ్రామపంచాయతీలలో పని చేయాల్సిన పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా పంచాయతీ కార్మికులకు, ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000/- నిర్ణయించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిర్ల వారిగిన పనులు చేపించాలని, ప్రమాదవ శాస్తూ డ్యూటీలో మరణించిన కార్మికుల కుటుంబానికి 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం అందించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సదుపాయం అందించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అనేక సంవత్సరాల తరబడి పోరాడుతున్న ప్రభుత్వాలు మారుతున్నాయి, తప్పితే పంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దశల వారి ఆందోళన పోరాటాలకు దిగుతున్నామని ఈ కార్యక్రమంలో , యూనియన్ మండల, ఉపాధ్యక్షులు, గరిగంటి రవి కోశాధికారి, మేక మల్ల రాము, కంటి సభ్యులు, దొడ్డె శ్రీనివాస్, లద్దు నూరి సంపత్, అలీమా పరశురాములు మొగిలి, ఉమా, మానస, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ప్రారంభించిన ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే




**కరీంనగర్, మర్చి 2(నినాదం న్యూస్):** మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎనభై ఎనిమిదవ జయంతిని పురస్కరించుకుని నగరంలోని రంగినేని గార్డెన్స్ లో ఘనంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు.టోర్నమెంట్ కమిటీ చైర్మన్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ నియోజక వర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్బీమేడిపల్లి సత్యం మాట్లాడుతూ శ్రీపాద రావు అజాత శత్రువు అని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారని వారి ఆశయాలను శ్రీధర్ బాబు కొనసాగిస్తున్నారని సూర్య చంద్రులున్నంత వరకు ప్రజలు వారిని మరచిపోరని అన్నారు.శ్రీపాద రావు జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి మరియు కరాటే చీఫ్ ఆర్గనైజర్లు వసంత్ కుమార్ కు సురభి వేణు గోపాల్ కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్,ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ష మల్లేశం, నగేష్ ముదిరాజ్,ఆకారపు భాస్కర్ రెడ్డి,దన్న సింగ్,సుదర్శన్,బొబ్బిలి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అలివేలు సమ్మిరెడ్డికి శ్రీపాదరావు సేవా పురస్కారం



**కరీంనగర్, మర్చి 2(నినాదం న్యూస్ ):** శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రంగస్థల కళాకారుడు అలివేలు సమ్మిరెడ్డి ఆదివారం రోజున మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవా పురస్కార్ 2025 అవార్డును అందుకున్నారు. తెలంగాణ రంగస్థలం కళాకారునిగా అనేక సంవత్సరాలుగా , మరుగున పడ్డ కళలను వెలుగులోకి తెస్తూ ఆయన చేస్తున్న విశేష కృషి కి గానూ దుద్దిల్ల శ్రీపాదరావు సేవ పురస్కార్ కి అలివేలు సమ్మిరెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం కరీంనగర్లో జరిగిన కార్యక్రమంలో సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , మాజీ శాసన సభ్యులు ఆరేపల్లి మోహన్ చేతుల మీదుగా అలివేలు సమ్మిరెడ్డి సేవా పురస్కర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అలివేలు సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసిన తెలంగాణ పోకార్ట్స్ అకాడమీ అధ్యక్షులు కృపాదానం కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నిష్కలంక రాజకీయ నాయకులు శ్రీపాద రావు పేరిట కలిగిన సేవ పురస్కారాన్ని అందుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. మరుగున పడుతున్న కళలను ప్రోత్సహించడానికి మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఎంతో కృషి చేశారని, మారుమూల పల్లెల్లో ఉన్న కళాకారులకు తగిన చేయూతనిచ్చి ప్రోత్సహించారన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు మన మధ్యలో లేకపోయినా ఆయన పేరిట సేవా పురస్కారాలను అందిస్తూ కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

## సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత కృష్ణ యాదవ్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేత ఎల్ఐసి కృష్ణ యాదవ్ కలిశారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తొలిసారి సీఎం హోదాలో రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంగా ఎల్ఐసి కృష్ణ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రేవంత్ రెడ్డి కృష్ణ యాదవ్ ను కోరారు

## వధూవరూలను ఆశీర్వదించిన గెల్లు దంపతులు



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్వి నాయకుడు ఆలేటి శ్రీరామ్ అభినయ దంపతులను ఆశీర్వదించిన మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్వేతా శ్రీనివాస్ యాదవ్ దంపతులు. ఆదివారం హుజరాబాద్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన విద్యార్థి సంఘ నాయకుడు ఆలేటి శ్రీరామ్ వివాహ మహొత్సవానికి హాజరైన శ్రీనివాస్ యాదవ్ దంపతులు ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారిని ఆశీర్వదించారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ



**వెల్గటూర్,మార్చి02(నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పైడిపల్లి గ్రామం మల్లికార్జున స్వామి ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహొత్సవం ఘనంగా చేపట్టారు.మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.కొత్తపేట గ్రామానికి చెందిన జే ఎమ్ ఆర్ ట్రస్ట్ అధినేత జీ రెడ్డి అనుష మహేందర్ రెడ్డి దంపతులు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నాయిని మల్లయ్య




**కోదాడ మార్చి 2 (నినాదం న్యూస్):** అరుణోదయ సమిష్టి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నాయన మల్లయ్య ను ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ... జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన అరుణోదయ సమిష్టి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ, సూర్యాపేట సభ్యులుకు ధన్యవాదాలు తెలిపారు. కులమతాలకు సంబంధం లేకుండా ప్రజలకు మ్యారేజ్ బ్యూరో ద్వారా సేవలను అందిస్తానని తెలిపారు.

## వివాదాల పరిష్కారానికి ఉత్తమ వేదిక 'లోక్ అదాలత్'

### -ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి



**ఖానాపురం మార్చి2 (నినాదం న్యూస్ ):** కక్షిదారుల మధ్య నెలకొన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వా రా పరిష్కరించుకునేందుకు జాతీ య లోక్ అదాలత్ ఉత్తమ పరి ష్కార వేదిక అని వరంగల్ జిల్లా ఖానాపురం సబ్ ఇన్ స్పెక్టర్ సిహెచ్ రఘుపతి అన్నారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఈ నెల 8న నర్సంపేట కోర్టులో జరుగు జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్లో సత్వరం పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. యాక్సిడెంట్ , సివిల్ , చీటింగ్, చిట్ ఫండ్, భూ తగాదాలు, వివాహ సంబంధ, చిన్నచిన్న దొంగతనాలు, ట్రాఫిక్ చాలాన్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ , కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదే వీలు, టెలిఫోన్ బకాయిలు, కొట్టుకున్న, సైబర్ క్రైమ్లకు సంబంధించిన కేసులను ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజీయే రాజమార్గం-అనే నానుడి అక్షరాల నిజం చేసేందుకు అదాలత్ ను నిర్వ హించడం జరుగుతుందన్నారు.

# పవిత్రం.. రంజాన్ మాసం




- నెల వంక రాకతో పండుగ మొదలు
- నెల రోజులు కఠోర ఉపవాస దీక్షలు
- ఈద్ ఉల్ ఫితర్ ప్రధానమైంది
- దాన ధర్మాలకు ప్రత్యేకత

**ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకొనే ప్రధాన పండుగల్లో ఈద్ ఉల్ ఫితర్ ప్రధానమైన పండుగ. ఈ పండుగకు అత్యంత ప్రాము ఖ్యత ఉంటుంది. ఇస్లామిక్ కేలం డర్ ప్రకారం సంవత్స రంలోని పన్నెం డు నెలల్లో తొమ్మిదవ నెలగా ఉన్న రంజాన్ ముప్పయి రోజులు ఉపవాస దీక్షలు పాటించి పదవ నెల అయిన షవ్వాల్ మొదటి తేదీన జరుపు కునే పండుగే ఈద్ ఉల్ ఫితర్. సాధారంగా దీన్ని రంజాన్ పం డుగ అని, రమదాన్ అని కూడా పిలుస్తుంటారు. ఈ ఏడాది మార్చి 01న నెలవంక కన్పించ డంతో రంజాన్ మాసం ప్రారం భం కాగా ముస్లిం సోద రులు ఉపవాస దీక్షలు చేపట్టారు.**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రంజాన్ పర్వదినం అంటే శుభవేళ, ఉత్సవ సమయం అని అర్థం. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీ యతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయి. అన్ని మతాల పండుగల వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది. మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుస రించే ఇస్లామిక్ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం ఈ మాసంలో అవిర్భవించిదని ముస్లిం ప్రవక్తలు చెబుతుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని అంటారు.

### కఠోర ఉపవాస దీక్షల పండుగ...

ముస్లింలు నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే రంజాన్ పండుగ అంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు. దానధర్మాలు చేస్తారు. ప్రతి పండుగ వెనుక అద్భుతమైన సందేశం ఉంటుంది. రంజాన్ పండుగ వెనుక కూడా మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుం టారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం. ఉదయం సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకూ ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. ఈ సమయంలో పచ్చి మంచి నీళ్లు కూడా తాగకుండా నిష్టగా ఉంటారు. ఆశలకు, కోర్కెలకు కళ్లెం వేస్తారు. ఆత్మను పరిశుభ్రం చేసుకుం టారు. మంచి పనులు, దానాలతో పుణ్యం సంపాదించుకునేందుకు పోటీ పడతారని చెప్పవచ్చు. రంజాన్ నెలలో ఓ వైపు ఉపవాసాలు, మరోవైపు ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం, ఆత్మ అన్నీ పరిశుద్ధమౌతాయని చెబుతున్నారు.

### దాన ధర్మాలకు ప్రత్యేకత...

రంజాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడమే ప్రత్యేకత. సంపాదనా పరులైనవారు, సంపన్నులైన వారు రంజాన్ నెలలో జకాత్ అచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా ఇస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి, సంతోషంలో పాలుపంచు కునేందుకు ఈ జకాత్ ఉపయోగపడుతుంది. జకాత్ తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం మతం ఉద్భోదిస్తూవుంది. దీనినే ఫిత్రాదానం అని పిలుస్తారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసిన క్రమంలో దేవుడి పట్ల కృతజ్ఞతగా పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు.

### నెలవంక పొడుపుతోనే...

రంజాన్ ఇస్లామిక్ చంద్రమాన క్యాలెండర్ లో తొమ్మిదవ నెలలో మొదలవుతుంది. రంజాన్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుంది. ఈ ఏడాది మన దేశంలో రంజాన్ మార్చి 01న మొదలైంది. మక్కాలో చంద్రుని దర్శనంపై రంజాన్ ఆధారపడి ఉంటుంది. నెలవంక ఆకారంలో చంద్రుడు మొదట సౌదీ అరేబియాలో దర్శనమిస్తాడు. తరువాత భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో కనిపిస్తాడు. అలా నెలవంక కనిపించాక రంజాన్ మొదలైనట్టే. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే. సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు.

### నెలలో ప్రతి రోజు ఉపవాసమే...


ఖురాన్ లో చెప్పిన ప్రకారం ఈ రమదాన్ నెలలో ఖచ్చితంగా ప్రతిరోజు ఉపవాసం ఉండాలి. దీన్ని'రోజా' అని పిలుస్తారు. మన దేశంలోని ముస్లిం సోదరులు రాత్రి నిద్రపోయి, తెల్లవారు జామున నాలుగు గంటలకు లేచి 'సహరి' చేస్తారు. సహరి అంటే భోజనం. ఆ తర్వాత రోజంతా ఉపవాసం ఉంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అయ్యాక ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. రమదాన్ నెలలో బయట ఏవీ తినకూడదని, తాగకూడదనే ఆచారం ఉంది. అందుకే ఈ నెలంతా ముస్లిం సోదరులు ఇంట్లోనే వండుకొని తింటారు.

### ఫేమస్ హలీం...

రంజాన్ మాసంలో ఫేమస్ హలీం అని చెప్పచ్చు. దీన్ని ముస్లీంలతో పాటు హిందువులు కూడా తీసుకుంటారు. ముస్లీంలు తమ స్నేహితులకు ప్రత్యేకంగా హలీంను పెడతారు. పవిత్రమైన రంజాన్ పండగ రోజును కూడా ముస్లీంలు తమ హిందూ స్నేహితులను ఆహ్వానిస్తారు. నెల రోజుల పాటు పల్లెల నుంచిపట్టణాల వరకు హిలీం అంటే ఒక ప్రత్యేకత ఉంటుంది. ముస్లింలే కాకుండా హిందువులు కూడా ఇష్టంగా తీసుకుంటారు. హాలీం ఒక్క రంజాన్ మాసంలోనే లభిస్తుంది.

### ప్రభుత్వ కీలక నిర్ణయం...

రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. షాపులు, వ్యాపార సముదాయాలు 24 గంటలూ తెరిచేందుకు అనుమతించింది. మార్చి 01 నుంచి 31 వరకు షాపులు, సముదాయాలూ ఓపెన్ చేసుకోవడానికి కార్మికశాఖ ముఖ్యకార్యదర్శి, ఉత్తర్వులు జారీ చేశారు. అయితే చట్టంలోని నిబంధనల ప్రకారం రోజుకి 8 గంటలు, వారానికి 48 గంటలకు మించి పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు సాధారణ వేతనం కన్నా రెండింతలు చెల్లించాలని సూచించారు. జీవో నం.476కు లోబడి సెలవుల్లో పనిచేసిన కార్మికులకు ప్రత్యామ్నాయ సెలవు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.



నినాదం మార్కెట్

NINADAM MARKET

## మీ క్రెడిట్ స్కోర్ పెంచుకునేందుకు అద్భుతమైన ట్రిక్స్




బ్యాంకు రుణాలు తీసుకోవాలంటే ముందుగా క్రెడిట్ స్కోర్ చాలా ముఖ్యం. ఇది ఉంటేనే రుణాలు అందుతాయి. లేకుంటే అంతే సంగతి. బ్యాంకులు రుణాలు ఇచ్చే ముందు ఈ క్రెడిట్ స్కోర్‌ను చూస్తాయి. స్కోర్ లేకుంటే రుణాలు అందవని గుర్తించుకోండి. బ్యాంకు నుంచి గానీ ఇతర ప్రైవేట్ సంస్థల నుంచి రుణాలు తీసుకుని చెల్లించని పక్షంలో క్రెడిట్ స్కోర్ తగ్గిపోతుంటుంది.. ప్రతి వ్యక్తికి క్రెడిట్ స్కోర్ చాలా ముఖ్యం. మీకు మంచి స్కోర్ ఉంటే, మీకు సులభంగా రుణం లభిస్తుంది. మీకు అత్యవసరంగా పర్సనల్ లోన్ అవసరమైతే క్రెడిట్ స్కోర్ ఉపయోగపడుతుంది. బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీ రేట్లకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాయి. కెరీర్‌ను ప్రారంభించే యువకులు క్రెడిట్ స్కోర్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మీకు ఇప్పుడు రుణం అవసరం లేకపోయినా, భవిష్యత్తులో క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉండటం ముఖ్యం. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్‌ను పెంచుకోవడానికి కొన్ని ట్రిక్స్ పాటిస్తే స్కోర్‌ను మరింతగా మెరుగు పర్చుకోవచ్చుంటున్నారు నిపుణులు.

**క్రెడిట్ స్కోర్ అంటే ఏమిటి?**

మీరు రుణ చెల్లింపులు, క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులు ఎలా చేస్తున్నారు? అనే దాని ఆధారంగా ఏజెన్సీలు క్రెడిట్ స్కోర్‌ను ఇస్తాయి. స్కోరు 300 నుండి 850 పాయింట్ల వరకు ఉంటుంది. 650 కంటే ఎక్కువ స్కోరు మంచిగా పరిగణిస్తారు. ఎప్పుడూ లోన్ లేదా క్రెడిట్ కార్డ్ ఉపయోగించని వారికి క్రెడిట్ స్కోర్ ఉండదు. వారి స్కోర్‌ను మైనస్ 1గా చూపవచ్చు. అటువంటి వ్యక్తుల కోసం క్రెడిట్ స్కోర్ ఎలా పొందాలనే దానిపై ఇక్కడ చిట్కాలు ఉన్నాయి.

## జీఎస్టీ వసూళ్లలో కీలక పరిణామం..

### ఒక్క నెలలోనే రూ.1.84 లక్షల కోట్ల వసూళ్లు





వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) గురించి వ్యాపార వర్గాలకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరు. భారతదేశంలో గతంలో పన్ను విధానం చాలా సంక్లిష్టంగా ఉండేది. దీన్ని సులభతరం చేసేలా తీసుకొచ్చిన జీఎస్టీ విధానం రోజురోజుకూ ప్రజాదరణ పొందుతుంది. ఫిబ్రవరి 2025లో జీఎస్టీ వసూళ్లు 9.1 శాతం పెరిగి దాదాపు రూ.1.84 లక్షల కోట్లకు చేరుకున్నాయని ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. మార్చి 1 విడుదలైన అధికారిక డేటా ప్రకారం కేంద్ర జీఎస్టీ నుంచి వసూళ్లు రూ.35,204 కోట్లు ఉండగా రాష్ట్ర జీఎస్టీ రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ.90,870 కోట్లు, పరిహార సెస్ రూ.13,868 కోట్లుగా ఉన్నాయి. ఫిబ్రవరిలో దేశీయ లావాదేవీల ద్వారా వచ్చే జీఎస్టీ ఆదాయాలు 10.2 శాతం పెరిగి రూ. 1.42 లక్షల కోట్లకు చేరుకోగా దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయాలు 5.4 శాతం పెరిగి రూ.41,702 కోట్లకు చేరుకున్నాయి . ఫిబ్రవరిలో జారీ చేసిన మొత్తం రిటర్న్ రూ.20,889 కోట్లుగా ఉన్నాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 17.3 శాతం పెరుగుదల అని, ఫిబ్రవరి 2025లో నికర జీఎస్టీ వసూళ్లు 8.1 శాతం పెరిగి రూ.1.63 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అయితే ఫిబ్రవరి 2025లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లుగా ఉంటే జనవరి 2025లో సేకరించిన రూ.1.96 లక్షల కోట్లుగా ఉండడం గమనార్హం. ఈ సంవత్సరం జీఎస్టీ వసూళ్లు దాదాపు లక్ష్యంలోనే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. 2025 ఆర్థిక సంవత్సరానికి ఇది సవరించిన అంచనాలు ఆర్థిక లోటును 4.8 శాతంగా నిర్ణయించడంతో బడ్జెట్‌లో పేర్కొన్న 4.9 శాతం కంటే తక్కువగా ఉందని వివరిస్తున్నారు. దేశీయ జీఎస్టీ సేకరణలో 10.1 శాతం వృద్ధితో పోలిస్తే దిగుమతులపై జీఎస్టీ పెరుగుదల 7.2 శాతం మాత్రమే ఉండడం మంచి పరిణామమని నిపుణులు పేర్కొంటున్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంలో భాగంగా జీఎస్టీ వసూళ్లు పెరగడం మంచిదని నిపుణులు వివరిస్తున్నారు. ముఖ్యంగా రీఫండ్‌లలో 15.8 శాతం పెరుగుదల సానుకూల సంకేతమని చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్-ఫిబ్రవరి) ఇప్పటివరకు స్థూల జీఎస్టీ వసూళ్లు 9.4 శాతం పెరిగి రూ. 20.13 లక్షల కోట్లకు చేరుకోగా నికర జీఎస్టీ వసూళ్లు 8.6 శాతం పెరిగి రూ.17.79 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఫిబ్రవరిలో జారీ చేసిన సగటు కంటే ఎక్కువ రీఫండ్‌లు నికర జీఎస్టీ వసూళ్ల సంఖ్యల్లో సగటు కంటే తక్కువ వృద్ధి రేటుకు దారితీశాయని మరికొంతమంది నిపుణులుపేర్కొంటున్నారు. కేంద్ర నిర్మాణాల ద్వారా వసూళ్ల వృద్ధి రేటు, రాష్ట్ర నిర్మాణాల ద్వారా వసూళ్ల వృద్ధి రేటు కంటే ఎక్కువగా ఉందని, ఇది కేంద్ర నిర్మాణాల దర్యాప్తు విభాగాల గణనీయమైన విజయాల వల్ల సాధ్యమైందని పేర్కొంటున్నారు.

## రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

### ఇక అన్ని అవసరాలకు ఒకటే యాప్

భారతదేశంలోని ప్రజలకు రైలు ప్రయాణం అంటే చౌకైన రవాణా సాధనంగా ఉంటుంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్లాలంటే కచ్చితంగా రైలు ప్రయాణాన్నే ఎంచుకుంటారు. అయితే పెరిగిన టెక్నాలజీ కారణంగా రైలు టిక్కెట్ బుకింగ్స్‌లో ఎన్నో మార్పులు వచ్చాయి. కానీ భారతీయ రైల్వేల్లో వివిధ యాప్స్ ద్వారా ఆయా సేవలను పొందాల్సి ఉండడంతో కొంతమందికి కష్టంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అన్ని అవసరాలకు ఒకే యాప్‌ను తీసుకొచ్చేలా రైల్వే శాఖ చర్యలు తీసుకుంటుంది. భారతదేశంలో రైళ్లు అత్యంత ప్రజాదరణ పొందిన ప్రయాణ విధానంగా ఉంది. రైల్వే ద్వారా లక్షలాది మంది ప్రయాణికులు రోజూ ప్రయాణిస్తున్నారు. భారతీయ రైల్వేలు ప్రయాణీకుల సౌలభ్యాన్ని పెంచడానికి అధునాతన డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. ముఖ్యంగా వివిధ యాప్స్ ద్వారా పొందే రైల్వే సేవలన్నింటినీ ఒకే యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటుంది. స్వరైల్ పేరుతో ఓ ప్రత్యేక సూపర్ యాప్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ యాప్ రైల్వే సంబంధిత అన్ని సేవలకు వన్-స్టాప్ ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. స్వరైల్ సూపర్ యాప్ వివిధ రైల్వే సేవలను ఏకీకృతం చేస్తుంది. టిక్కెట్లు బుక్ చేసుకోవడం, రైళ్లను ట్రాక్ చేయడం, ఆహారాన్ని ఆర్డర్ చేయడం, రైలు రన్నింగ్ స్టేటస్‌ను తనిఖీ చేయడం, టికెట్ రద్దు లేదా రీషెడ్యూల్ చేయడం ఇలా అన్ని సేవలను అందిస్తుంది. భారతీయ రైల్వేలకు సంబంధించిన స్వరైల్ యాప్ అనేక రైల్వే అప్లికేషన్లను ఏకీకృతం చేయడం ద్వారా ప్రయాణాన్ని క్రమబద్ధీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ %-% టికెట్ బుకింగ్‌లు, రిజర్వేషన్‌ల సౌకర్యం అందిస్తుంది. రైల్ మదద్ ఫిర్యాదు పరిష్కారం, ఆన్‌బోర్డ్ సహాయాలను, నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్ రియల్ టైమ్ రైలు ట్రాకింగ్, స్టేటస్ అప్‌డేట్స్ అందిస్తుంది. అలాగే యూటీఎస్ యాప్ రిజర్వ్ కాని టికెట్ కొనుగోలు చేసేందకు ఫుడ్ ఆన్ ట్రాక్ యాప్ రైలులో ఆహారాన్ని అందించే సదుపాయాన్ని అందిస్తుంది. అయితే ఈ సేవలన్నింటినీ ఒకే యాప్ కిందకు తీసుకురావడం ద్వారా ప్రయాణీకులు బహుళ అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉండదు.




## నెలవారీ పొదుపు చేసే వాళ్లకి గుడ్ న్యూస్

**ఆ పోస్టాఫీస్ స్కీమ్ ద్వారా అదిరే రాబడి..!**



భారతదేశంలోని పెట్టుబడిదారులకు నమ్మకమైన పెట్టుబడి ఎంపికలుగా పోస్టాఫీసు పథకాలు ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పొదుపు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో పోస్టాఫీసుల్లో చిన్న మొత్తాల పొదుపు పథకాలను ప్రారంభించింది. ఈ పథకాల్లో నెలవారీ పొదుపు చేసే వాళ్లకు రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అనువైనదని నిపుణులు చెబుతున్నారు. అయితే స్కీమ్‌లో రాబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) పథకం చిన్న నెలవారీ విరాళాల ద్వారా సంపదను పెంచుకోవడానికి ఒక గొప్ప మార్గం. కేవలం రూ. 100 కనీస డిపాజిట్‌తో ఈ స్కీమ్‌లో చేరవచ్చు. ఈ పథకంలో 6.7 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటును పొందవచ్చు. అలాగే పెట్టుబడిపై హామీతో పాటు సురక్షితమైన రాబడిని వస్తుంది. పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ పథకం స్థిర రాబడితో కూడిన నమ్మకమైన పెట్టుబడి ఎంపిక. ఇది ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ ప్లాన్ చిన్న నెలవారీ డిపాజిట్లు చేయడం ద్వారా గణనీయమైన పొదుపులను కూడబెట్టుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ స్కీమ్‌లో నెలకు ఎంత పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుందో ఓ సారి తెలుసుకుందాం.

## ఈడీ నోటిసులపై పేటీఎం స్పందన

భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవల సంస్థ పేటీఎం, విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, 1999 ఉల్లంఘనకు పాల్పడినందుకు ఫిబ్రవరి 28, 2025న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుండి షో కాజ్ నోటీసు అందుకుంది. ఈ ఆరోపణలు పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ కొనుగోలు చేసిన రెండు అనుబంధ సంస్థలు భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవల సంస్థ పేటీఎం, విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, 1999 ఉల్లంఘనకు పాల్పడినందుకు ఫిబ్రవరి 28, 2025న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుండి షో కాజ్ నోటీసు అందుకుంది. ఈ ఆరోపణలు పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ కొనుగోలు చేసిన రెండు అనుబంధ సంస్థలు లిటిల్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్ నియర్బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లకు సంబంధించినవి. కంపెనీ ప్రకారం, ఈ ఆరోపించిన ఉల్లంఘనలు ప్రధానంగా 2015, 2019 మధ్య లావాదేవీలకు సంబంధించినవి, ఇవి ఈ కంపెనీలలో పెట్టుబడి పెట్టడానికి ముందు జరిగాయి.




**పేటీఎం స్పందన..**

ఈ విషయాన్ని పరిష్కరించడానికి చట్టపరమైన సలహా తీసుకుంటున్నామని, నియంత్రణ ప్రక్రియల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేటీఎం స్పష్టం చేసింది. దర్యాప్తు తన రోజువారీ కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం చూపదని కంపెనీ తన వినియోగదారులు, వ్యాపార భాగస్వాములు, పెట్టుబడిదారులకు హామీ ఇచ్చింది.యాప్‌లోని అన్ని సేవలు పూర్తిగా పనిచేస్తాయి, సురక్షితంగా ఉంటాయి. నియంత్రణ అవసరాలకు అనుగుణంగా ఈ విషయాన్ని పరిష్కరించడంపై దృష్టి సారించినట్లు పేటీఎం తెలిపింది. కంపెనీ యొక్క ఈ వైఖరి భారతదేశ ఆర్థిక, డిజిటల్ చెల్లింపు రంగంలో దాని బాధ్యత, పారదర్శకతను ప్రతిబింబిస్తుంది.

**మార్కెట్‌పై ప్రభావం చూపే అవకాశం**

ఈ పరిణామం పేటీఎం స్టాక్ మార్కెట్ పనితీరుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో రాబోయే కాలంలో స్పష్టంగా తెలుస్తుంది. అయితే, పేటీఎం తన ప్రధాన చెల్లింపులు, ఆర్థిక సేవల వ్యాపారంపై దృష్టి సారిస్తూనే తన కార్యకలాపాలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని చెబుతోంది. ద్వారా కొనుగోలు చేయబడిన కంపెనీలకు సంబంధించిన ఉల్లంఘనల ఆరోపణలు నియంత్రణ ప్రక్రియల కింద పరిష్కరించబడతాయి. తన వినియోగదారులకు, భాగస్వాములకు అంతరాయం లేని సేవలను నిర్ధారించడం కంపెనీ ప్రాధాన్యత. డిజిటల్ చెల్లింపుల రంగంలో నియంత్రణ సమ్మతి యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ కేసు హైలైట్ చేస్తుంది, దీని వలన భవిష్యత్తులో కంపెనీలు తమ పెట్టుబడులు, సముపార్జనలకు ముందు అదనపు జాగ్రత్తలు తీసుకుంటాయి.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా గోవర్ధన శాస్త్రి



**పెద్దపల్లి, మార్చి 02 (నినాదం న్యూస్):**
విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షు డిగా ముల్కల్ల గోవర్ధనశాస్త్రి ఆదివారం నియమితులయ్యా రు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి నియామక పత్రాలు అందజేశారు.ఈ సం దర్భంగా గోవర్ధనశాస్త్రి మాట్లాడుతూ,తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి,జిల్లా అధ్యక్షుడు బీమోజు సురేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయేకాలంలో విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని గోవర్ధనశాస్త్రి తెలిపారు.

## స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ధర్మారం మార్చి 2 ( నినాదం న్యూస్):**
స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 88 వ జయంతి సందర్భంగా ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపులనాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు కొడారి అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం, మార్కెట్ డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, అలవాల రాజేశం,గంధం మహిపాల్, కొంగ భూమయ్య,ఆవుల శ్రీనివాస్ నాయకులు ఉత్తేమ్ రాజన్న, దేవేందర్ రెడ్డి, ఎదుల్ల అంజయ్య,నారా లచ్చయ్య, వెంకటేష్ గౌడ్,యూత్ నాయకులు సాయి, నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద రావు జయంతి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 2(నినాదం న్యూస్):**
దివంగత స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. మంచిర్యాల కార్పొరేషన్ కార్యాల యంలో కమిషనర్ శివాజీ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

## ఏఐటీయూసీతోనే సమస్యలు పరిష్కారం

### -వాసిరెడ్డి సీతారామయ్య




**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 2(నినాదం న్యూస్):**
సింగరేణిలో కార్మికుల సమస్యలు గుర్తింపు సంఘం ఐన ఏఐటీయూసీ తోనే పరిష్కారం అవుతా యని యూనియన్ అధ్యక్షుడు సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు వద్దన్న కార్మిక సంఘాలు ఏఐటియుసి పై విమర్శలు చేసే నైతిక అర్హత లేదన్నారు.కార్మికుల పెండింగ్ సమస్యల పై ఈ నెల 5 న జరిగే సి అండ్ ఎండి స్థాయి సమావేశంలో మాట్లాడుతామని పేర్కొన్నారు. అలవెన్సుల పై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ టీయూసీ కార్యదర్శి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదా, ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రె నరసయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు డైరీ బహుకరణ



**మంథని మార్చి 2 (నినాదం న్యూస్):**
తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా తూము రవీందర్ పటేల్ ఆదేశాల మేరకు సంఘం డైరీ నీ ఆదివారం మంథని లో రాష్ట్ర ఐ టీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు సంఘం సాంస్కృతిక విభాగం కార్యదర్శి రావుల తిరుమల్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. తాము అధికారం లోకి వచ్చిన నుండీ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు అందజేస్తున్నమన్నారు. టీ జీ ఓ డైరీ బహుకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్లంపల్లి భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తా

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని మార్చి 02 (నినాదం న్యూస్):**
పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంకటేష్ ఎల్లంపల్లి భూ నిర్వసితులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ను హైద్రాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ,శాలువా తో సత్కరించారు.ఈ సంద ర్భంగా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ భూ నిర్వాసీతుల సమస్యలు పరిష్కరించాలని రామగుండం ఎమ్మెల్యే కి సమస్య ను వివరించారు.భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని మాజీ సర్పంచ్ నీరజా వెంకటేష్ అన్నారు . ఈ కార్యక్రమంలో రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దె తిరుపతి గౌడ్ ,పొట్యాల కాంగ్రెస్ నాయకులు …పొట్యాల తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంకటేష్, కొత్తపల్లి రాజు, శ్రీహరి, సతీష్, శ్రీనివాస్, సంతోష్ ,స్వామి, రమేష్, శ్రీనివాస్ ,రమేష్ ,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి

- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- ఘనంగా శ్రీపాదరావు జయంతి







**మంథని మార్చి 2 (నినాదం న్యూస్):**
శ్రీపాద రావు ఆశయ సాధన కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని పట్టణంలో లో శ్రీపాద రావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంథని ప్రధాన రహదారిలో ఉన్న శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టిన తన తండ్రి ప్రజలకూ సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కేవలం ప్రజల కోసం జీవించిన గొప్ప నాయకుడన్నారు. అందరిచేత అజాత శత్రువుగా పిలిపించుకున్న అయన ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారన్నారు. తాను కూడా అయన చూపిన బాటలో నడుస్తు నాన్న ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో శ్రీపాద జయంతి సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ ఆద్వర్యంలో స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో చేపట్టిన వ్యాస రచన పోటీలో విజేతలైన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని రావుల చెరువు కట్ట.. రామగిరి మండలం రామయ్య పల్లి లోని శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్






- 102 కిలోల గంజాయి, 1 కారు, 2 సెల్ ఫోన్, రూ. 2 వేల నగదు స్వాధీనం
- గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి : డీసీపీ రాజేష్ చంద్ర

**చౌటుప్పల్, మార్చి 2 (నినాదం న్యూస్):** ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం సాయంత్రం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర కేసు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర నాందేడ్ జిల్లాకు చెందిన నకుల్ కైలాష్ గైక్వాడ్ తన స్నేహితుడు ప్రమోద్, సచిన్‌లతో కలిసి గత 5 ఏళ్లుగా అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్నాడు. కాగా ఇటీవల వారి మధ్య తగాదా రావడంతో నకుల్ కైలాష్ గైక్వాడ్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సేటు అనే వ్యక్తితో చేతులు కలిపి గంజాయి సరఫరా చేసేందుకు ఒప్పందం కుదురుచుకున్నాడు. ఈ నేపథ్యంలో సేటు తన కారు, రూ. 32వేలు నగదును నకుల్ కైలాష్ గైక్వాడ్ గంజాయి సరఫరా చేయాలిసిందిగా కోరాడు. ఈ మేరకు అల్లూరి సీతారామ్ జిల్లా కు చెందిన వీరబాబు అనే మరో డ్రగ్ పెడ్లర్ సహాయంతో నకుల్ కైలాష్ గైక్వాడ్ ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లా కన్నూర్ నుంచి సుమారు 102 కిలోల గంజాయిని 51 ప్యాకెట్‌లుగా పార్సెల్ చేసి చౌటుప్పల్ మీదుగా మహారాష్ట్ర కు తరలించే ప్రయత్నం చేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు చౌటుప్పల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నకుల్ కైలాష్ గైక్వాడ్ పట్టుకొని విచారించగా గంజాయి సరఫరా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు డీసీపీ రాజేష్ చంద్ర తెలిపారు. నకుల్ కైలాష్ గైక్వాడ్‌పై గతంలోను వివిధ పోలీస్ స్టేషన్ లో 4 కేసులు నమోదయ్యాయని, గంజాయి సరఫరాలో మరో ఇద్దరిని త్వరలోనే పట్టుకుంటామని డీసీపీ తెలిపారు.

**గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి.....**

గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు. గంజాయి ద్వారా ప్రజలు ముఖ్యంగా యువత తమ జీవి తాలను కోల్పోతున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారిని వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. డ్రగ్ ఫ్రీ స్టేట్ గా మార్చేందుకు ప్రతి ఒకరు సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్, ఎస్ఐ లు యాదగిరి, పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి కృష్ణ మల్లు, యాదవ రెడ్డి లు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,మార్చి02(నినాదం న్యూస్):**
మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుదిల్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ చదివి వినిపించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పికర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు.న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని,నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ సురేష్, డీఈఓ మాధవి,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ జీవితాన్ని గడిపిన గోళ్వాల్కర్ గురూజీ



**పెద్దపల్లి, మార్చి 2(నినాదం న్యూస్) :**
విశ్వవ్యాప్తంగా ఉన్న పీఠాధిపతులను ఒకేవేధిక మీదకు తీసుకువచ్చిన ఒక సాధారణ వ్యక్తిలా నిలుచొని దేశంపట్ల, తన ధర్మంపట్ల నిబద్ధతను చాటుకున్న మాహోన్నత మైన వ్యక్తి మాధవ సదాశివరావు గోళ్వాల్కర్ గురూజీ అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరింనగర్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ సామల కిరణ్ అన్నారు. గురూజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం శ్రీసరస్వతి శిశుమందిరంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గురూజీ జీవితం భావితరాలకు ప్రేరణగా అభివర్ణించిన ఆయన, తన జీవితమంతా భరతమాత సేవలో గడిపి ఎంతోమంది నిష్ఠ గల స్వయంసేవకులను తయారు చేశారని గుర్తు చేశారు.హిందువులను సంఘటితం చేయడంలో,దేశంలో తీవ్ర పరిణామాలు సంభవించిన సమయంలో ఆయన తీసుకున్న చొరవ చారిత్రాత్మకమైనదన్నారు. అందుకే అంతర్జాతీయంగా ఆయన పేరుమీద నిత్యం లక్షల సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో మాధవ సేవా సమితి ఉమ్మడి కరింనగర్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి హన్మంతరావు, విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావుళూరి మురళీధర్, స్వయంసేవకులు పాల్గొన్నారు.

## శ్రీ పాదరావు ఆశయాలు కొనసాగించాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు
- సుల్తానాబాద్‌లో ఘనంగా శ్రీ.పాదరావు జయంతి



**సుల్తానాబాద్, మార్చి 02(నినాదం న్యూస్):**
శ్రీపాదరావు ఆశయాలుకొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రజ లకు పిలుపుని చ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు 88 వ జ యంతినిపురస్కరించుకొని సుల్తానాబాద్ మండ ల కేంద్రం లోని నెహ్రూ విగ్రహం వద్ద వారి చిత్రపటా నికి పూలమాల వేసి స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మా ట్లాడుతూ,రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాద రావు నిలువుటద్దమ న్నారు.ఉమ్మడి ఏపీ శాసన సభ స్పీకర్ గా పనిచేసి ఆ పదవికే వన్నె తీసుకు వచ్చారని చెప్పారు.అన్ని వర్గాల ప్రజల నాయకు నిగా,అజాత శత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగ ని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. మంత్రి శ్రీధ ర్ బాబుతన తండ్రి శ్రీపాదరావు బాటలోనడుస్తూ ప్రజల కోసం,ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారని కొనియా డారు.రాష్ట్ర అభి వృద్ధిలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పా రు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అ ధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీ ష్,పన్నాల రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

## విజ్ఞాన విహారయాత్రకు వెళ్ళిన ఆరెగూడెం విద్యార్థులు



**చౌటుప్పల్, మార్చి 2 (నినాదంన్యూస్):** చౌటుప్పల్ మండలం ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్ళారు. యాత్రలో భాగంగా యాదాద్రి దేవస్థానం, కొలనుపాక,వరంగల్ వేయి స్తంభాలు,భద్రకాళి అమ్మవారి టెంపుల్, వరంగల్ ఖిల్లా మొదల్కైన ప్రదేశాలను విద్యార్థులను చూపించారు. విద్యార్థులకు చదువుతోపాటు ప్రతి సంవత్సరం పిక్నిక్ చూడదగిన ప్రదేశాలను చూపించడం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## భీమిడి మోహన్‌రెడ్డి 28వ వర్ధంతి




**చౌటుప్పల్, మార్చి 2 (నినాదం న్యూస్):**
దివంగత టీడీపీ నేత భీమిడి మోహన్ రెడ్డి 28వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని సైదాబాద్ గ్రామంలో మోహన్‌రెడ్డి కాంస్య విగ్రహంకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు. వృద్ధులు, మహిళలకు పండ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి చేసినటువంటి సేవలను కొనియాడుతూ మోహన్ రెడ్డి అమరే రాహే, వారి ఆశయాలు కొనసాగిస్తామని గ్రామస్తులందరూ నినాదాలు చేశారు.గ్రామానికి మండలానికి చేసిన సేవలు కొనియాడ నారు.భీమిడి ఇందిరా మోహన్ రెడ్డి ,దండుమైలారం పిఏసీఎస్ చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, సునీత ,స్వప్న, మాజీ ఉపసర్పంచ్ భిమిడి వెంకట్ రెడ్డి, భీమిడి మల్లా రెడ్డి, భీమిడి జీవన్ రెడ్డి ,శాగ రఘునందన్ రెడ్డి, శగా అంజి రెడ్డి, భీమిడి నర్సి రెడ్డి ,గోదుమగడ్డ శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో స్వర్గీయ శ్రీ పాదరావు జయంతి



**సుల్తానాబాద్, మార్చి 02(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాల యంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి పు రస్కరించుకొని మున్సిపల్ సిబ్బందితో కలిసి అ ధికారికంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన ఫోటోకు పూ ల మాలవేసి నివాళులర్పించి,ఆయన చేసిన సేవ లను స్మరించుకున్నారు. మేనే జర్ అలీమొద్దీన్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సి బ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి



**గోదావరిఖని మార్చి 2 (నినాదం న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 88 వ జయంతి సందర్భంగా రామగుండం కార్పొరే షన్ తాజా మాజీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పూలమాలతో దుద్దిల్ల శ్రీపాద రావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. మేయర్ డాక్టర్ భంగి అనిల్ కుమార్, 42వ డివిజన్ బాల రాజ్ కుమార్, 48 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డల్‌గా అనిపిస్తే రీబూస్ట్ చేసుకుంటా



'మిస్టర్ బచ్చన్'తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన భాగ్యశ్రీ బోర్సే పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో మార్మోగుతోంది. వరుసగా విజయ్ దేవరకొండ, రామ్ పోతినేని, దుల్కర్ సల్మాన్, సూర్య వంటి స్టార్ల సరసన అవకాశాలు దక్కించుకుంది. టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ లిస్ట్‌లో చేరిపోయింది. ఈ మరాఠీ భామ చెబుతున్న కొన్ని తాజా కబుర్లివి... 'మిస్టర్ బచ్చన్' ప్రమోషన్స్‌లో ఒక అభిమాని సడెన్‌గా నన్ను డ్యాన్స్ చేయమని కోరాడు. మొదట సంశయించా కానీ, డైరెక్టర్ హరీష్‌శంకర్ కూడా చెయ్యమని సైగ చేయడంతో 'రెప్పల్ దప్పుల్ల సప్పుల్లు కొట్టాలిలే..' పాటకి స్టెప్పులేశా. కట్‌చేస్తే... నా డ్యాన్స్ వీడియో తెగ వైరలయ్యింది. సోషల్‌మీడియాలో చాలామంది 'నేషనల్ క్రష్' అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. అవి నాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్స్‌గా అనిపించాయి. నా స్వస్థలం ఔరంగాబాద్. నాన్న ఉద్యోగరీత్యా లాగోస్ (నైజీరియా) షిఫ్ట్ అయ్యాం. స్కూలింగ్ అక్కడే పూర్తిచేశా. బిజినెస్ మేనేజ్‌మెంట్ చదివేందుకు ముంబయికి వచ్చేశా. చదువుకుంటూనే మోడలింగ్ చేసేదాన్ని. పలు కమర్షియల్ యాడ్స్‌లో నటించా. నా స్క్రీన్ ప్రెజెన్స్ బాగుందని, సినిమాల్లో ప్రయత్నించమని కొందరు సలహా ఇచ్చారు. మొదట్లో ఎన్నో తిరస్కరణలు ఎదుర్కొన్నా. చివరికి 'యారియన్ 2'లో చిన్న పాత్ర దక్కింది. 'చందు ఛాంపియన్'లో కూడా అతిథి పాత్ర చేశా. చివరికి 'మిస్టర్ బచ్చన్' రూపంలో హీరోయిన్ కావాలనే నా కల నెరవేరింది. నేను షారుక్‌ఖాన్‌కి వీరాభిమానిని. ఆయన సినిమాలు ఇప్పటివరకు ఒక్కటి కూడా వదిలిపెట్టకుండా చూశా. నా ఆల్‌టైమ్ ఫేవరెట్ సినిమాలంటే... రాజేష్ ఖన్నా 'ఆనంద్', అమితాబ్ 'షోలే' చిత్రాలు. హాలీవుడ్ సినిమా 'డెడ్ పోయెట్స్ సొసైటీ' ఎన్నిసార్లు చూశానో లెక్కేలేదు.

## బాలయ్య హీరోయిన్‌ని ఇలా చూస్తే
# సెగలు పొగలు కక్కాల్సిందే..



ప్రగ్యా జైస్వాల్.. కంచె మూవీతో టాలీవుడ్ ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినా పెద్దగా రాణించలేదు. కావాల్సినంత గ్లామర్ ట్రీట్ ఇచ్చినా ఈ ముద్దుగుమ్మకు పెద్దగా ప్లస్ అవ్వలేదు. అటు సినిమాల్లోనూ రాణిస్తూనే ఇటు సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టిస్తోంది ఈ బ్యూటీ. ఎప్పటికప్పుడు హాట్ లుక్స్ షేర్ చేస్తూ కుర్రకారుకు మైకం తెప్పిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని పిక్స్ వైరల్ అవుతున్నాయి. ఎద అందాలు కనిపించేలా టాప్ లెస్ ఫొటొలతో షాకిస్తోంది. దీంతో ఈ ఫొటోలు చూసి కుర్రకారు మతిపోతోంది. ప్రగ్యా అందానికి వారు ఫిదా అవుతున్నారు. జనవరి 12, 1991న జన్మించిన ప్రగ్యా జైస్వాల్..ముందు కొన్ని యాడ్ ఫిల్మ్ లో నటించింది. ప్రగ్యా తెలుగులో కంచె తర్వాత చేసిన నక్షత్రం, మంచు విష్ణుతో చేసిన ఆచారి అమెరియా యాత్ర సక్సెస్ ఇవ్వలేకపోయాయి. 2014లో తెలుగు, తమిళ్ బై లింగ్వల్, విరాట్టు, డేగా మూవీతో ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో 2015లో క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన వరుణ్ తేజ్ హీరోగా కంచె మూవీతో పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే బెస్ట్ ఫీమేల్ డెబ్యూ అవార్డును సొంతం చేసుకుంది. హిందీలో టిటూ ఎంబీఏ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రగ్యా తెలుగులో కంచె తర్వాత చేసిన నక్షత్రం, మంచు విష్ణుతో చేసిన ఆచారి అమెరియా యాత్ర సక్సెస్ ఇవ్వలేకపో యాయి. డాగు మహారాజ్ విడుదలైనప్పటి నుంచి అంతా తనను డాగు మహారాణి అంటూ ప్రశంసిస్తున్నారని ప్రగ్యా చెబుతోంది. తన నటనను ప్రేక్షకులు అంతగా కనెక్ట్ అవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో గర్భిణీ పాత్ర పోషించడం ఒక కొత్త అనుభూతిని ఇచ్చిందని..తనుకు నటిగా ఇది ఎంతో సంతృప్తిని ఇచ్చిన సినిమా అని వెల్లడించింది.

## షాకింగ్ నిర్ణయం తీసుకున్న అలియా భట్..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ 'సంఘర్ష్' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి ఫుల్ పాపులారిటీతో స్టార్ హీరోయిన్‌గా మారింది. ఆ తర్వాత ఎన్నో హిట్ చిత్రాల్లో నటించిన ఆమె అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె 'ఆర్ఆర్ఆర్'లో నటించి తన అందం, అభినయంతో మెప్పించింది. 'బ్రహ్మాస్త్ర' మూవీలో రణ్‌బీర్ కపూర్ సరసన నటించగా.. 2022లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఇక ఈ క్రమంలోనే వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ జంటకు ఓ పాప కూడా ఉంది. ఆమెకు రాహా అనే పేరు కూడా పెట్టారు. ఇక తల్లి అయిన తర్వాత అలియా భట్ కొన్ని నెలల పాటు సినిమాలకు దూరంగా ఉంది. మళ్లీ 'జిగ్రా తో రీ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు అల్ఫా, మధుబాల, లవ్ అండ్ వార్, ఇషాల్లా వంటి చిత్రాల్లో నటిస్తోంది. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌లో పాల్గొంటూ ఫుల్ బిజీగా గడుపుతోంది. అలాగే తన భర్త, కూతురితో కలిసి వెకేషన్స్‌కు వెళ్తూ ఫుల్ ఎంజాయ్ చేస్తుంది. ఇక ఆ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, అలియా భట్ ఓ షాకింగ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తన కూతురికి సంబంధించిన ఫొటోలన్నీ సోషల్ మీడియా నుంచి డిలీట్ చేసింది. రాహా ముఖం కనిపించే పిక్స్ తొలగించి.. కనిపించకుండా ఉన్నవి మాత్రం ఉంచేసింది.

# దేశరాజధానిలో కుస్తీ పోటీలు



అగ్ర హీరో రామ్‌చరణ్ కథానాయకుడిగా 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కర్నాటకలో కొంతభాగం జరిగింది. త్వరలో ఢిల్లీ షెడ్యూల్ మొదలు కానుంది. అక్కడ కుస్తీ పోటీలకు సంబంధించిన సన్ని వేశాలు చిత్రీకరిస్తారని తెలుస్తున్నది. అసలు కుస్తీ పోటీలకూ ఢిల్లీ నగరానికి, ఈ కథకూ సంబంధం ఏంటి అనేది ఆసక్తికరమైన విషయమట. ఈ సినిమాలో కథ రీత్యా రెండు క్రీడల నేపథ్యాలుంటాయని ఇప్పటికే లీకైంది. క్రికెట్ నేపథ్యంలో సాగే కొన్ని సన్నివేశాలను ఇప్పటికే రామ్‌చరణ్, 'మీర్జాపూర్'ఫేం దివ్యాంశులపై చిత్రీకరించారు. రేపు ఢిల్లీలో తీసే కుస్తీ పోటీల్లో రామ్‌చరణ్‌తో తలపడే వ్యక్తి ఎవరు అనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సన్నివేశాలను రామ్‌చరణ్, శివరాజ్‌కుమార్‌లపై చిత్రీకరిస్తారట. అయితే.. ప్రస్తుతం శివరాజ్‌కుమార్ విశ్రాంతిలో ఉన్నారు. ఈ లోపు ఆయన లేని సీన్స్ తీస్తారట. ఈ షెడ్యూల్ చివర్లో శివరాజ్‌కుమార్ ఎంటర్ అవుతారని తెలుస్తున్నది. ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ అనుకుంటున్నట్టు వార్తలొచ్చాయి. మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ పానిండియా సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

## దక్షిణాదిలో నటిగా
# కొనసాగడం కష్టం



'నా 28వ ఏటే ఇద్దరు పిల్లలకు తల్లిని అయ్యాను. ఆ తర్వాత కూడా ఎన్నో విభిన్నమైన పాత్రలు చేశా. కానీ స్టార్ హీరోల సరసన మాత్రం అవకాశాలు రాలేదు. దానికి కారణం.. నేను వివాహితన వ్వడమే.' అంటూ వాపోయారు నటి జ్యోతిక. ఇటీవలే ఆమె నటించిన 'డబ్బా కార్టెల్' వెబ్ సిరీస్ ఓటీటీలో విడుదలైంది. ఈ సిరీస్ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దక్షిణాది చిత్రపరిశ్రమపై కొన్ని వ్యాఖ్యలు చేశారు జ్యోతిక. 'గతంలో నాలాంటి మహిళల కోసమే కథలు రాసే సంస్కృతి ఉండేది. గ్రేట్ డైరెక్టర్ కె.బాలచందర్ మహిళా నేపథ్యంలోనే ఎన్నో కథలు రాశారు. సినిమాలు తీశారు. పెద్ద పెద్ద నిర్మాతలు కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు నిర్మించేవాళ్లు. ఇప్పుడైతే ఆ పరిస్థితి లేదు. అగ్ర హీరోలదే హవా. స్త్రీ ప్రాధాన్యతా చిత్రాలు తగ్గిపోవడానికి బడ్జెట్ కూడా ఓ కారణమైతే.. మనసు లేకపోవడం మరో కారణం. ముఖ్యంగా స్త్రీల కోసం కథలు రాసే రచయితలు ఇప్పుడు లేరు. అందుకే దక్షిణాదిలో నటిగా కొనసాగడం కష్టం. సిద్ధాంతాలకు కట్టుబడి సినిమాల్లో నటించే స్త్రీలు అక్కడ ఒంటరిపోరు చేయాల్సొస్తుంది. కానీ ఉత్తరాదిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఇక్కడ ఇంకా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు వస్తున్నాయ్. ఈ విషయంలో బాలీవుడ్ దర్శక, నిర్మాతలను, రచయితలను అభినందించకుండా ఉండలేకపోతున్నా.' అన్నారు జ్యోతిక.

## అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'
# తెలుగు టీజర్ రిలీజ్



తమిళ నటుడు అజిత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ సినిమా నుంచి తాజాగా తెలుగు టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇటీవల 'పట్టుదల' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన తమిళ అగ్ర నటుడు అజిత్‌కుమార్ నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ సినిమాకు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలో అజిత్ ఏకే అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకి జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

## నితిన్ 'రాబిన్‌హుడ్'కి పోటిగా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్'



టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఇదే రోజు మరో క్రేజీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌజ్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి వస్తున్న తాజా ఎంటర్‌టైనర్ మ్యాడ్ స్క్వేర్ "మ్యాడ్" చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా.. మార్చి 28, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు చిత్రాలు ఒకే సమయంలో రావడంతో బాక్సాఫీస్ వద్ద పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది. అయితే "రాబిన్‌హుడ్" ఒక యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతుండగా.. "మ్యాడ్ స్క్వేర్" యూత్‌ని ఆకట్టుకునే కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతుండడంతో ప్రేక్షకుల ఏ జానర్ నచ్చితే ఆ జానర్‌లో సినిమాకి వెళ్లే అవకాశం కనిపిస్తుంది.

## త్రివిక్రమ్‌పై మరోసారి సంచలన
# ఆరోపణలు చేసిన పూనమ్ కౌర్



నటి పూనం కౌర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినా ఈ పంజాబీ బ్యూటీకి తెలుగులో మంచి గుర్తింపు ఉంది అని చెప్పవచ్చు. అయితే ఈ భామ ఈ మధ్య వరుసగా దర్శకుడు త్రివిక్రమ్‌ని విమర్శిస్తూ పోస్ట్‌లు పెడుతున్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. అంటూ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇదిలావుంటే తాజాగా పోసాని కృష్ణ మురళి అరెస్ట్‌పై పూనం కౌర్ స్పందిస్తూ.. ఈ విషయంలో కూడా త్రివిక్రమ్‌ను లాగి మరోసారి అతడిపై ఆరోపణలు చేసింది. సోషల్ మీడియా వేదికగా పూనం స్పందిస్తూ.. పోసాని కృష్ణ మురళి చేసిన మరో తప్పు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను ఇండస్ట్రీలోకి తీసుకురావడం అంటూ కామెంట్ చేసింది. దీంతో ఈ కామెంట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. పూనమ్ కౌర్ గతంలోనూ త్రివిక్రమ్‌పై పలు సందర్భాల్లో ఆరోపణలు చేసింది. ఆమె తన కెరీర్‌లో ఎదుర్కొన్న ఇబ్బందులకు త్రివిక్రమ్ కారణమని, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కి ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని గతంలో పేర్కొంది.



## ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మీనాక్షి చౌదరి

టాలీవుడ్ బ్యూటీ మీనాక్షి చౌదరికి అరుదైన అవకాశం లభించినట్లు తెలుస్తుంది. మీనాక్షి చౌదరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శక్తీకరణ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రకటన అధికారికంగా వెలువడనున్నట్లు సమాచారం. కాగా దీనిపై ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. గతేడాది గుంటూరు కారం, లక్కీ భాస్కర్ సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న మీనాక్షి ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో బ్లాక్ బస్టర్ అందుకుంది. ప్రస్తుతం అనగనగా ఒకరోజుతో పాటు చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తుంది మీనాక్షి.

# గోప్యంగా ఉంచమని అమ్మ చెప్పింది



'మనిషికి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యం. మానసికంగా బలంగా లేకపోతే.. శారీరకంగా కూడా బలహీనపడే అవకాశం ఉంటుంది. మెదడు నుంచి శరీరానికి పాజిటివ్ సిగ్నల్స్ వెళ్లాలి కానీ.. నెగెటివ్ సిగ్నల్స్ వెళ్లకూడదు. అలా జరిగితే ప్రమాదంలో పడతాం.' అంటూ చెప్పుకొచ్చింది బాలీవుడ్ భామ దీపికా పదుకొణె. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కొన్నేళ్ల క్రితం మానసికంగా తాను ఎదుర్కొన్న సమస్యల్ని ఆమె గుర్తుచేసుకున్నది. '2014లో కెరీర్ పరంగా పీక్స్‌లో ఉన్నా. క్షణం తీరిక లేకుండా సినిమాలు చేస్తున్న రోజులవి. పైగా అన్ని విషయాల్లోనూ ఆనందంగా ఉన్నా. అలాంటి సమయంలో ఓసారి తీవ్ర అలసటకు గురై లొకేషన్‌లోనే కళ్లు తిరిగి పడిపోయా. ఇవన్నీ వృత్తిలో భాగమేలే అని ముందు లైట్ తీసుకున్నా. కానీ ఎందుకో మనసు కీడు శంకించడం మొదలుపెట్టింది. అందుకే.. అవసరమైన స్కానింగులు, టెస్ట్‌లు చేయించుకున్నా. నా పరిస్థితి అంత బాలేదని అర్థమైంది. నిజానికి ట్రీట్మెంట్ తీసుకుంటే తగ్గిపోయే సమస్యలే అవన్నీ. కానీ ఏదో అయిపోతున్నట్టు భయపడిపోయేదాన్ని. విపరీతంగా ఏడ్చేసేదాన్ని. మానసికంగా కృంగిపోయా. నా విషయం తెలుసుకొని మా అమ్మ నన్ను చూడ్డానికి ముంబయ్ వచ్చింది. అమ్మ సూచన ప్రకారం థెరపిస్ట్‌ని కలిశాను. నేను థెరపిస్ట్ వద్దకు వెళ్తున్న విషయాన్ని గోప్యంగా ఉంచమని అమ్మ చెప్పింది. అమ్మమాటను పాటించి, ఎవరికీ తెలీకుండా సీక్రెట్‌గా థెరపీ తీసుకునేదాన్ని. నిదానంగా ఈ రుగ్మత నుంచి తేరుకున్నా. కోలుకున్న తర్వాత అనిపించింది. మానసిక ఆరోగ్యం గురించి అందరికీ అర్థమయ్యేలా చెప్పాలని. 'లివ్ లాఫ్ లవ్' ఫౌండేషన్ నేను స్థాపించడానికి కారణం అదే.' అంటూ గుర్తు చేసుకున్నది దీపిక పదుకొణె.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741